Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 227 Issue No : 227 | శుక్రవారం Friday | ఏప్రిల్ 3, 2026 3 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## డిఎంకె ఓ దుష్టశక్తి

### (టివికె) అధినేత విజయ్

చెన్నై : తమిళగ వెట్రీ కజగం (టివికె) అధినేత విజయ్ డిఎంకె ప్రభుత్వాన్ని దుష్టశక్తిగా అభివర్ణించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఈ దుష్టశక్తిని అధికారం నుంచి తొలగించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం తిరుచి రాపల్లి తూర్పు నియోజకవర్గం నుంచి ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆ తర్వాత మాజీ ముఖ్యమంత్రి, ఎఐఎడిఎంకె వ్యవస్థాపకుడు ఎంజి రామచంద్రన్ విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం బహిరంగ సభనుద్దేశించి ప్రసంగించారు. '2021 నాటి ఎన్నికల హామీలను డిఎంకె నెరవేర్చలేదు అని విజరు ఆరోపించారు.

- మిగతా 2లో..



# అమరావతి ఒక కలికితురాయి..

## అమరావతి ఆగదు..ఆపలేరు..అపడం కుదరదు..

- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇది చారిత్రాత్మకం
- ఈ చారిత్రక విజయం అమరావతి రైతులకు అంకితం
- సుస్థిరతకు, రాష్ట్ర ప్రగతికి, అభివృద్ధికి ఇది ఒక కొత్త నాంది
- ప్రధాని నరేంద్ర మోదీకి, అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు
- పార్లమెంట్‌లో ఏపీ పునర్వ్యవస్థీకరణ (సవరణ)బిల్లు-2026 ఆమోదంపై సీఎం చంద్రబాబు హర్షం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం..రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయమని,ఇది నవ్యాంధ్ర ప్రదేశ్ ప్రజల కలికితురాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పార్లమెంటులోని ఉభయ సభల్లో 'ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026' ఏకగ్రీవంగా ఆమోదం పొందటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు, వారి సంకల్పానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలు నేడు దేశ రాజధానిలో ప్రతిధ్వనించాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతి ప్రస్థానంలో ప్రధాని మోదీ ప్రతీ కీలక సందర్భంలోనూ అండగా నిలిచారని గుర్తు చేశారు. 2015 అక్టోబర్ 22 తేదీన అమరావతికి శంకుస్థాపన చేయటంతో పాటు, 2025 మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులను కూడా ప్రధాని చేతుల మీదుగానే ప్రారంభించుకోవడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు.

2 లో..





## హిమంత శర్మ దేశంలోనే 'అత్యంత అవినీతి సిఎం'

### కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

గువహటి : హిమంత బిస్వా శర్మ దేశంలోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి అని కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం పేర్కొన్నారు. బకాజన్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి రతన్ ఎంగ్తికి మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, హిమంత శర్మలు 'ల్యాండ్ ఎటిఎం' ఏర్పాటు చేశారని, పేదలనుండి భూమిని దోచుకుని కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మొత్తం 98,400 బిగాల భూమిని ముగ్గురు కార్పోరేట్లకు దోచిపెట్టారని అన్నారు. భారత్‌లోనే అత్యంత అవినీతి ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అని, ఆయన కుటుంబం కూడా అవినీతిలో నెం.1 అని అన్నారు. వారి అవినీతికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అవినీతి ఆరోపణల కారణంగానే హిమంత ప్రధాని మోడీ నియంత్రణలో ఉన్నారని, సిండికేట్ల ద్వారా ఆయన అస్సాంలో పాలన చేస్తున్నారని అన్నారు.

- మిగతా 2లో..

## పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన గవర్నర్



ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ గురువారం 1.55 నిమిషాల పాటు ఏరియల్ వ్యూలో పరిశీలించారు.

2 లో



## న్యాయాధికారుల నిర్బంధం..

- బెంగాల్ సర్కార్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- పశ్చిమ బెంగాల్‌లో ఏడుగురు జ్యుడీషియల్ అధికారుల నిర్బంధం
- ఘటనపై సీబీఐ లేదా ఎన్ఐఏతో విచారణ జరిపించాలని సుప్రీం ఆదేశం
- ఇది ఉద్దేశపూర్వక, ప్రణాళికాబద్ధ దాడేనన్న భారత ప్రధాన న్యాయమూర్తి
- బెంగాల్ ప్రభుత్వ వైఫల్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం

2 లో

## తక్కువ సమయంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం

### ఇరిగేషన్ శాఖ, ఇంజనీర్లకు అభినందనలు ఎక్స్‌లో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

"ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న ప్రభుత్వ సంకల్పంలో నేడు మరో కీలక ఘట్టం పూర్తయ్యింది. ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన 1372 మీటర్ల పొడవైన 'డయాఫ్రం వాల్' నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన ఇరిగేషన్ శాఖ అధికారులకు, ఇంజనీర్లకు అభినందనలు. దీనికి సహకరించిన కేంద్ర సంస్థలకు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రతినిధులకు ధన్యవాదాలు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డీ-వాల్ దెబ్బతినడంతో అదనంగా రూ.1000 కోట్లు వెచ్చించి నిర్మించాం.

2 - పేజీలో..



## అమరావతి విజయం రైతులదే

- అధికారంలోకి రాగానే నాలుక మడతేసిన జగన్
- మూడు రాజధానులంటూ రైతులకు హింసలు
- మీడియా సమావేశంలో మంత్రి లోకేశ్

2 లో..

## చిన్న కాంట్రాక్టర్లు చితికి పోవద్దు



- బిల్లుల చెల్లింపుల్లో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయండి
- ఉద్యోగులకు రూ.7,358 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఏ మాత్రం నిధుల లభ్యత ఉన్నా...పెండింగ్ బిల్లులను చెల్లించాలని సీఎం ఆదేశం
- పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన పెండింగ్ బిల్లుల చెల్లింపులపై గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖపై సమీక్షించారు. ఈ మేరకు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఆరా తీశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని గతంలో ఇచ్చిన ఆదేశాలను ఏ మేరకు అమలు చేశారని అడిగారు. సీఎం సూచనల మేరకు కసరత్తు చేశామని..నిధుల లభ్యతను బట్టి చెల్లింపులను జరుపుతున్నామని అధికారులు వివరించారు. ఉద్యోగులకు రిలీఫ్ ఇచ్చేలా మొత్తంగా రూ.7,358 కోట్ల మేర పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నామని అధికారులు సీఎంకు తెలిపారు.

2 లో



# ఆదివారం వస్తే చాలు..

## విత్‌ఔట్ ప్లాన్ బిల్డింగ్‌ల కన్‌స్ట్రక్షన్ దుమ్మురేపుతోంది..!

- మంత్రి పాలెంలో నిబంధనలు గాలికొదిలిన నిర్మాణాల రాజ్యం
- అధికారుల నిర్లక్ష్యం బట్టబయలు

(పద్మ,ప్రజాభూమి ప్రతినిధి) : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరిధిలోని మంత్రి పాలెంలో అక్రమ నిర్మాణాలు ఆదివారం రోజుల్లో పీక్‌కు చేరుతున్నాయి. "ఆదివారం వస్తే చాలు... విత్‌ఔట్ ప్లాన్ బిల్డింగ్‌ల కన్‌స్ట్రక్షన్ స్టార్ట్" అన్నట్టు పరిస్థితి మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆదివారం రోజుల్లో అధికారులు అందుబాటులో ఉండరనే కారణంతో, అదే సమయాన్ని అవకాశంగా తీసుకుని బిల్డర్లు నిబంధనలు పూర్తిగా పక్కన పెట్టి స్లాబ్ పనులు పూర్తి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతటితో ఆగకుండా, నిర్మాణం పూర్తయ్యాక అధికారులు గుర్తించకుండా ఉండేందుకు వైట్ పెయింట్ వేసి కవర్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. బయటకు చూస్తే లీగల్ నిర్మాణంలా కనిపించేలా మార్చి అక్రమాలను దాచిపెడుతున్నారని ఆరోపిస్తున్నారు.

2 లో..



# అమరావతి ఒక కలికితురాయి..

మొదటి పేజీ తరువాయి

అమరావతికి వెన్నుదన్నుగా నిలిచిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ప్రభుత్వానికి, రాజధాని బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు, పార్లమెంటు సభ్యులకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజధాని లేక అనేక సవాళ్లను, అనిశ్చితిని ఎదుర్కొందని... అలాంటి క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అమూల్యమైన త్యాగం, వారి పట్టుదల, నమ్మకం రాజధాని కలను సజీవంగా ఉంచాయని కొనియాడారు. ఈ చారిత్రక విజయాన్ని అమరావతి రైతులకు అంకితం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.



అమరావతిని ఏకైక ప్రజా రాజధానిగా పేర్కొంటూ పార్లమెంట్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో ఒక కొత్త శకానికి నాంది పలికిందన్నారు. రాజధానిగా అమరావతి హోదా ఇక సుస్థిరం. దీనిపై ఇక ఎటువంటి అనుమానాలకు,
చర్చలకు తావులేదన్నారు. ఆంధ్రప్రదేశ్ కు గుండె, ఆత్మ అయిన అమరావతి ఇక అన్‌స్టాపబుల్ అని సీఎం పేర్కొన్నారు. దేశానికే అమరావతి ఒక అద్వితీయమైన భవిష్యత్ నగరంగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అమరావతి ద్వారా లభించే ఈ స్థిరత్వం ప్రతీ ఆంధ్రుడిలో కొత్త విశ్వాసాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## సంపాదకీయం

### జగన్..చపలచిత్త రాజకీయాలు !



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజకీయాలు చూస్తుంటే ..ఇంతటి అపరిపక్వ రాజకీయ నేతను చూసి ఉండమేమో అనిపిస్తుంది. చంద్రబాబు మీద వ్యతిరేకత ఉన్నవారు సైతం రాజధాని విషయంలో వ్యతిరేకించడం లేదు. ఏ విషయంలోనూ స్పష్టత లేని జగన్ ఐదేళ్ల పాటు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేశారు. అతి తక్కువ సమయంలో సిఎంగా ప్రజలు ఆదరిస్తే, దానిని అద్భుత అవకాశంగా తీసుకుని, దార్శనికతను ప్రదర్శించాల్సిన జగన్, తన ఫ్యాక్షన్ రాజకీయతనుజోడించి అభాసుపాలయ్యారు. అధికారంలో ఉండగా మూడు రాజధానులు అంటూ, రాజధాని రైతులను రాచిరంపాన పెట్టారు. అమరావతి ని వేశ్యల రాజధాని అన్నారు. అదో కమ్మ సామ్రాజ్యం అన్నారు. మూడు రాజధానులంటూ ఊదరగొట్టి, అసలు రాజధాని లేకుండా ఐదేళ్లు కాలం గడిపారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ జగన్ కొత్త పల్లవి అందుకున్నారు. ఇవన్నీ చూస్తుంటే జగన్‌లో ఓ అపరిచితుడు ఉన్నాడా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. రాజధాని అమరావతి రైతులకు న్యాయం జరగడం లేదంటున్న వ్యక్తి, తన సొంతింట్లో సొంత చెల్లెలికి మాత్రం న్యాయం చ ఏయడం లేదు. హక్కుగా ఉన్న ఆస్తిని పంచడం లేదు. తల్లి చెప్పినా వినడం లేదు. అంతెందుకు రాజధాని విషయంలో ఏం మాట్లాడు తున్నారో ఆయనకైనా అర్థం అవుతందా అన్నది అర్థం కావడం లేదు. మూడు రాజధానులు అన్నారు. అసలు రాజధాని అవసరం లేదంటున్నాడు. మావిగన్ అంటున్నాడు. అంటే చిత్తశుద్ధి, స్థిర సంకల్పం లేని రాజకీయ నేతగా జగన్‌ను చూడాలి. ఇలాంటి వారు అధికారంలో ఉండగా ఎంతగా తెగించారో చూశాం. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పాట పాడిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్.. ఇప్పుడు 'ప్లాన్-బి' పేరుతో కొత్త పల్లవి అందుకున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ నచ్చకపోతే.. ప్లాన్-బీ కింద మచిలీపట్నం (మా) -విజయవాడ (వి)-గుంటూరు (గన్) నగరాలను రాజధానిగా అభివృద్ధి చేయొచ్చని సెలవిచ్చారు. దీనికి ఎంచక్కా 'మావిగన్' అని పేరు పెట్టొచ్చన్నారు. 'గన్'లో తన పేరు ఉన్నందున, అది నచ్చకపోతే ఇంకోపేరు పెట్టుకోవచ్చని కూడా సలహా ఇచ్చారు. చిలీపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య 110 కిలోమీటర్ల హైవే ప్రాంతం పరిధిలో 110 ఎకరాల్లో రాజధాని నగరాన్ని ఏర్పాటు చేయొచ్చని జగన్ పేర్కొన్నారు. 'మావిగన్'పై తన అభిప్రాయాన్ని విన్నాక .. రాష్ట్ర ప్రజలు తనతో ఏకీభవిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి మాత్రం ఆచరణ సాధ్యం కాదని తేల్చేశారు. భవిష్యత్తులో తమ ప్రభుత్వం వచ్చాక అసెంబ్లీలో చట్ట సవరణ ద్వారా రాజధానిని మార్చేస్తామని కూడా ప్రకటించారు. గతంలో తుగ్లక్ కూడా ఇలాగే చేశారు. ఇష్టం వచ్చినట్లుగా రాజధానిని మార్చేశారు. ఇప్పుడు జగన్ చేస్తున్న లేదా చెబుతున్నది అలాగే ఉంది. అంతెందుకు అసలు రాష్టాలకు రాజదాని అసవరం లేదని సెలవిచ్చారు. గతంలో ఆయనగారు తాను అంటే సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అన్నారు. దీనిపై మాజీమంత్రి సోమిరెడ్డి సెటైర్లు వేశారు. లాట్రిన్‌లో ఉంటే అదే రాజధాని అవుతుందనుకోవాలా అని అన్నారు. రాజ్యాంగంలో దేశ రాజధానిపై నిర్వచనం ఉందే తప్ప.. రాష్ట్రాల రాజధాని ప్రస్తావనే ఎక్కడా లేదని జగన్ చెప్పడం ఆయన అవివేకానికి పరాకాష్టగా చెప్పకోవాలి. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటులో చట్ట సవరణ చేసినా నిలువదంటున్నారు. భవిష్యత్‌లో ప్రజాభీష్టం మేరకు ఏర్పడే రాష్ట్రప్రభుత్వం.. రాజధానిని అమరావతి నుంచి మారుస్తూ చట్టసవరణ చేయవచ్చని కూడా సెలవిచ్చారు. అమరావతికి తాను ఏనాడూ వ్యతిరేకం కాదని, అందుకే శాసన రాజధానిగా ఏర్పాటు చేశానని తెలిపారు. అమరావతికి ఏ ఒక్కరూ వ్యతిరేకం కాదని, రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకమని చెప్పారు. అమరావతిలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ కంటే తానే ఎక్కువ కాలం కాపురం చేశానని జగన్ చెప్పకున్నారు. తనకు అమరావతిపై అభిమానం ఉందనేందుకు చంద్రబాబు కంటే ముందుగానే తాడేపల్లిలో సొంత ఇల్లు కట్టుకున్నానని.. ప్రస్తుతం అదే భూమిపై ఉండడమే సాక్ష్యమన్నారు. ఇలా అర్థంపర్థం లేని వ్యాఖ్యలు, వాదనలు జగన్ రాజకీయ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. అతనిలోని నిరంకుశ విధానాలు బటయకు వస్తున్నాయి. అధికారంలో ఉంటే ఎంతటి విధ్వంసానికి అయినా తెగిస్తారని ప్రజావేదిక కూల్చివేతతో చూపారు. మద్యపాన నిషేధం పేరుతో మద్యంపై దందా చేశారు. ఒక్కటేమిటి సకల వ్యవస్థలను భ్రష్టు పట్టించి, బటన్ నొక్కుడుతో రాష్ట్రాన్ని అధోగతి పాలుచేశారు. అప్పులు చేసి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారు. విశాఖ భీమిలిలో ప్యాలెస్‌లు కట్టుకుని తన రాజరిక పోకడలను చాటారు. అందుకే ఇప్పుడు జగన్ తననకున్న కాస్తా ఇమేజ్‌ను బజారున పడేసుకున్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించడం ద్వారా వైసీపీతో పాటు జగన్ జాతీయ రాజకీయాల్లో భ్రష్ట చరిత్రను లిఖించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి సంబంధించిన బిల్లును.. వైసీపీ తప్ప అన్ని పార్టీలూ సంపూర్ణంగా సమర్థించాయి. బిల్లును వ్యతిరేకించొద్దు.. మద్దతు ఇవ్వొద్దన్నది తొలుత వైసీపీ తీసుకున్న నిర్ణయం. అయితే కాంగ్రెస్ తెలంగాణ ఎంపీలు సైతం అమరావతికి మద్దతిస్తూ మాట్లాడడంతో వైసీపీ నాయకత్వానికి దిక్కుతోచలేదు. చివరకు వ్యతిరేకిస్తూ ఆ పార్టీ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును విమర్శిస్తూ వైసీపీ లోక్‌సభాపక్ష నేత మిథున్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని గానీ.. ఆ పార్టీ ఎంపీల వాకౌట్‌ను గానీ సభలో ఎవరూ పట్టించుకోలేదు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగుస్తున్న వేళ, అకస్మాత్తుగా బిల్లును తెరపైకి తేవడం..
దానికి ముందే అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపాలని స్వయంగా ప్రధాని కార్యాలయం రాష్ట్రప్రభుత్వానికి సూచించడం.. ఆగమేఘాలపై కూటమి ప్రభుత్వం అత్యవసరంగా అసెంబ్లీని సమావేశపరచి తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం.. శాసనమండలిలో పెట్టనవసరం లేదని తేల్చడం.. ఆ వెంటనే కేంద్రం బిల్లును తీసుకు రావడం.. శరవేగంతో జరిగిన ఈ పరిణామాలతో జగన్ ఉక్కిరిబిక్కిరి అయ్యారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓవైపు మతపరమైన, కుటుంబపరమైన వివాదాలు జగన్‌ని చుట్టుముడుతున్న వేళ, ఇప్పుడు అమరావతితో రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లుగానే భావించాలి. వర్తమాన రాజకీయాలలో జగన్ తనవికృత రాజకీయ మేధను ప్రదర్శించి మరొకరు సాటిరారని ప్రచారం చేసుకున్నారు. ఇలాంటి రాజకీయ నేతల వల్ల ప్రజలకు కానీ, రాష్ట్రానికి కానీ మేలు జరగదు. ఫక్తు ఫ్యూడల్ వ్యవస్థకు పునాదిగా జగన్ రాజకీయ ఆలోచనలు అద్దం పడుతున్నాయి.

# ఆదివారం వస్తే చాలు..



ఇలాంటి విత్‌ఔట్ ప్లాన్ ఇళ్లకు గృహప్రవేశాలు కూడా జరుగుతుండగా, హౌస్ టాక్స్

ఎలా వసూలు చేస్తున్నారు? కరెంట్ మీటర్లు ఎలా మంజూరు అవుతున్నాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. జీవీఎంసీ అధికారులు కళ్ళు మూసుకుని చూస్తున్నారా? లేక ఈ అక్రమాలకు మద్దతు ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "వెంటనే స్పెషల్ ఇన్స్పెక్షన్ నిర్వహిస్తే భారీ అక్రమాలు బయటపడతాయి" అని స్థానికులు స్పష్టం



చేస్తున్నారు. విత్‌ఔట్ ప్లాన్ నిర్మాణాలు, ఫేక్ హౌస్ టాక్స్ చెల్లింపులు, అనుమానాస్పద



కరెంట్ కనెక్షన్లపై ఉన్నతాధికారు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# న్యాయాధికారుల నిర్బంధం..

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఏడుగురు న్యాయాధికారులను గంటల తరబడి బందీలుగా పట్టుకున్న ఘటనపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఇది కేవలం న్యాయాధికారులను భయపెట్టే ప్రయత్నమే కాదని, సుప్రీంకోర్టు అధికారానికే సవాల్ విసిరేలా ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) లేదా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)తో విచారణ జరిపించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దర్యాప్తును తామే పర్యవేక్షిస్తామని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా తమ పేర్లను తొలగించారంటూ ఆగ్రహించిన కొందరు నిరసనకారులు.. మాల్దాలో ముగ్గురు మహిళలు సహా ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను బుధవారం మధ్యాహ్నం ఘెరావ్ చేశారు. దాదాపు 9 గంటల పాటు వారిని నిర్బంధించారు. అర్ధరాత్రి 1 గంట సమయంలో భారీ పోలీస్, పారామిలటరీ బలగాలు రంగంలోకి దిగి వారిని సురక్షితంగా విడిపించాయి. అధికారులను అక్కడి నుంచి తరలిస్తుండగా వారి వాహనాలపై రాళ్లు, కర్రలతో దాడులు



జరిగాయి. ఈ ఘటనలో ఓ కారు అద్దాలు ధ్వంసమయ్యాయి.
ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "సాయంత్రం 5 గంటలకు అధికారులను నిర్బంధిస్తే, రాత్రి 11 గంటల వరకు వారికి సహాయం అందలేదు. ఇది సాధారణ ఘటన కాదు. న్యాయాధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసి, కొనసాగుతున్న ప్రక్రియను అడ్డుకోవడానికి ఉద్దేశపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా చేసిన దాడిలా కనిపిస్తోంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. కలకత్తా హైకోర్టు చీఫ్ జస్టిస్ స్వయంగా డీజీపీ, హోం సెక్రటరీకి ఫోన్ చేయాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. ఈ ఘటనలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తన విధిని నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమైందని కోర్టు అభిప్రాయపడింది. అధికారులకు భద్రత కల్పించడంలో ఎందుకు విఫలమయ్యారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఇకపై అభ్యంతరాల స్వీకరణ సమయంలో ఇద్దరు, ముగ్గురి కంటే ఎక్కువ మందిని అనుమతించరాదని, విచారణ కేంద్రాల వద్ద ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమికూడరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ సమయంలో బెంగాల్ అడ్వొకేట్ జనరల్ జోక్యం చేసుకోగా, సీజేఐ తీవ్రంగా స్పందించారు. "దురదృష్టవశాత్తు మీ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ రాజకీయ భాషలోనే మాట్లాడతారు. దేశంలోనే అత్యంత ధ్రువీకరించబడిన రాష్ట్రం మీది. అర్ధరాత్రి 2 గంటల వరకు నేనే స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాను. ఆ దుండగులు ఎవరో మాకు తెలియదనుకుంటున్నారా? ఇది చాలా దురదృష్టకరం" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. న్యాయవ్యవస్థపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## తక్కువ సమయంలోనే డయాఫ్రం వాల్ నిర్మాణం

డయాఫ్రమ్ వాల్ పూర్తి కావటంతో ప్రధాన కట్టడమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ (జుజ=ఖీ) డ్యామ్ పనులు వేగవంతం అవుతాయి. ఇప్పటికే ప్రకటించినట్లు అన్ని పనులు పూర్తి చేసి 2027 పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితమిస్తామ"ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.

# డిఎంకె ఓ దుష్టశక్తి



'మీకు భద్రత కూడా కల్పించలేని, కనీస సౌకర్యాలు కూడా అందించలేని ఈ దుష్టశక్తి డిఎంకెని మనం ఏం చేయాలి? మనం దాన్ని బయట పడేద్దామా? అని ఓటర్లను విజరు అడిగారు. ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్‌లాగా తాను తప్పుడు వాగ్దానాలు చేయనని ఆయన ప్రజలకు హామీనిచ్చారు. కాగా, ఎం.కె స్టాలిన్ ప్రతి సిలిండర్‌కు రూ. 100 సబ్సిడీ ఇస్తామని చెప్పారు కదా? అది ఏమైంది? నీట్ పరీక్షను రద్దు చేస్తామని కూడా చెప్పారు. మరి అదేమైంది? స్టాలిన్ వాస్తవంగా అమలు చేయలేని తప్పుడు వాగ్ధానాలు ఇచ్చారు. ఆయన ఇప్పుడు మరో తప్పుడు వాగ్దానంతో ముందుకు వచ్చాడు. స్టాలిన్‌లా నేను తప్పుడు వాగ్ధానాలు చేయను. మేము ప్రజల అవసరాలను అర్థం చేసుకుని.. వాటికి తగ్గట్టుగానే వ్యవహరిస్తాము అని విజరు అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో గ్యాస్ కొరతపై కేంద్రంపైనా, రాష్ట్ర ప్రభుత్వంపైనా ఆరోపించారు. గ్యాస్ సమస్యనే తీసుకుంటే.. గ్యాస్ కొరత వల్ల ఎన్ని సమస్యలు వచ్చాయి. ఎన్ని టీ దుకాణాలు మూతపడ్డాయి? ఎన్ని హోటళ్లు మూతబడ్డాయి? దీనికి ముందస్తు చర్యలు లేవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే గ్యాస్ కొరతకు బాధ్యత వహించాలి అని అన్నారు.

# చిన్న కాంట్రాక్టర్లు చితికి పోవద్దు

మొదటి పేజీ తరువాయి

దీంట్లో భాగంగా ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ బకాయిల కింద రూ.1,848 కోట్లను నేరుగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామని, అలాగే గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద 4,793 మందికి సంబంధించిన రూ.76 కోట్ల చెల్లింపులు కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వీటితో పాటు గ్రాట్యుటీ బకాయిల కింద రూ. 3,411 కోట్లు, పెండింగులో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ కింద రూ. 1,800 కోట్లు, పోలీస్ శాఖకు సంబంధించి అదనపు సరెండర్ లీవుల నిమిత్తం రూ. 223 కోట్ల బిల్లుల విడుదల ప్రక్రియ కొనసాగుతోందని మరో రెండు రోజుల్లో చెల్లింపులు పూర్తి చేస్తామని అధికారులు సీఎంకు చెప్పారు. తల్లికి వందనం తర్వాత ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో చెల్లింపులు జరుపుతోంది ఉద్యోగులకు మాత్రమేనని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిధుల లభ్యతను బట్టి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సహా అన్ని



రకాల పెండింగ్ బిల్లులకు చెల్లింపులు జరపాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల విషయంలో జరిగిన పరిణామాలు ప్రస్తావనకు వచ్చాయి. నాడు ఉద్యోగుల సొంత సొమ్మును కూడా నాటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తమ నిధుల కోసం ప్రశ్నించిన నేతలపై కేసులు పెట్టి వేధించారనే అంశం చర్చకు వచ్చింది. ఇక ఇదే సమీక్షా సమావేశంలో వివిధ పనులు చేసిన కాంట్రాక్టర్లకు, మెటీరీయల్ సరఫరా చేసిన వారికి జరపాల్సిన చెల్లింపులపైనా సీఎం ఆరా తీశారు. వివిధ శాఖలకు మెటీరీయల్ సరఫరా చేసిన చిన్న చిన్న కాంట్రాక్టర్లకు రూ.614 కోట్ల బకాయిల చెల్లింపులు జరిపామని అధికారులు తెలిపారు. పనులు చేసిన, మెటీరీయల్ సరఫరా చేసిన వాళ్లకు బిల్లులు చెల్లింపులు జరిపే ప్రక్రియలో చిన్న కాంట్రాక్టర్లకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.




## పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన గవర్నర్

అనంతరం ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుండి పనులను పరిశీలించారు.
గవర్నర్‌కు రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, ఎస్పీ.కె.ప్రతాప్ శివకిశోర్, ట్రైకార్ చైర్మన్ బరగం శ్రీనివాస్, పలువురు ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. పోలవరం ప్రాజెక్టు అడ్మిని స్ట్రేటరు ఎక్స్ అఫీషియో, జాయింటు కలెక్టరు వి.అభిషేక్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, ఏఎస్పీ లు ఆర్.సుస్మిత, జయాశర్మ, డి.హేమంత్, పంకజ్ కుమార్ మీనా, జి.మునిరాజు, ఆర్డీవో యం.వి. రమణ, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, మెగా సంస్థ ప్రతినిధులు, ఇంజనీరింగు ప్రతినిధులు వారితో పాటు ఉన్నారు.

## హిమంత శర్మ దేశంలోనే 'అత్యంత అవినీతి సిఎం'



ప్రముఖ గాయకుడు జుబీన్ గార్గ్ రాష్ట్రానికి, ప్రజలకు అండగా నిలిచారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా కాంగ్రెస్ పార్టీ ఆయన మృతికి న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(ఎ)ని పూర్తిగా అమలు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. కార్బీ ఆంగ్లాంగ్, ఆరవ షెడ్యూల్ పరిధిలోని అన్ని ప్రాంతాల పాలన గువహటి లేదా ఢిల్లీ నుండి కాకుండా స్థానిక ప్రజల చేతుల్లోనే ఉంటుందని అన్నారు.

## అమరావతి విజయం రైతులదే

**ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ :** ఎన్నికలకు ముందు ఏకైక రాజధాని అమరావతి అని చెప్పిన జగన్.. గెలిచిన ఆర్నెల్లలో మూడు రాజధానుల పేరిట డ్రామా చేశారని మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. ప్రపంచంలో మూడు రాజధానుల విధానం ఎక్కడా విజయవంతం కాలేదని చెప్పారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలంతా కలిసి హైదరాబాద్‌ను నిర్మించుకు న్నారని, అయితే, రాజధాని లేకుండా ఏపీని విభజించారని అన్నారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని అమరావతిని ఎంపిక చేశామని, 2014లో వైకాపా సహా అన్ని పార్టీలు దీనికి అంగీకరించాయన్నారు. రాజధాని కోసం 58 రోజుల్లో 35 వేల ఎకరాల భూమిని రైతులు ఇచ్చారు. వైకాపా అధికా రంలోకి వచ్చిన తర్వాత రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ శాంతియ ుతంగా నిరసన చేస్తున్న రైతులను, మహిళలను దారుణంగా హింసించారు. రైతులు 1,600 రోజులకుపైగా పోరాడారు. ఏకైక రాజధానిగా అమరావతి ఉంటుందని గత ఎన్నికల్లో మళ్లీ చెప్పాం. 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో ప్రజలు విజయం కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో విశాఖ ఎంపీ గెలిచారు. జగన్ చెప్పిన ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌లోనే మా ఎంపీ గెలిచారు. ప్రజలంతా అమరావతే ఏకైక రాజధాని అని మద్దతు పలికారు. అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. బిల్లుకు ఒక్క పార్టీ మినహా అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ విజయం అమరావతి రైతులదే అని లోకేశ్ అన్నారు.



# అమరావతికి పార్లమెంట్ అభయం... ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయం



**అమరావతికి పార్లమెంట్ చట్టబద్ధత కల్పించడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం**

**ప్రధాని మోదీ, అమిత్ షా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు**

**జగన్ 'మూడు ముక్కలాట'కు పార్లమెంట్ సాక్షిగా చరమగీతం...ఇది అమరావతి రైతులు, మహిళల పోరాటానికి దక్కిన గౌరవం**

న్యూఢిల్లీ/అమరావతి ప్రజాభూమి ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత కల్పిస్తూ బిల్లు ఆమోదం పొందడంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి దుర్గేష్ అమరావతి బిల్లు రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన అనంతరం ఒక కీలక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా జగన్ మోహన్ రెడ్డి 'మూడు రాజధానుల' పేరుతో రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ధ్వజమెత్తారు. "జగన్ విధ్వంసం చేస్తే.. కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజధానిపై జగన్ వక్రబుద్ధి మారలేదు అనడానికి నిన్న ఆయన తెరపైకి తెచ్చిన 'మావిగన్' ప్రతిపాదనే నిదర్శనం. జగన్ చంచల మనస్తత్వాన్ని చూసి దేశమంతా నవ్వుకుంటోంది" అని ఎద్దేవా చేశారు. అమరావతి వైసీపీ వ్యతిరేకిస్తున్నా, దేశంలోని 40కి పైగా రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు పలకడం అమరావతి ప్రాశస్త్యాన్ని చాటిచెబుతోందని అన్నారు. అమరావతి కోసం ఒక్క రూపాయి ఆశించకుండా భూములిచ్చి, 1600 రోజులుగా పట్టుదలతో ఉద్యమం చేసిన రైతులు, మహిళల పోరాట ఫలితమే నేటి ఈ విజయం అని మంత్రి దుర్గేష్ కొనియాడారు. విభజన చట్టంలోని సెక్షన్ 5(2)కు సవరణ ద్వారా అమరావతికి శాశ్వత చట్టబద్ధత లభించడం రాష్ట్ర పునర్నిర్మాణానికి నాంది అని పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక బిల్లును ప్రవేశపెట్టిన ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా, సహాయ మంత్రి నిత్యానందరాయ్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని పార్టీలకు, ఎంపీలకు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. వికసిత్ భారత్ సాకారం కావాలంటే వికసిత్ ఆంధ్రప్రదేశ్ అవసరమని, అందుకు కేంద్ర సహకారంతో విజనరీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ పునరుద్ఘాటించారు.

## కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ స్టేటస్ అంశం చేరుస్తాం



**❖ ఆంధ్రాలో అభివృద్ధి కంటే, అవినీతి బాగా పెరిగిపోయింది ❖ కోర్టుల్లో రాజకీయ జోక్యం ఖండిస్తున్నాం ❖ ప్రపంచ యుద్ధాన్ని ఆపి, శాంతిని నెలకొల్పిన ఘనత కాంగ్రెస్ పార్టీ, రాజీవ్ గాంధీదే ❖ కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్**

విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

దళిత క్రైస్తవులు - సుప్రీం కోర్టు తీర్పుకోర్టుల్లో రాజకీయ జోక్యం ఎక్కువైంది. యూపీఏ ప్రభుత్వంలో, పీవీ నరసింహారావు హయాంలో మేము కోర్టుల్లో జోక్యం చేసుకోలేదు. కానీ ఇప్పుడు బిజెపి పాలనలో జడ్జీల బదిలీలు, జడ్జీల నియమాంకాలు మొదలుకొని, చివరికి జడ్జిమెంట్లలో కూడా రాజకీయ జోక్యం బిజెపి పాలనలో ఎక్కువైందని అందరూ అనుకుంటున్నారు. ఐదు రోజుల క్రితం సుప్రీం కోర్టు ఎస్సీలు, మాల, మాదిగలు చర్చిలకు వెళితే, బైబిల్ పట్టుకుంటే, ఎస్సీ స్టేటస్ పోతుందని జడ్జిమెంట్ ఇచ్చింది.ఈశాన్య రాష్ట్రాల్లో గిరిజనులు అందరూ చర్చిలకు పోతున్నారు. బైబిల్ పట్టుకుంటున్నారు. వీరిపై ఆంక్షలు లేవు. ఎస్సీలకే ఇటువంటి ఆంక్షలు పెట్టడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో దళిత క్రైస్తవులకు ఎస్సీ స్టేటస్ అంశం చేరుస్తాం. అధికారంలోకి రాగానే రాజ్యాంగ సవరణ చేసి, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇప్పిస్తాం. గ్యాస్కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్యాస్ ధర రూ. 300/ ఉండేది. ఇప్పుడు బిజెపి పాలనలో గ్యాస్ సిలిండర్ ధర రూ.1000/ పెరిగింది. యుద్ధం వల్ల గ్యాస్ సంక్షోభం వచ్చింది. రూ. 2000/రూ. 3000 రూపాయలు ఇచ్చి, బ్లాక్ మార్కెట్లో గ్యాస్ కొంటున్నారు. ఎన్డీఏ పాలనలో ప్రజలకు గ్యాస్ కష్టాలు ఎక్కువైంది. గోదావరి, కృష్ణా బేసిన్ లో గ్యాస్ వస్తోంది. దాన్ని యూరప్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మనకు రావడం లేదు. మన గ్యాస్ మనకు ఇవ్వకపోవడం వల్లే ఏపీ ప్రజలకు గ్యాస్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రజలకు గ్యాస్ కష్టాలు తీర్చే దానికి ప్రయత్నించాలి.యుద్ధం.జనవరి - ఫిబ్రవరి 1991 లో ఇరాక్, కువైట్ మధ్య యుద్ధం వచ్చింది. ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు స్వర్గీయ రాజీవ్ గాంధీ టెహ్రాన్ లో ఉన్నారు. ప్రపంచ అధినేత అందరితో మాట్లాడి యుద్ధాన్ని ఆపారు. ప్రపంచ శాంతి కోసం కాంగ్రెస్ పార్టీ, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కృషి చేశారు. ప్రధాని మోదీ గారికి, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి, కాంగ్రెస్ పార్టీ, బిజెపి వైఖరిలో తేడా స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల కోసం మోదీ గారు కాసేపు అస్సాంలో, మరి కొంతసేపు కేరళలో, పశ్చిమ బెంగాల్లో తిరుగుతున్నారు. రాజధాని.1953 నుంచి రాజధాని మారుతోంది. మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయాక, తిరుపతిని రాజధాని చెయ్యాలని కొందరు పెద్దలు చెప్పారు. కానీ కర్నూలుకు రాజధాని వెళ్ళింది. ఆపై హైదరాబాద్ కు వెళ్ళింది. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు తుళ్లూరుకు తెచ్చారు. నా మిత్రుడు కుమారుడు జగన్ వైజాగ్ అన్నాడు.రాజధాని విషయంలో పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని అందరం గౌరవించాలి. కానీ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా రాజధాని ఉండాలి. విమర్శలకు తావు ఇవ్వకూడదు. ఒక్క రాజధాని అమరావతి పైన ఇన్ని లక్షల కోట్లు రూపాయలు ఎందుకు ఖర్చు పెట్టాలి? 1000 ఎకరాలు చాలు అని అందరూ అంటున్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణలో రాజధాని 1000/ ఎకరాలు లోపు కట్టారు. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు వేల ఎకరాల్లో రాజధాని కట్టాలంటాడు. అప్పులు తెచ్చి, రాజధాని కట్టుకోవలసిన అవసరం ఏమొచ్చింది??ఆలోచించి బడ్జెట్ తగ్గించుకుని, అన్ని ప్రాంతాల అభివృద్ధి గురించి పట్టించుకోవాలి. ఆంధ్రాలో అధికారులు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. నలుగురు బ్రోకర్లు నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారు ఏం చెప్తే వాటిపై అధికారులు సంతకాలు చేస్తున్నారు. వెంకటగిరి దగ్గర క్వార్ట్జ్ గనులు ఉన్నాయి. ఒక కిలో రూ. 300/ పలుకుతోంది. గూడూరు దగ్గర సిలికాన్ మైన్స్ వుంది. కిలో రూ. 500/ దినానికి కోటి రూపాయలు సంపాదిస్తున్నారు. గత రెండేళ్ల కాలంలో 2500 కోట్ల రూపాయలు అవినీతి, అక్రమాలు జరిగింది.మోడీ గారు చాలా చాలా నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. కానీ ఆయన నిరుపేదలు గురించి ఆలోచించడం లేదు. పెట్టుబడిదారుల గురించి ఆలోచిస్తున్నారు. బ్యాంకుల్లో 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశారు. 100 కోర్టు పైబడిన NPAలు అయిన కోటేశ్వరులు తీసుకున్న రుణాలను రద్దు చేశారు. రాజధానిపై జగన్ ఇచ్చిన స్టేట్మెంట్ నాకైతే అర్థం కాలేదు. పార్లమెంట్ చట్టం చేసింది. రేపోమాపో రాష్ట్రపతి సంతకం చేస్తారు. ఏమి జరుగుతుందో రాబోవు రెండు సంవత్సరాల పాటు వేచి చూద్దామని మీడియా ప్రతినిధి అడిగిన ఓ ప్రశ్నకు చింతామోహన్ బదులిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో ప్రముఖ ఎస్సీ నాయకులు అన్నవరపు కిషోర్ పాల్గొన్నారు.

## పామర్రు లో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

పామర్రు,ప్రజా భూమి ప్రతినిధి :

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా పామర్రు మండలంలో చేపట్టిన వివిధ పనులపైగురు వారం మండల పరిషత్ కార్యాలయం ఆవణలో అధికారులు సామాజిక తనిఖీ నిర్వ హించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025మర్చి వరకు ఉపాధిహామీ పథ కం ద్వారా హరితహారం, , వన నర్సరీ, భూ అభివృద్ధి పనులతో పాటు రైతుల వ్యవసాయ బావుల వద్దకు వెళ్లడానికి రోడ్లు తదితర పనులకు మండలంలోని 25 పంచాయతీల్లో 1197పనులను గుర్తించగా ఆ పనులను కూలీలు చేపట్టారు. ఈ పనులకు గాను రూ11.78 కోట్లు ఖర్చు చేయగా ఇందులో కూలీలకు రూ7.73 కోట్లు చెల్లించారు. మెటీరియల్ కాంపోండ్ కింద రూ4.05 కోట్లు చెల్లించారు. గ్రామాల్లో చేపట్టిన పనులపై గత ఫిబ్రవరి నెల28నుంచి ఈనెల2వరకు డీఆర్పీల బృందం సభ్యులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సామాజిక తనిఖీలు నిర్వహించారు.

కూలీల మస్టర్లు, చేసిన పనులపై తనిఖీలు నిర్వహించి వాటికి సంబంధించిన వివరాలను అధికారులకు చదివి వినిపించారు.దీనితో పాటులక్షలు విలువ గల పనులు నిర్వహించిన వాటి పేర్లు నమోదు పట్టిక లో పెట్టాక పోవడం ఆడిట్ బృందం గుర్తించినది. క్షేత్ర స్థాయి లో మస్కర్ల పేరునమోదు లోపాల పై సంబందించిన సిబ్బంది నుంచి రికవరీ చేశాందుకు చర్యలు తీస్కోనున్నట్టు చెప్పారు. మండలంలో పచ్చదనం కోసం నాటిన మొక్కలు సంరక్షణ లో విఫలమైన వారి ను0చే రికవరీ కి ఆదేశాలు జారీ చేసి నట్టు చెప్పారు. కార్యక్రమంలో డ్వామా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శివప్రసాద్ యాదవ్, సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మి రెడ్డి , డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ అధికారిశ్రీనివాస రావు , అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ,బి.సురేష్ క్లస్టర్ ఏపీ డిసురేష్, ఎంపీడీవో కె. జ్యోతి, ఎస్ ఆర్ పి నందిని పి ఆర్ ఏ ఈ రామారావు పలువురు ఏపీ వో లు సామాజిక తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.




## ఆటిజాన్ని అర్థం చేసుకుందాం.. ఆత్మీయతను పంచుదాం




**- ప్రత్యేకతను ప్రోత్సహిస్తే ప్రతిభ వికసిస్తుంది..**

**- వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆటిజాన్ని సరైన విధంగా అర్థం చేసుకొని.. చిన్నారులకు ఆత్మీయత పంచుదామని, ప్రతి వ్యక్తికి ప్రత్యేకమైన సామర్థ్యాలు ఉంటాయని, ఆ ప్రత్యేకతలను గుర్తించి ప్రోత్సహిస్తే వారు జీవితం లో మెరుగైన స్థాయికి చేరుకుంటారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.వరల్డ్ ఆటిజం అవేర్‌నెస్ డే సందర్భంగా గురువారం నగరంలో ని ఆయోధ్యనగర్‌లో గల చేయూత మానసిక దివ్యాంగుల శిక్షణ సంస్థలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌పై జరిగిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హాజరయ్యారు. చిన్నారుల క్షేమసమాచారాన్ని, వారి ప్రత్యేక అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆటిజం అనేది లోపం కాదని, అది ఒక ప్రత్యేకమైన స్థితి మాత్రమేనని, సరైన శిక్షణ, మద్దతు ఉంటే వారు కూడా సమాజంలో సమానంగా ఎదగగలరని తెలిపారు. ఆటిజం ఉన్నవారి అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తోందని.. అదేవిధంగా 20 ఏళ్లుగా చేయూత డైరెక్టర్ డా. టి.కృష్ణకుమారి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు. ఆటిజం చిన్నారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు క్రీడలు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, స్విమ్మింగ్ తదితరాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. చేయూత పిల్లల కళాత్మక ప్రదర్శనలు, వేస్ట్ మెటీరియల్, న్యూస్ పేపర్లతో చేసిన గిఫ్ట్ ఐటెమ్స్‌ను పరిశీలించి ప్రతిభను ప్రోత్సహించారు. చిన్నారులకు ఇచ్చే ప్రత్యేక శిక్షణ విషయంలో అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని డా. కృష్ణకుమారికి తెలిపారు.

## వెండిరథం పై ఊరేగిన ఆదిదంపతులు"

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ(ఇంద్ర కీలాద్రి): ఇంద్రకీలాద్రి పై వైభవంగా జరుగుతున్న శ్రీ దుర్గామల్లేశ్వరుల చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా వాహన సేవల్లో భాగంగా...సాయంత్రం 5 గంటలకు -శ్రీ మల్లేశ్వర మహా మండపం నుండి శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండిరథోత్సవం ప్రారంభం అయింది.సంప్రదాయ కళలైన తప్పెట్లు, కోలాట నృత్యములు, తాళం భజన కళాకారుల ప్రదర్శలు ముందు సాగుతుండగా, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ దుర్గా మల్లేశ్వరుల వెండి రథోత్సవసేవ కనకదుర్గానగర్, కుమ్మరి పాలెం సెంటర్, కామకోటి నగర్, శంకర మఠం, విద్యాధరపురం, సొరంగమార్గం, కొత్తపేట, బ్రాహ్మణవీధి,రథం సెంటర్ మీదుగా దేవస్థానమునకు చేరుకుంటుంది.వెండిరథంపై కొలువైన ఆది దంపతులు భక్త కోటిని అనుగ్రహించారు.ఆది దంపతులు వేంచేసిన వెండి రథం ముందు రహదారులను వివిధ ప్రాంతాల్లో మహిళలు పసుపు నీళ్లతో శుద్ధి చేసి, హారతులు,కొబ్బరికాయలు సమర్పించి, జయ జయద్వానాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ),ఆలయ ఈవో వికె శీనా నాయక్, ధర్మ కర్తల మండలి సభ్యులు, స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ,వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా చోడవరపు లక్ష్మీ ప్రసన్న కుమారుని వివాహం

హాజరైన మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ప్రముఖులు

కృష్ణా జిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)

మార్కెట్ యార్డ్ (AMC) డైరెక్టర్ చోడవరపు లక్ష్మీ ప్రసన్న కుమారుని వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచే దుర్గాప్రసాద్ (నాని) ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో మార్కెట్ యార్డ్ మరియు రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటుపి.వి. ఫణి కుమార్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్కంచర్ల పల్లి వెంకట రామారావు AMC డైరెక్టర్చిలంకుర్తి పిచ్చేశ్వరరావు AMC వైస్ చైర్మన్వి. భాస్కర రావు AMC ఉన్నత శ్రేణి సెక్రటరీ కుక్కు ప్రభావతి AMC డైరెక్టర్గొరిపర్తి సుబ్రహ్మణ్యం AMC డైరెక్టర్వీరితో పాటు తాడేపల్లి నాగ గోవిందు, ఈడే రాంబాబు మరియు మార్కెట్ యార్డ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసి, అక్షింతలు వేసి దీవించారు. వివాహ వేడుకకు విచ్చేసిన అతిథులను లక్ష్మీ ప్రసన్న మరియు కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు.



## వైభవంగా బ్రహ్మోత్సవాల పూర్ణాహుతి, వసంతోత్సవం







ప్రజా భూమి ప్రతినిధి విజయవాడ

చైత్ర మాస కళ్యాణ బ్రహ్మోత్సవాలు -2026 పురస్కరించుకొని గురువారం ఉదయం 9 గంటలనుండి పూర్ణాహుతి కార్యక్రమం యాగ శాలలో వైభవంగా జరిగింది.అనంతరం శాస్త్ర ప్రకారం... ధాన్య కొట్నోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు.తదుపరి అవభృత స్నానం( పవిత్ర కృష్ణానది లో)కోసం గంగా, పార్వతీ (దుర్గా)సమేత మల్లేశ్వరులను అర్చకులు, వేద పండితులు ఆలయస్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఊరేగింపు గా కృష్ణానదికి తీసుకువెళ్లి, పుణ్యనదిలో అవభృత స్నానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములలో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు జి. సరోజినీ దేవి, పి. రాఘవ రాజు, ఎం. కళావతి, శఎస్. సరిత, జీవి నాగేశ్వరరావు తదితరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

## అనతి కాలంలోనే గణతికెక్కిన "ప్రజా భూమి"దినపత్రిక

కెడిసిసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ను మర్యాదపూర్వకంగా కలిసిన స్టాఫ్ రిపోర్టర్



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి.

ప్రజాభూమి దిన పత్రిక అనతి కాలంలోనే గణతికెక్కిందని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. గురువారం చైర్మన్ నెట్టెం రఘురాం ను ప్రజా భూమి మచిలీపట్నం స్టాఫ్ రిపోర్టర్ బొడ్డు లింగయ్య మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ ప్రజా భూమి దిన పత్రి క యాజమాన్యం చేస్తున్న కృషిని కొనియాడారు. విలువలతో కూడిన వార్తలను ప్రజలకు చేరువ చేయడం లో ప్రజా భూమి దినపత్రిక ప్రజా హృదయాలలో నిలిచిపోవాలన్నారు.

## పార్లమెంట్ ప్రకటన రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం

**అమరావతి ఏకైక రాజధానిగా పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం శుభ పరిణామం**

**జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డలో బుద్ధప్రసాద్ హర్షం**

**యార్లగడ్డలో రైతులకు పాస్ బుక్స్ పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే**



అవనిగడ్డ/ చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

అమరావతి రాజధానిగా పార్లమెంట్ ప్రకటన రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం చల్లపల్లి మండలం యార్లగడ్డలోని గ్రామపంచాయతీ వద్ద రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గ విభజన అనంతరం రాజధాని లేని రాష్ట్రంగా నవ్యాంధ్ర అనేక ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ అనేక అవమానాలు ఎదుర్కొని చంద్రబాబు వెలగపూడిలో రాష్ట్ర సచివాలయం, హైకోర్టు, శాసనసభ నిర్మించి గౌరవప్రదంగా పరిపాలన చేపట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణతో మద్రాసు నగరాన్ని కోల్పోయినప్పటికీ, దుర్మార్గ విభజనతో హైదరాబాదు నగరాన్ని వదులుకున్న నవ్యాంధ్రకు వాటికి సమానమైన మహానగరాన్ని నిర్మించుకునే ఆవశ్యకతను గుర్తించి చంద్రబాబు రైతుల నుంచి స్వచ్ఛందంగా భూములు సమీకరించి అమరావతి రాజధాని నిర్మాణం చేపట్టారన్నారు. తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం నిలిపివేసి, మూడు రాజధానుల పేరుతో అమరావతికి తిలోదకాలు పలికిందన్నారు. ఐదేళ్ల పాటు విద్యార్థులు రాష్ట్ర రాజధాని ఏదో స్పష్టంగా రాసే పరిస్థితి లేకుండా చేశారన్నారు. ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధతో అమరావతిని ఏకైక రాజధానిగా నిర్ణయిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి పార్లమెంటు ఉభయ సభలు ఆమోదిస్తూ అమరావతిని రాష్ట్రానికి ఏకైక రాజధానిగా ధృవీకరించడం శుభ పరిణామం అన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్వగ్రామం యార్లగడ్డలో ప్రజలతో కలసి ఈ సంతోషాన్ని పంచుకోవడం ఆనందదాయకం అన్నారు. పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతో అవతరించిన ఆంధ్రప్రదేశ్ దురదృష్టశాత్తు విడిపోయిన తరువాత నవ్యాంధ్రలో అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. తాజాగా రాజధానిగా అమరావతికి శాశ్వత త్వం కల్పి స్తూ పార్లమెంటు ఉభయసభలు ధృవీకరించడం సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ గ్రామంలో 375 మంది రైతులకు నూతన భూ యాజమాన్య హక్కు పత్రాలు ప దారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెను మూడి సాయిబాబు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఆర్ఐ ఘంటసాల కృష్ణ మోహన్, రీ-సర్వే డీటీ చిన్నం నీలిమ, పంచాయతీ కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, వీఆర్ఓలు అమలేశ్వరరావు, కిరణ్, స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ : కనపర్తి ప్రమాద బీమా చెక్కు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి ఘంటసాల :

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కొడాలి దళితవాడకు చెందిన మట్టా వెంకటేశ్వరరావు ప్రమాదవశాత్తు 2025 జనవరి 7వ తేదీన మృతి చెందారు. మృతుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కొనసాగారు. పార్టీ ఆధ్వర్యంలో చేసిన సభ్యత్వం తీసుకోగా, మృతునికి కుటుంబానికి మంజూరైన ఇన్సూరెన్స్ రూ.5 లక్షల నగదు చెక్కును భార్య శకుంతలకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడు మట్టా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుమారుడు శ్రీనివాసరావు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగ దేశం పార్టీ నాయకులు తుమ్మల చౌదరిబాబు, అయినపూడి భాను ప్రకాష్, పరిశె చలపతి, గుత్తికొండ వరప్రసాద్, కం తమనేని రాజగోపాల్, వీరంకి నాగరాజు, వీరంకి రామకృష్ణ, బంటి, మొవ్వ కోటేశ్వరరావు (బాచి) పాల్గొన్నారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
శుక్రవారం 3, ఏప్రిల్ 2026

## సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల పోస్ట్ కార్డు ఉద్యమం




ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం

తమ సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. బుట్టాయగూడెం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి కి రాసిన పోస్ట్ కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడి ప్రాజెక్టు గౌరవ అధ్యక్షురాలు ఎం.నాగమణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనంగా రూ.26000 ఇవ్వాలని, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని , పెండింగ్‌లో ఉన్న అర్హులైన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, మే నెల అంతా సెలవులు ప్రకటించాలని కోరారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాసిన పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి కె.పుష్ప, రామలక్ష్మి, వెంకయ్యమ్మ, సుధ, భూదేవి, సీత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ముందు చూపుతో పంచాయతీరాజ్ దేశంలోనే అగ్రస్థానం



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటుతూ 5 అవార్డులు సాధించింది. గతంలో 24వ స్థానంలో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు దేశంలోనే నంబర్ 1 స్థాయికి చేరుకోవడం విశేషం.గ్రామీణ అభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఈ విజయానికి కారణమయ్యాయి. పల్లె పండుగ, పల్లె వెలుగు వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో వేగంగా అభివృద్ధి జరుగుతోంది.గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కారాలు తీసుకువస్తుండటం వల్ల శాఖ పనితీరు మెరుగుపడింది.జలసంచయ్ వంటి కార్యక్రమాల్లో కూడా రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది.కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, పవన్ కళ్యాణ్ నాయకత్వం,ముందుచూపు ఆలోచనలు ఈ ఫలితాలకు కారణమని నాయకులు పేర్కొన్నారు.

### గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్‌ని కలిసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి కుమార్ గడ్డమణుగు రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ నేడు పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు విచ్చేశారు. ప్రాజెక్ట్ పనులను పరిశీలించేందుకు వచ్చిన గవర్నర్ ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జిల్లా కార్యదర్శి గడ్డమణు గు రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగ తం పలికారు. అనంతరం పోలవరం ప్రాజెక్టును సందర్శించారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం 2027 నాటికల్లా పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని గవర్నర్ ప్రశంసించారు. పోలవరం ఒక జాతీయ ప్రాజెక్టు, ప్రాజెక్టు పూర్తవ డం వల్ల ఎన్నో కోట్ల మంది ప్రజల లబ్ధి పొందుతారని తెలియజేశారు.

## పినపళ్లలో అభివృద్ధి వేడుకలు

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో కీలక పనులకు శ్రీకారం



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం పినపళ్ల గ్రామం గురువారం అభివృద్ధి కార్యక్రమాలతో కళకళలాడింది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశానిర్దేశంలో గ్రామంలో పలు ముఖ్య అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు వేగంగా పురోగమిస్తున్నాయి. ఎంపీ లాడ్స్ (రాజ్యసభ) నిధులతో రూ.30 లక్షల వ్యయంతో బహుళ ప్రయోజన సముదాయ భవనం నిర్మాణం ప్రారంభమైంది. అదేవిధంగా 15వ ఆర్థిక సంఘ నిధులతో రూ.36 లక్షల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో గ్రామ ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ హెల్త్ సెంటర్) నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇక జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.42.20 లక్షల వ్యయంతో ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్లు కల్పించే పనులు ప్రారంభించడం గ్రామ ప్రజలకు మరింత ఊరటనిచ్చింది. ఈ పనులతో గ్రామ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఇంటికీ తాగునీరు, మెరుగైన వైద్య సేవలు, సమాజానికి అవసరమైన మౌలిక వసతులు అందించడం ద్వారా గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సంకల్పించామని వెల్లడించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా అభినందించారు. గ్రామాభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న కట్టుబాటును కొనియాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాలు కొత్త వెలుగులు చూస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల నాయకులు, అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత ఒక మైలురాయి

### మీడియా సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ, లోకసభలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లు 2026 ఆమోదం పొందడంతో పై ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జనసేన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ లోక్సభలో సుదీర్ఘ చర్చ అనంతరం ఈ బిల్లు ఆమోదం పొందడం, రాష్ట్ర భవిష్యత్తుకు శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ చట్ట సవరణతో అమరావతికి ఏకైక రాజధానిగా పటిష్టమైన, చట్టబద్ధమైన భద్రత లభించిందని, ఇకపై అమరావతి శాశ్వత రాజధాని గానే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో రాజధాని విషయంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి సందిగ్ధతకు ఈ చారిత్రాత్మక పరిణామంతో శాశ్వతంగా తెరపడిందని రెడ్డి అప్పలనాయుడు వివరించారు. అమరావతి కోసం భూములిచ్చిన వేలాది మంది రైతుల త్యాగానికి, ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవంగా దీన్ని ఆయన అభివర్ణించారు. ధర్మం కోసం పోరాడిన అమరావతి ఉద్యమకారుల సంకల్పం నేడు చట్టరూపం దాల్చడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమరావతి బిల్లు ఆమోదానికి పూర్తి సహకారం అందించిన ప్రధాని మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే లోక్సభలో బిల్లుకు ఆమోదం పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ఏలూరు నియోజకవర్గ ప్రజల తరఫున, కూటమి పార్టీ నాయకులు అందరీ తరఫున, ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఈ చట్టబద్ధమైన రక్షణతో అమరావతి అంతర్జాతీయ స్థాయి నగరంగా రూపుదిద్దుకుంటుందని అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు. 2019- 2024 మధ్య కాలంలో గత ఐదేళ్లపాటు అరాచక పాలనను కొనసాగించిన వైసిపి ఇప్పుడు కూడా మార్పు లేకుండా మూర్ఖత్వం అహంకారంతో ప్రెస్మీట్లు పెట్టి ప్రజల్లో విషం చిమ్ముతుందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా, అభివృద్ధిని అడ్డుకునే విధంగా వ్యవహరించడం వైసిపి నాయకత్వానికి అలవాటైపోయిందన్నారు. అమరావతి చట్టబద్ధత బిల్లుకు వైసిపి తప్ప, అన్ని రాజకీయ పార్టీల మద్దతు లభించడం ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమని ఆయన వ్యాఖ్యానించారు. లోక్సభలో బిల్లును వ్యతిరేకిస్తూ వాక్ అవుట్ చేయడం ద్వారా వైసీపీ తన అసలు స్వరూపాన్ని బయట పెట్టుకుందని అన్నారు. ఈ నిర్ణయం వైసిపి పార్టీకి రాజకీయంగా సమాధి తవ్వుకున్నట్లేనని తీవ్రస్థాయిలో విమర్శించారు. వైసీపీ భవిష్యత్తుల్లో ప్రజల్లో నమ్మకం కోల్పోయి ఉలిపి ఒక సైకో పార్టీగా చరిత్ర పుటల్లో మిగిలిపోతుందని రెడ్డి అప్పలనాయుడు ఘాటుగా విమర్శించారు. ఇకపై రాజధానిని ఎవరు కదల్చలేరని ఇది అమరావతి ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి అభివృద్ధి పనులు వేగంగా పున ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు. రోడ్లు, ప్రభుత్వ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం వేగంగా కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు కేటాయించడంతో అమరావతి త్వరలోనే దేశానికి ఆదర్శ రాజధానిగా అవతరిస్తుందని రెడ్డి అప్పలనాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. అమరావతి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందితే, భారీ పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇది రాష్ట్ర యువత భవిష్యత్తుకు గోల్డెన్ గేట్ వేగా నిలుస్తుందని అన్నారు. మీడియా సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్, 44 వ డివిజన్ కార్పోరేటర్ పొలిమేర దాసు, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు వీరంకి పండు, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, బోండా రాము నాయుడు, ఎట్రించి ధర్మేంద్ర, గొడవర్తి నవీన్, జనసేన రవి, వాసా సాయి, కర్ర టవిటి రాజు, వేముల బాలు, బొందిలి సాయి రామ్ సింగ్, వీర మహిళలు తుమ్మపాల ఉమా దుర్గా, యడ్లపల్లి మమతా తదితరులు పాల్గొన్నారు..

## దెందులూరులో 680 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–దెందులూరు

రైతుల భూ హక్కులకు భరోసా కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా దెందులూరు మండలం మేదినరావుపాలెం గ్రామంలో 680 పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పాస్ పుస్తకాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికతతో రీ–సర్వే నిర్వహించి భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడం, తప్పులులేని పాస్ పుస్తకాలను రైతులకు అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కొత్త పాస్ పుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, భూ లావాదేవీలు సులభతరం అవుతాయని చెప్పారు.గ్రామాల్లోనే శిబిరాలు ఏర్పాటు చేసి పారదర్శకంగా పంపిణీ జరుపుతున్నామని, రైతుల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా ప్రభుత్వ రాజముద్రలతో పాస్ పుస్తకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అనంతరం మండలంలో నూతనంగా మంజూరైన స్పౌజ్ కేటగిరీ పింఛన్లను కూడా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలకు ఆలయాల అభివృద్ధి వేగవంతం

### ర్యాలి గ్రామంలో రూ.58 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. పుష్కరాల సమయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పుష్కర ఘాట్లు, ఆలయాల అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి దేవస్థానంలో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న రాజగోపుర నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవస్థాన పాలక మండలి చైర్మన్, సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాగ్దేవి నగర్‌లోని మహాలక్ష్మీ దేవి దేవస్థానంలో, రానున్న 2027 గోదావరి పుష్కరాల నిధులలో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ రెండు కార్యక్రమాల ద్వారా మొత్తం రూ.58 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరులో ఉచిత వైద్య శిబిరం

### ప్రజల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

ఏలూరు పట్టణంలోని పవర్‌పేటలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలను ఆయన ఆత్మీయంగా పలకరించి, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అవసరమైన సూచనలు చేశారు.వైద్య పరీక్షలు చేయించుకున్న వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సహాయం అందించడమే కాకుండా, తన వంతుగా కూడా అవసరార్థులకు సహాయం అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

ఈ ఉచిత వైద్య శిబిరంలో ఏలూరు ఆశ్రమ ఆస్పత్రికి చెందిన వైద్యులు రోగులకు వివిధ పరీక్షలు నిర్వ హించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ప్రజల నుండి మంచి స్పందన లభించడంతో ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.

### జీలుగుమిల్లి ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల వసతి గృహంపై

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లిలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ బాలికల పాఠశాల వసతి గృహాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలన జరిపిన ఆయన, ముఖ్యంగా భోజన వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు.వసతి గృహంలో విద్యార్థినులకు అందించే ఆహారం మెనూ ప్రకారం సరైన విధంగా అందుతున్నదా లేదా అన్న అంశాన్ని స్వయంగా పరిశీలించి, వంటశాలను తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను గమనించి, ఎటువంటి లోపాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వసతి గృహ సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ఆహార నాణ్యతలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా సహించబోమని కఠినంగా హెచ్చరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూ అమలు చేయడం ప్రతి వార్డెన్ బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా వారి విద్యా ప్రగతికి బాటలు వేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింత తరచుగా నిర్వహిస్తామని తెలిపారు.అలాగే విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, అవసరమైన సౌకర్యాలు తక్షణమే కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ మరియు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### మనుధర్మంపై విమర్శలు: అణగారిన వర్గాల హక్కుల రక్షణకు పోరాటం అవసరం

మాల జాతి స్వాభిమాన సమావేశంలో వక్తలు




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

దేశంలో అణగారిన వర్గాల పోరాటాల ఫలితంగా నిర్మూలించబడిన మనుధర్మ శాస్త్రాన్ని తిరిగి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల దళిత, బడుగు, బలహీన మరియు మైనార్టీ వర్గాలపై మరింత అణచివేత జరుగుతుందని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకుల అభిప్రాయాలపై వక్తలు తీవ్రంగా విమర్శించారు.ఏలూరులోని లేడీస్ క్లబ్ ఆడిటోరియంలో గురువారం మెండెం సంతోష్ అధ్యక్షతన నిర్వహించిన "మాల జాతి స్వాభిమాన ఆత్మీయ సమావేశం"లో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో పలువురు సామాజిక, రాజకీయ నాయకులు పాల్గొని ప్రస్తుత పరిస్థితులపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనకు ముందు భారతదేశంలో మనుధర్మ శాస్త్రం అమలులో ఉందని తెలిపారు. "మను" అనే పదానికి దరిద్రం అనే అర్థం ఉందని పేర్కొంటూ, అప్పట్లో దళితులు మరియు బడుగు వర్గాలపై తీవ్రమైన వివక్ష కొనసాగిందని అన్నారు.మనుధర్మ శాస్త్రం అమలులో ఉన్న కాలంలో నేరాలకు శిక్షలు కూడా కులాల ఆధారంగా విధించేవారని, ముఖ్యంగా మాల, మాదిగ కులాలను "పంచములు"గా పిలుస్తూ వారికి ప్రత్యేకంగా కఠిన శిక్షలు అమలు చేసి బానిసలుగా మార్చారని గుర్తు చేశారు.సమాజంలో సమానత్వం కోసం దళిత వర్గాలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తమ హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చాగంటి సంజీవ్, ఎం.ఏ.డి. పాల్, నేతల రమేష్, నూకపెయ్యి సుధీర్, దెందులూరు జెడ్పిటీసీ నిట్టా లీలా నవకాంత గంగరాజు, కె. దొరబాబు, పి. ప్రభాకర్ రావు, కొండబాబు, సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

### పదవీ ముగింపున ఘన సత్కారం... సేవలకు కృతజ్ఞతల వెల్లువ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఈదర గ్రామ సర్పంచ్ దోండపాటి అనిత ఏసుపాదం పదవీకాలం ముగిసిన సందర్భంగా ఇండియన్ యాక్ట్స్ అవేర్‌నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు మాట్లాడుతూ, 2021లో ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలోని దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ఆమె విశేషంగా కృషి చేసినట్లు ప్రశంసించారు. రోడ్లు, మంచినీటి సదుపాయాల అభివృద్ధిలో ఎదురైన అడ్డంకులను అధిగమిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించిన నాయకురాలిగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
శుక్రవారం 3, ఏప్రిల్ 2026

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పోలవరం ప్రాజెక్ట్ ని పరిశీలించడం తన అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనుల ప్రగతిపై ప్రాజెక్ట్ మీటింగ్ హాలులో జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, అధికారులు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో గవర్నర్ సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ బహుళార్ధసాధక ప్రాజెక్ట్ ఐన పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వరప్రదాయిని అని, ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. నిర్దేశించిన సమయంలోగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. డయాఫ్రమ్ పూర్తి అయిందని ఇప్పుడే ఇంజనీరింగ్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు.రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు ఈరోజే పూర్తి అయ్యాయన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందుగానే ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రాజెక్టును జాతికి అంకితం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉన్నారని, ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఏటా 3 వేల టి ఎం సి లకు పైగా గోదావరి వరదనీరు సముద్రంలోకి వృధాగా పోతుందన్నారు. 322. 73 టిఎంసి ల నీటి వినియోగం , 194.6 టిఎంసి ల నీటి నిల్వ సామర్థ్యంతో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టామన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణంతో లక్షలాది ఎకరాలకు సాగునీరు, 540 గ్రామాలలోని 28. 5 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు, 80 టిఎంసి లు నీటి మళ్లించడం, 940 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి చేయడంతోపాటు , 23. 44 టిఎంసి లు పరిశ్రమలకు నీటిని అందించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి, ఆర్ అండ్ ఆర్ నిమిత్తం 1,00,099 ఎకరాల భూసేకరణకు గాను 91,949 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. మొదటిదశ నిర్మాణంలో 38, 060 నిర్వాసిత కుటుంబాలకుగాను 16, 291 మందిని తరలించడం జరిగిందన్నారు.

2027 మార్చ్ లోగా మిగిలిన 21, 297 నిర్వాసిత కుటుం బాలను కూడా తరలించి ప్రాజెక్ట్ ద్వారా నీటిని విడుదల చేస్తామని గవర్నర్ కి వివరించారు. ప్రాజెక్ట్ కు ఇంతవరకు 27, 013 కోట్ల రూపా యలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ తెలుగు ప్రజల జీవనాడి అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు సాగునీరు, వందలాది గ్రామాలకు త్రాగునీరు అందుతుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు శరవేగంతో సాగుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని గవర్నర్ కి వివరించారు. 194 టిఎంసి ల నీటినిల్వ సామర్థ్యంతో ప్రాజెక్ట్ నిర్మించడం జరుగుతుందన్నారు. స్పిల్ వే పనులు పూర్తి అయ్యాయని, డయాఫ్రమ్ నిర్మాణం ఈరోజు పూర్తి అయ్యిందన్నారు. పనుల పురోగతి, నిర్వాసితులకు అమలు చేస్తున్న పునరావాస కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గవర్నర్ కి వివరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ను మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. పోలవరం ప్రాజెక్టు అడ్మిని స్ట్రేటరు అభిషేక్, జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, ఎస్ఈ ఆర్. రామచంద్రరావు, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సందీప్ రెడ్డి, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్, మెగా సిఓఓ ఏ .వి.సతీష్, జీఎం. గంగాధర్, ఇంజనీరింగు ప్రతినిధులు, తదితర ప్రభృతులు ఉన్నారు.

# అమరావతి అంశంపై మాజీ సీఎం వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

లోక్ సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించడం ఆశ్చర్యకరమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్న అమరావతిపై అనవసర విమర్శలు చేయడం సరైంది కాదని ఆయన విమర్శించారు.అమరావతి నిర్మాణంపై భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించడం ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే అసెంబ్లీలో చర్చించాల్సింది పోయి బయట మాట్లాడడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని సూచించారు. అసెంబ్లీలోకి రాకుండా బయట ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు.రాష్ట్రానికి రాజధాని అనే భావన రాజ్యాంగంలో లేదని చెప్పడం, మరోవైపు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం పరస్పర విరుద్ధమని విమర్శించారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి కొత్త పేర్లతో సూచనలు చేయడం అసంబద్ధమని వ్యాఖ్యానించారు. జగన్ వ్యవహారం చూస్తుంటే బాధ్యత లేకుండా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోందని అన్నారు.ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖకు జాతీయ స్థాయిలో వచ్చిన అవార్డులు కనిపించకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, "అడవి తల్లి బాట" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రెస్ మీట్‌ల తర్వాత రాష్ట్రాన్ని వదిలి వెళ్లే నాయకులు అభివృద్ధిపై మాట్లాడడం సమంజసం కాదని విమర్శించారు. అమరావతి అభివృద్ధి వేగం పెరుగుతుండటంతో కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని, పెట్టుబడిదారుల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.మూడు ప్రాంతాల పేరుతో మళ్లీ రాజకీయ నాటకాలు మొదలుపెట్టడం రాష్ట్రానికి మంచిది కాదని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజలు గుర్తిస్తున్నారని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

## పది పరీక్షలు ప్రశాంతం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ఇటువంటి అంతరాయం లేకుండా పూర్తయినట్లు మండల విద్యాశాఖ అధికారి శిలారపు ఏబేలు తెలిపారు. ఎక్కడ మాస్కార్పింగ్ జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నట్లు, విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పరీక్షలు సజావుగా సాగాయని తెలిపారు. ఆగిరిపల్లి ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో మూడు సెంట్లలోను ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ శుభ శేఖర్ ఆధ్వర్యంలో తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారని హేబెలు తెలిపారు.

## సర్పంచ్ పదవి సంతృప్తినిచ్చింది:చిర్రి జగదంబ



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి సర్పంచ్ గా పనిచేసిన ఐదేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని చిర్రి జగదంబ అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లు, వార్డు సభ్యుల పదవీకాలం ముగియడంతో అభినందన సభ గ్రామపంచాయతీ కార్యదర్శి పి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ జగదాంబ మాట్లాడుతూ తన పదవీకాలంలో గ్రామంలో అంతర్గత డ్రైనేజీలు, సిసి రహదారులు, తాగునీటి ఎద్దడి లేకుండా నీటి ట్యాంకులు నిర్మించినట్లు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించిన వార్డు సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులుగా తాము అందించే సేవలు సంతృప్తిని ఇచ్చాయని వార్డు సభ్యులు తెలిపారు. బోర్డు సభ్యులను పంచాయతీ సిబ్బంది సత్కరించారు.

# తుని మున్సిపాలిటీలో 36కు పెరగనున్న వార్డుల సంఖ్య

## ద్వితీయ శ్రేణి నేతల్లో కొత్త జోష్!




ప్రజాభూమి ప్రతినిధి-తుని

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజనకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తుని మున్సిపాలిటీ స్వరూపం మారనుంది. సుమారు 43,050 జనాభా కలిగిన తుని పట్టణంలో ప్రస్తుతం ఉన్న 30 వార్డుల సంఖ్య 36కు పెరగనుంది. ప్రతి వార్డులో సగటున 1,250 మంది ఓటర్లు ఉండేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో స్థానిక నేతలకు అదనపు పదవులు దక్కే అవకాశం ఉంది. పట్టణాల విస్తరణకు అనుగుణంగా మున్సిపల్ వార్డుల సంఖ్య పెరగడం ఒక సహజ ప్రక్రియ. అయితే, ఈ వార్డుల విభజన అనేది కేవలం రాజకీయ నాయకులకు కొత్త 'ఉద్యోగ' అవకాశంగా మారుతుందా, లేక సామాన్య ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకొస్తుందా అనే చర్చ ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు అవకాశం కోసం ఎదురుచూస్తున్న ద్వితీయ శ్రేణి నాయకులకు ఇదొక చక్కని వేదిక కానుంది. వీరిని కౌన్సిలర్లుగా లేదా వార్డు ప్రతినిధులుగా రాజకీయ పార్టీలు నిలబెట్టే అవకాశం దక్కనుంది

### రైతు భూములకు రాజముద్రతో రక్షణ..

# పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ యనమల దివ్య



ప్రజాభూమి ప్రతినిధి-తుని

రైతుల అభ్యున్నతితో పాటు వారి భూములకు పూర్తి స్థాయి రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రూపొందించిందని ప్రభుత్వ విప్ యనమల దివ్య తెలిపారు. తుని మండలం నందివంపులో తహాశీల్ధార్ గిడుతూరి ప్రసాదరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మొత్తం 185 మంది రైతులకు సర్వహక్కులు కల్పిస్తూ రెవిన్యూ యంత్రాంగం సిద్ధం చేసిన డిజిటల్ పాసు పుస్తకాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త పాసు పుస్తకాల్లో భూమి రక్షణకు సంబంధించి పొందుపరిచిన ముఖ్యాంశాలను రైతులకు వివరించారు. ఇదే వేదికపై కేఎస్ఎన్ ఆధ్వర్యంలో రూపొందించిన టీఎన్‌యూఎస్ క్యాలెండర్ మరియు డైరీని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొప్పన రాముతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.అనంతరం తేటగుంట క్యాంప్ కార్యాలయంలో కోటనందూరు మండల తహాశీల్ధార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన మరో పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దివ్య పాల్గొన్నారు. తాటిపాక గ్రామానికి చెందిన 135 మంది రైతులకు ఆమె కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోతల సూరిబాబు, గ్రామ నాయకులు సుర్ల అప్పలనాయుడు, రాంబాబు, నాని, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### వెలమకొత్తూరు హైస్కూల్‌లో

# విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించిన ఎమ్మెల్యే యనమల దివ్య



ప్రజాభూమి ప్రతినిధి-తుని

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, వాటి అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య ప్రశంసలు అందుకుంటున్నారు. ఇందులో భాగంగానే నేడు తుని మండలం వెలమకొత్తూరు జడ్పీ హైస్కూల్‌ను ఆమె సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకంపై సమీక్ష నిర్వహించిన ఆమె, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబుతో కలిసి స్వయంగా విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో ముచ్చటించారు.అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశమై పథకాల అమలుపై చర్చించిన ఎమ్మెల్యే, పాఠశాలలోని మౌలిక సమస్యల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక అమ్మవారి ఆలయంలో దైవదర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, సుర్ల లోవరాజు, బొప్పన రాము, వెలుగుల గోపాలకృష్ణ, రామకృష్ణ, తమరాన సత్యనారాయణ, తమరాన రామకృష్ణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ఒంటి మిట్టగా మారిన తాళ్లపూడి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

ఒంటిమిట్ట రామాలయంలో వెన్నెల్లో సీతారామ కళ్యాణం జరిగే సమయంలోనే తాళ్లపూడి గీతాభవనం ప్రాంగణంలో వెన్నెల్లో సీతారామ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణాన్ని వీక్షించే వారితో ప్రాంగణం కిటకిటలాడింది. టిటిడి.హిందూ ధర్మప్రచార పరిషత్ పురాణ ఉపన్యాసకులు బ్రహ్మశ్రీ పరస రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యానం సభికులను అలరించింది.పుల్లా సాయిబాబా శ్రీమతి పార్వతి దంపతులచే కల్యాణోత్సవాన్ని పరస రవి కుమార్ జరిపించారు.ప్రతీ ఏటా ఒంటిమిట్ట రామాలయంలో కల్యాణం జరిగే రోజునే తాళ్లపూడి గీతాభవనం ప్రాంగణంలో సీతారామ కళ్యాణం నిర్వహించాలని తీర్మానించినట్టు మహిళా భక్త బృందం తెలిపారు.భక్తులందరికీ పానకం వడపప్పు, పులిహోర ప్రసాదాన్ని నిర్వాహకులు పంపిణీ చేసారు.

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్,



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ) 12వ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు గురువారం గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కాకినాడ జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేఎన్టీయూకె వీసీ సీఎస్ఆర్కే.ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ మనిషా, రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వైడీ.రామారావు, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జే.సత్యవతి తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి జేఎన్టీయూ అల్లుమ్ని ఆడిటోరియంలో జరుగుతున్న 12వ స్నాత్సకోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బయలుదేరి వెళ్లారు.కార్యక్రమంలో ఎంఆర్ అదనపు ఎస్పీ శ్రీనివాస రావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, కాకినాడ రూరల్ తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కుమారి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'అమరావతి'కి మద్దతుగా నిలిచిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

-కాకినాడ పార్లమెంట్ సభ్యులు ఉదయ్ శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి కి చట్టబద్ధత కల్పించే బిల్లును పార్లమెంటు ఆమోదించడం సంతోషంగా ఉందని, పెద్దన్నలా అండగా ఉండి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. పార్లమెంటు ఉభయ సభల్లో రాజధాని బిల్లు ఆమోదం పొందడంతో గురువారం ప్రధాని నరేంద్ర మోడీని, అలాగే సహకరించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు లను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందని, చారిత్రాత్మక బిల్లు ఆమోదం పొందిన తర్వాత జనసేన పార్టీ తరపున, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున ప్రధాని మోడీని కలిసి కృతజ్ఞతలు తెలపడం గర్వంగా భావిస్తున్నానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కుట్రలు, అవాంతరాలు ఛేదించుకుని నేడు రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కలిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా, ప్రపంచ శ్రేణి నగరంగా అమరావతి రూపుదిద్దుకుంటుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మార్పుతో కొత్త జీవితం...

## ఎక్సైజ్ నేరాల నుంచి ఉపాధి దిశగా 30 మందికి పునరావాసం

ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు



నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాల నుంచి బయటపడిన 30 మందికి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన "మార్పు" కార్యక్రమం ద్వారా పునరావాసం, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక సమావేశంలో సబ్ కలెక్టర్ బి. విన్నుత్న లబ్ధిదారులతో సమావేశమై వారి జీవన విధానం, ఉపాధి పురోగతిని సమీక్షించారు. గతంలో అక్రమ సారా కార్యకలాపాల్లో ఉన్న వీరు ప్రస్తుతం స్వయం ఉపాధి ద్వారా స్థిర జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పునరావాస చర్యలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదం చేస్తున్నాయని, లబ్ధిదారుల విజయాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. బ్యాంకు రుణాలు, వృత్తి శిక్షణ, చిన్న వ్యాపార ప్రోత్సాహంతో పాటు మహిళలు, యువతకు ప్రత్యేక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ అనిత, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు. అధికారులు పేర్కొన్నట్లుగా ఈ తరహా కార్యక్రమాలు ఎక్సైజ్ నేరాల నిర్మూలనతో పాటు సామాజిక స్థిరత్వానికి దోహదం చేయనున్నాయి.

## మహనీయుల విగ్రహాల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మహనీయుల విగ్రహాల రక్షణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఎస్సై శుభశేఖర్ సిబ్బందితో కలిసి పలు గ్రామాల్లో పర్యటించి విగ్రహాలను పరిశీలించారు. విగ్రహ కమిటీ సభ్యులతో సమావేశమై సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రి వేళల్లో తగిన లైటింగ్, పరిసరాల పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, విగ్రహాలకు నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతల కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి

### -కోచింగ్ సెంటర్లు విధిగా అనుమతులు పొందాలి
### -విద్యాశాఖ అధికారికి విన్నవించిన విద్యార్థి సంఘం




ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్ల కోసం వెంపర్లాడుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా పలువురు కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారని, అలాంటి సెంటర్లు తప్పనిసరిగా అనుమతులు తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ అధికారి గంగప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న కోచింగ్ సెంటర్స్ పైన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో నారాయణ, చైతన్య, భాష్యం వంటి విద్యాసంస్థల యాజమాన్యాలు విచ్చలవిడిగా ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్ల క్యాంపెయిన్ చేస్తున్నారని, ఆయా విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఐదు నుంచి పది మంది వరకు అడ్మిషన్లు చేస్తేనే జీతాలు, ఇంక్రిమెంట్ చెల్లిస్తామని బెదిరింపులకు గురిచేస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు అనుదీప్, నందీష్, నాజీర్, రవీంద్ర, ఆర్య, ఆదిత్య, వలి సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టంలో సవరణలు చేయాలని కేంద్రాన్ని కోరిన ఎంపీ అంబికా

### అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పార్లమెంట్‌లో ఎంపీ అంబికా విజ్ఞప్తి.




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్‌లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యపై కేంద్ర ప్రభుత్వ దృష్టి తీసుకువచ్చారు. గురువారం పార్లమెంట్ లో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ ఉత్తీర్ణులు కావాలని, రెండు సంవత్సరాల్లోపు ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించని వారు తమ ఉద్యోగ అర్హతను కోల్పోతారని విద్యా హక్కు చట్టం ఆర్ టి ఈ ప్రకారం ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. దాదాపు 30 నుంచి 40 సంవత్సరాల అనుభవం కలిగిన సీనియర్ ఉపాధ్యాయులు కూడా ఇప్పుడు టెట్ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల వారి ఉద్యోగ భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొంటోందని ఆయన పేర్కొన్నారు. అలాగే, విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందే డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయని అంబికా లక్ష్మీనారాయణ వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలంటే 2009 నాటి విద్యా హక్కు చట్టంలో తగిన సవరణలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కావున ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఈ కీలక సమస్యను కేంద్ర ప్రభుత్వం గమనించి, విద్యా హక్కు చట్టంలో అవసరమైన సవరణలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని లోక్‌సభ వేదికగా అంబికా లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

# అమరావతికి చట్టబద్ధత..కేంద్రం నిబద్ధత



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం
ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేసిన మంత్రి నారా లోకేష్, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎన్డీఏ ఎంపీలు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో అమరావతి బిల్లుకు ఆమోదం లభించడం ఐదుకోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష నెరవేరిన చారిత్రాత్మక ఘట్టం అన్నారు. ఈ



సందర్భంగా గురువారం మంత్రి నారా లోకేష్ తో పాటు మా ఎన్డీఏ కూటమి ఎంపీలతో కలిసి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని పార్లమెంట్‌లో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశాము. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి పంపిన తీర్మానంపై లోక్‌సభలో జరిగిన సుదీర్ఘ చర్చ అనంతరం అమరావతి బిల్లుకు పూర్తి మద్దతుతో ఆమోదం లభించడం రాష్ట్ర ప్రజలకు గొప్ప ఆనందాన్ని ఇచ్చిందన్నారు. దేశంలోని వివిధ పార్టీల మద్దతును సమీకరించి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అమరావతి రాజధాని కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా రైతుల త్యాగాలకు నా వందనాలు తెలిపారు.

## పాఠశాల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి




ప్రజాభూమి, హిందూపురం టౌన్
విద్యార్థులు పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి సూచించారు. గురువారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని కే.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పిల్లల పుస్తకాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పుస్తకాలను చక్కగా వినియోగించుకొని సొంతగా కథలను రాస్తూ, భావవ్యక్తీకరణలో ప్రతిభను చాటే స్థాయికి చేరుకోవాలన్నారు. పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానం పెరుగుతుందని, ప్రతి పుస్తకం మంచి స్నేహితులతో సమానం అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని ఏకాగ్రతతో చేయాలన్నారు. పుస్తక పఠనం జ్ఞానసమార్జనకు దోహదపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అంతర్జాతీయ పిల్లల పుస్తకాల దినోత్సవ సందర్భంగా అభినందనలు తెలిపి, పోటీల్లో విజేతగా నిలిచిన నేహా, విజయలక్ష్మి హారీబాలకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పుస్తకాలతో వికాసం నిర్వాహకులు ఎన్. రాజశేఖర్ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు, మంజుల, హిందీ ఉపాధ్యాయని యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తేదారులదారుల రింగ్..!! -మున్సిపల్ ఆదాయానికి గండి

### -గత ఏడాది రూ 64.30 లక్షలకు...
### -ఈ ఏడాది రూ.52.50 లక్షలకు..



ప్రజాభూమి, హిందూపురం టౌన్
శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పురపాలక సంఘ ఆధీనంలో ఉన్న పెద్ద కూరగాయల మార్కెట్ బహిరంగ వేలంలో గుత్తేదారులు ఒక్కటై మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొట్టినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత నెల 25వ తేదీన జరిగిన బహిరంగ వేలంలో గుత్తేదారులు సిండికేట్ గా మారి మున్సిపల్ ఖజానాకు భారీగా గండి కొట్టారు. ఈ విషయం పత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో హిందూపురం పురపాలక సంఘ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ జరిగిన బహిరంగ వేలంలో రద్దుచేసి తిరిగి నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సమక్షంలో పురపాలక సంఘ ఆధీనంలో ఉన్న పెద్ద కూరగాయల మార్కెట్, రోడ్ల మార్జిన్ లపై జరిగే వ్యాపారాలకు సంబంధించి, పరిగి బస్టాండ్ ఆవరణంలో ఉన్న ఖాళీ స్థలంలో సుంకం వసూలు చేయడానికి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. తొలుత పరిగి బస్టాండ్ ఖాళీ స్థలం కోసం నిర్వహించిన వేలంలో అస్మాభాను, మహే జబీన్, అన్వర్ ఖాన్ లు పాల్గొన్నారు. అధికారులు రూ.19 లక్షలతో పాటను ప్రారంభించారు. రూ. 22.05 లక్షలకు అస్మాభాను దక్కించుకున్నారు. గత ఏడాది ఇదే ఖాళీ స్థలం రూ. 21.75 లక్షలకు ఖరారు చేశారు. గత మూడు సంవత్సరాల సగటున తీసుకొని, దీనికి ఐదు శాతం కలిపి రూ.19.44 లక్షలు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. అయితే పక్క ప్రణాళికతో గత ఏడాది ఎంత పోయింది, అధికారుల అంచనాలు చూసుకొని గుత్తేదారులు సిండికేట్ గా మారి రూ.22.05 లక్షలకు దక్కించుకున్నారు. ఇక పెద్ద కూరగాయల మార్కెట్ బహిరంగ వేలంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది గుత్తేదారులు సిండికేట్ గా మారకపోవడంతో ఈ మార్కెట్ రూ.64.30 లక్షలకు గుత్తేదారుడు దక్కించుకున్నాడు. అధికారులు మూడు సంవత్సరాల ఆదాయాన్ని చూసుకొని, దీనికి ఐదు శాతం కలిపి రూ.51.73 లక్షలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అధికారుల అంచనాలకు తగ్గకుండా రూ.50 లక్షలతో బహిరంగ వేలం పాటను ప్రారంభించి రూ.52. 50 లక్షలకు మణి ధీరజ్ దక్కించుకున్నారు. బహిరంగ వేలాల ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం పెరిగిందని అధికారులు పేర్కొంటున్నప్పటికీ గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది సుమారు రూ. 11 లక్షల వరకు మున్సిపల్ ఖజానాకు గండి పడింది. బహిరంగ వేలాల అనంతరం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, ఈ బహిరంగ వేలాలకు సంబంధించి ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లి, ఆయన ఆమోదం మేరకు వేలాలను ఖరారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారిణి విజయభారతి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ లు షావలి, మధుకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో మట్టి కాలుష్యం...! -ఆందోళనకర సంకేతాలు



### -పరీక్షల్లో బయటపడుతున్న నిజాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం సమీపంలోని గోళ్లాపురం పారిశ్రామిక వాడ ప్రాంతం నుండి సేకరించిన మట్టి నమూనా పరీక్ష నివేదిక పర్యావరణ భద్రతపై అనేక సందేహాలను అవకాశం కల్పిస్తోంది. ప్రాథమిక పరీక్షల మేరకు కొన్ని విలువలు సాధారణంగా కనిపించినప్పటికీ, కీలక పరిమితుల్లో తీవ్ర అసమానతలు ఉండటం గమనార్హం. మట్టి రంగు డార్క్ బ్రౌన్‌గా ఉండటం ఆర్గానిక్ పదార్థం ఉనికిని సూచించినా, పరిశ్రమ ప్రాంతం కావడంతో వ్యర్థ పదార్థాలు కలిసే అవకాశాన్ని పూర్తిగా తోసి పుచ్చలేమని నిపుణులు పేర్కొంటున్నారు. పీహెచ్ విలువ 6.42గా నమోదై ఉండటం వల్ల మట్టి స్వల్ప ఆమ్లత్వంతో ఉన్నప్పటికీ వ్యవసాయానికి ఇది పెద్దగా అడ్డంకి కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఎలక్ట్రికల్ కండక్టివిటీ, ఆర్గానిక్ కార్బన్ విలువలపైనే ప్రధానంగా ఆధారపడి ఉంది. సాధారణంగా 2000 ఞా/సెం.మీ. లోపు ఉండాల్సిన ఈసి విలువు ఇక్కడ 8060 ఞా/సెం.మీ.గా నమోదవడం మట్టిలో అధిక ఉప్పులు, రసాయనాల ఉనికిని సూచిస్తోందని చెబుతున్నారు. ఇది పంటల పెరుగుదలను తీవ్రంగా ప్రభావితం చేసే అంశం. మరింత ఇంకా ఎక్కువగా ఆందోళన కలిగిస్తున్న అంశం ఆర్గానిక్ కార్బన్ స్థాయి. సాధారణంగా 0.5% నుంచి 3% మధ్య ఉండాల్సిన ఈ విలువు 28%గా ఉండటం సహజ పరిస్థితుల్లో అసంభవం. ఇది పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్థాలు లేదా ఇతర కలుషిత పదార్థాల మిశ్రమాన్ని సూచించే సూచికగా భావిస్తున్నారు. మరి ముఖ్యంగా ఈ నివేదికలో హెవీ మెటల్స్ (లీడ్, మెర్క్యూరీ వంటి విషపదార్థాలు), పంటలకు అవసరమైన పోషకాలు, ఇతర ప్రమాదకర రసాయనాలపై పరీక్షలు చేయకపోవడం పెద్ద లోపంగా కనిపిస్తోంది. దీనివల్ల మట్టిలో ఉన్న అసలు కాలుష్య స్థాయిని పూర్తిగా అంచనా వేయడం సాధ్యం కాలేదని చెబుతున్నారు. మొత్తం మీద ఈ మట్టి పూర్తిగా శుభ్రంగా లేదని, పరిశ్రమల ప్రభావంతో కాలుష్యం చెందిన అవకాశం ఎక్కువగా ఉందని ఈ ప్రాథమిక నివేదిక స్పష్టంగా సూచిస్తోంది.

**నిపుణుల సూచనలు :** పరిశ్రమ ప్రాంతాల్లో సంపూర్ణ మట్టి పరీక్షలు తప్పనిసరి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. హెవీ మెటల్స్, టాక్సిక్ కెమికల్స్‌పై ప్రత్యేక విశ్లేషణ చేయాలని, రైతులు, స్థానిక ప్రజలు పూర్తి సమాచారం లేకుండా భూమిని వ్యవసాయానికి లేదా నివాసానికి వినియోగించకూడదని చెబుతున్నారు. సంబంధిత శాఖలు వెంటనే లోతైన పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు. పర్యావరణ భద్రతపై నిర్లక్ష్యం భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయంను రైతులు తప్పక పాటించడం మొదలు పెట్టాలి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
ప్రకృతి వ్యవసాయంను రైతులు తప్పక పాటించడం మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం నగరంలోని కదిరి రోడ్ లో ఉన్న ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డి పి ఎం యూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రకృతి వ్యవసాయ టిఓటి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిడిఎంఎస్ ను పెద్దఎత్తున్న జిల్లాలో ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్ మొదలైన అన్ని రకాల పంటల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి ముందుకు తీసుకువెళ్ళాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయంలో వినూత్న మోడల్స్ ను మన జిల్లా ద్వారా మన దేశంతో పాటు, ప్రపంచ దేశాలకు ఆదర్శం అవ్వడం గర్వకారణం అని అన్నారు. డిపిఎం విం.లక్ష్మా నాయక్ కి, రైతులకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. వీలైనంతవరకు రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మార్చాలని, వచ్చే ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉందని, సైక్లోన్ వచ్చినప్పుడు కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట సాగుచేసిన రైతుల పొలాలు బాగున్నాయని, ఈ విషయం రైతులకు తెలియజేయాలన్నారు. రైతులకు నమ్మకం కలిగించి దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటల సాగు మరింత పెంచాలన్నారు. ఇందుకు డ్వామా, వ్యవసాయం, ఏపీసీఎంఎఫ్, పశుసంవర్ధక శాఖ నుంచి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. శిక్షణలో నేర్చుకున్నది క్షేత్రస్థాయిలో బాగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల అమలుపై స్టేట్ లెవెల్ ఓరియెంటెషన్ ఎల్ నినో వచ్చినప్పుడు నేలను పంటలతో కప్పి ఉంచే క్రమంలో తీసుకోవాల్సిన నూతన వినూత్న మోడల్స్ ూవీణా, ఐత్తీవీ, ఎవీ వీశీఎ-వత్రీం గురించి చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్ వివరించారు. ఎస్2ఎస్ విధానాల అమలు గురించి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలో చేపడుతున్న మోడల్స్ అరటి, దానిమ్మ, పత్తి, వరి, చిని, వక్క, మల్బరీ, శెనగ, వేరుశనగ, కూరగాయలు అనేక రకాల మోడల్స్ గురించి, ప్రకృతి వ్యవసాయ విధానాలను చేయడం వలన నేలలో వస్తున్న మార్పులు, రైతులకు ఒక ఎకరాల్లో ఐదు రకాల పంటలను పెట్టడం ద్వారా ఐదు ఎకరాల పంటల దిగుబడిని ఒక ఎకరాల్లో తీసుకునే విధానంలో ఉండటం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రైతుల ఫీల్డ్ లను చూపిస్తూ చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్లుప్తంగా వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవి, శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ముందుకు తీసుకు వెళ్ళాలన్నారు. డిపిఎం లక్ష్మా నాయక్ అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పరిధిలో చేస్తున్న వినూత్న మోడల్స్ అన్ని కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వెళ్ళటానికి కారణమైన చీఫ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఆఫీసర్, రైతులకు అభినందనలు తెలియజేశారు. అలాగే జిల్లాలో ఉన్న ప్రతి గ్రామసంఘంలో 10 మంది రైతులతో పీఎం డి ఎస్ తో మొదలు పెట్టిస్తామని ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు ముందుకు వెళ్ళటంలో పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఏలు, ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, ఎంఏఓలు, ఉద్యానవన శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు, సెర్ప్ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరైయ్యారు.

# హిందూపురంలో కూటమి సంబరాలు

### -ఉభయ సభల్లో ఆమోదం పట్ల హర్షాతిరేకాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ ఉభయ సభల్లో తీర్మానం ఆమోదం పొందిన నేపథ్యంలో గురువారం హిందూపురం పట్టణంలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచుతూ ఒకరినొకరు అభినందించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి అమరావతి శాశ్వత రాజధాని నిర్ణయం మైలురాయిగా నిలుస్తుందని నేతలు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా అమరావతి నిర్ణయం సముచితమని అభిప్రాయపడ్డారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి రాజధాని లేకుండా చేయగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొక్కవోని పట్టుదలతో అమరావతి రాజధానికి చట్టబద్ధత తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో సైతం రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల హర్ష వ్యక్తం చేస్తూ మెప్మా విభాగం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నేతృత్వంలో మహిళలు కార్యాలయం వద్ద రంగురంగుల ముగ్గులు వేసి జయహో అమరావతి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధాని నిర్మాణానికై పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టడంపై విద్యార్థులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉన్నత విద్య ఆదేశాల మేరకు, స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని సిబ్బంది విద్యార్థులు సమావేశమై శాశ్వత రాజధాని వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. పార్లమెంటుచే చట్టబద్ధ అనుమతుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో మాజీ ఆర్మీ జవాన్ మృతి

### -నివాళులర్పించిన మాజీ సైనికులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ కెప్టెన్ అన్వర్ భాష గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి చెందిన విషయం తెలిసిన వెంటనేమాజీ సైనికు సంఘం ఆధ్వర్యంలో మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అన్వర్ భాష ఆర్మీ నెం. జెసి 207805 కె ర్యాంక్ హోరిజోన్ కెప్టెన్ గా పనిచేశారని తెలిపారు. అన్వర్ బాషా బెంగాల్ ఇంజినీరింగ్ గ్రూప్ 16 నవంబర్ 1970 నుండి 2002 సెప్టెంబర్ వరకు 32 సంవత్సరాలు వివిధ చోట్ల పనిచేసి పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. ఆయన 1971లో జరిగిన యుద్ధంలోనూ, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. అన్వర్ భాష గత 2014 హిందూపురం తాలూకా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం ప్రతినిధులు రమణ, తిప్పేస్వామి, సుబ్రహ్మణ్యం, ఎన్వీ రమణ, మాధవరెడ్డి, రమేష్, విజయ్ కుమార్, వరప్రసాద్, బాబు, సురేష్.నాగరాజుః సుధాకర్, రమణప్ప, కేకే రావు, కృష్ణమోహన్, రామకృష్ణ, పిఎన్ మూర్తి, రంగధామ రెడ్డి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం చలివేంద్రాలను ప్రారంభించారు. ఎండలు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలను పట్టణ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు రవిశంకర్ తెలిపారు. ఇప్పటికే ప్రారంభించిన చలివేంద్రాలకు తోడు తాజాగా నాలుగు చలివేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. పట్టుగూళ్ల విక్రయ కేంద్రం సమీపంలో విక్రయ కేంద్రం అధికారి హంపయ్య, ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ డిపో మేనేజర్, పశు సంవర్ధక శాఖ కార్యాలయ ఆవరణలో రాజ్యలక్ష్మి మోహన్, ఎస్. ఆర్ మహేష్ కుమార్, భరత్, బసవరాజు చలివేంద్రాన్ని ప్రారంభించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని రెవెన్యూ ఇన్స్ పెక్టర్ అమరేంద్ర ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రతినిధులు వెంకటరామప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకముగా కలిసిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి



ప్రజాభూమి :పీలేరు

తాడేపల్లిలోని నివాసంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హరిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జగన్ గారు సూచించారు. అలాగే, ప్రచార విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని హరిప్రసాద్ రెడ్డి గారికి దిశానిర్దేశం చేశారు.

## చిల్లర కోసం వచ్చి నగదును దొంగలించి పరారైన గుర్తు తెలియని వ్యక్తి




ప్రజభూమి :పీలేరు

పీలేరు నియోజకవర్గం గుర్రంకొండ లోని శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ ఎరువుల అంగిడికి ఓ యువకుడు వచ్చి చిల్లర అడిగాడు షాపు యజమాని చిల్లర వెతుకుతూ ఉండగా ఆ యువకుడు పెట్టెలోని నగదు తీసుకొని పరారయ్యాడు. షాపు యజమాని ఇచ్చిన వివరాల మేరకు ఎరువుల కంపెనీ వారికి ఇచ్చేందుకు 35 వేల రూపాయలు పెట్టినటువంటి నగదును తీసుకొని దొంగలించి పరాలయ్యాడు యజమాని బయటకు వచ్చే లోగా పారిపోయాడు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## కమ్యూనిటి హెల్త్ సెంటర్లో మొక్కలు నాటిన వైద్య బృందం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణంలో గురువారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి బాలకొండ్రాయుడు మాట్లాడుతూ.. తమిళనాడు, మహారాష్ట్రలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ బాలకిషన్ గత రెండు రోజులుగా ఇక్కడి సిబ్బందికి మెరుగైన వైద్య సేవలపై పలు సూచనలు చేశారని తెలిపారు. రోగులకు అంకితభావంతో సేవలు అందించాలని వారు సూచించినట్లు పేర్కొన్నారు. అనంతరం అతిథి వైద్యులు ప్రశాంత్, బాలకిషన్లను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రకాష్, వరప్రసాద్, జోష్ణ, ప్రశాంతి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మైనింగ్ వ్యవహారంపై నిజాలు బయటపెట్టిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి



ప్రజాభూమి,పులివెందుల

కష్టపడి సంపాదించిన సొమ్ముతో రాజకీయాలు చేస్తున్నానని, అక్రమ సంపాదన నాకు అవసరం లేదని జగన్ సొంతపత్రికలో వచ్చిన వార్త పూర్తిగా వాస్తవాలకు విరుద్ధం అని,ఆ పత్రికలో వచ్చిన కథనాలు పూర్తిగా అవాస్తవమని, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేంపల్లి మండలం బక్కన్నగారిపల్లి వద్ద ఉన్న మైనింగ్ విషయంలో యజమాని నియమతుల్లా అనుమ తులు లేవని చెప్పకుండా తమ నాయకుల వద్ద 90 లక్షల రూపాయల అడ్వాన్స్ తీసుకుని మోసం చేశారన్నారు. యజమాని డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటూ, ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డిని ఆశ్రయించి అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్ భాస్కర్ రెడ్డి, వైఎస్ మధు, వేల్పుల రాము వంటి నాయకులు ఎటువంటి పర్యావరణ అనుమతులు (ఈసీ) లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తూ వాటాలు పంచుకున్నా రని ఆయన తెలిపారు. దేవిరెడ్డి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూములను కబ్జా చేశారని, అలాగే వైఎస్ మధు తొండూరు మండలం లో దాదాపు 200 ఎకరాల భూమిని ఆక్రమించారని ఆయన అన్నారు. పులివెందుల నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ ఎక్కడ జరుగుతుందో చూపిస్తా నని, ఎంపీ అవినాష్ రెడ్డికి దమ్ముంటే తనతో పాటు దొండ్లవాగు రావాలని సవాల్ విసిరారు. తమ అడ్వాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వకపోతే మైనింగ్ యజమానిపై కేసు ఫైల్ చేస్తామని,తమ కార్యకర్తలప్రయోజనాలకోసం మళ్ళీ అక్కడ పనులు మొదలుపెట్టిస్తామని హెచ్చరించారు. మా వాళ్లు కూడా ముగ్గురాయి తవ్వి బాగుపడినవారు ఎవరో ఒకరు ఇద్దరు ఉన్నారని చెప్పడంజరిగిందన్నారు. వాళ్ళు కూడా దాంట్లో చాలామంది నష్టపోయారు అన్నారు. గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా ముగ్గురాయిని తోలింది మీ పార్టీ వారు కాదా అని ఆయన గుర్తు చేశారు.

## ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యదర్శిని కలిసిన పాలకుంట శ్రీనివాసులు



ప్రజాభూమి :పీలేరు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్న రాముడు ఐఏఎస్ ను ఏపీ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన విజయవాడలో అతన్ని తన ఛాంబర్లో కలిసి దుశ్శాలువ, బొకేలతో సత్కరించారు. ఆలాగే ఆయన పలు అంశాలపై చిన్న రాముడుతో కూలంకుషంగా చర్చించారు. అందులో ప్రధానంగా రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సకాలంలో నష్టపరిహారం చెల్లించడం లేదని, అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ 41 నోటీసును రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాంతో సానుకూలంగా స్పందించిన ఆయన, త్వరలో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పాలకుంట శ్రీనివాసులు తెలియజేశారు.

## అమరావతి చట్టబద్ధతపై టిడిపి శ్రేణులు సంబరాలు

### - టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమం



ప్రజాభూమి, వేంపల్లె

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడంపై టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో టపాసుల మోతతో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నాయకులు పాపిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, దక్కా రమేష్, మడక శ్రీనివాసులు, జబీబుల్లా, రెడ్డయ్య, ఫయాజ్, గండికోట శివ, అనిల్, మదార్, బాలప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టను ఆధ్యాత్మిక, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ప్రజాభూమి,ఒంటిమిట్ట:తిరుమల తరహాలో ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం ఒంటిమిట్ట స్టేట్ గెస్ట్ హౌస్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు, జిల్లా కలెక్టర్, టీటీడీ జేఈవోలతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఒంటిమిట్టను కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి కల్పించేలా 'స్పెషల్ ఎకనామిక్ జోన్'గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ఒంటిమిట్ట గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక 'అభివృద్ధి మండలి'ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాంబవంతుని విగ్రహం ఉన్న ఐలాండ్‌తో పాటు అన్ని ప్రధాన ప్రాంతాలకు వేద పండితుల సూచనల మేరకు మెరుగైన రోడ్డు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. పుణ్యక్షేత్ర అభివృద్ధి వల్ల స్థానికులకు ఆర్థిక ప్రయోజనం చేకూరాలని, సంపద సృష్టించే కేంద్రంగా ఒంటిమిట్టను మార్చాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధిపై ఇన్‌చార్జ్ జగన్ మోహన్ రాజుతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా చర్చించారు. పలువురు అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజధానిపై జగన్ రెడ్డి అజ్ఞానపు మాటలు నవ్వులపాలు-టిడిపి నేత వెంకట నరసయ్య



ప్రజాభూమి, ఒంటిమిట్ట: అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంటు ఉభయ సభలు ఆమోదం తెలపడంపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య తీవ్రంగా ఖండించారు. గురువారం ఒంటిమిట్టలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి చేసిన హంగామాను ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితం చేసి తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రాలకు రాజధానులు ఉండవని జగన్ మాట్లాడటం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని, ఈ వ్యాఖ్యలు విని ప్రజలు పగలబడి నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో రాజధాని బిల్లు ఆమోదం పొందినా, తాము అధికారంలోకి వస్తే మళ్లీ మారుస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. వైసీపీ నేతలు ఇప్పటికైనా భ్రమల నుండి బయటకు వచ్చి వాస్తవాలను గ్రహించాలని ఆయన హితవు పలికారు.

## కోదండ రామాలయం అభివృద్ధిపై సీఎం చంద్రబాబుతో మాజీ ఎమ్మెల్సీ బత్యాల భేటీ



ప్రజాభూమి, ఒంటిమిట్ట: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒంటిమిట్ట పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, ఆలయానికి ఉన్న పడమర వీధి పోటు ప్రభావం వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని, వాస్తు నిపుణులతో సంప్రదించి తగిన మార్పులు చేయాలని బత్యాల కోరారు. తిరుమల తరహాలో 100 అడుగుల వెడల్పుతో మాడ వీధులు, చతుర ప్రాకారాలు ఏర్పాటు చేయాలని విన్నవించగా, సీఎం సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.అనంతరం రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా చర్చించి, పలు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యుడిగా ఎంపీ అవినాష్ రెడ్డి ఎంపిక

### - జిల్లాకు గర్వకారణం

### - ఇడుపులపాయ యువజన విభాగం అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్



ప్రజాభూమి, వేంపల్లె

పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ సభ్యుడిగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు పోతిరెడ్డి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన అవినాష్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోతిరెడ్డి మహేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్న నాయకుడిగా అవినాష్ రెడ్డి గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన కమిటీ సభ్యునిగా ఎంపిక కావడం ద్వారా జిల్లాకు మరిన్ని అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎస్టిమేట్ కమిటీ ద్వారా కేంద్ర నిధుల వినియోగం, అభివృద్ధి ప్రాజెక్టుల అమలు వంటి కీలక అంశాల్లో ప్రభావవంతమైన పాత్ర పోషించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అలాంటి బాధ్యతాయుతమైన పదవిలో అవినాష్ రెడ్డి కొనసాగడం జిల్లాకు ప్రయోజనకరమని అన్నారు.యువత సమస్యలు, రైతుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధి వంటి అంశాల్లో అవినాష్ రెడ్డి ఎప్పటికప్పుడు ముందుండి పని చేస్తున్నారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పోతిరెడ్డి మహేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## శాశ్వత తాగునీటి పథకంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే నల్లారి

ప్రజాభూమి : పీలేరు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో "హర్ ఘర్ జల్" కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లె, ఇంటికి సురక్షిత తాగునీటిని నిరంతరాయంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు, గురువారం ఎమ్మెల్యే నగిరిపల్లిలోని తన నివాసంలో ఈ అంశంపై నియోజకవర్గస్థాయి ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రంకొండ మండలం, సంగసముద్రంలో త్రాగునీరు శుద్ధి చేసే పనులు, పాత ట్యాంకుల మరమ్మతులు, కొత్త ట్యాంకుల నిర్మాణం విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలతో పాటు ప్రతి మనిషికి రోజుకు సగటున 55 లీటర్ల సురక్షిత నీరు ప్రభుత్వం అందించడానికి ఈ పనులు చేపడుతోందని, రూ.2 వేల కోట్ల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి పథకం సరఫరా వ్యవస్థ ఆపరేషన్, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తుందని, తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ బాధ్యతను పంచాయతీలు సంబంధిత అధికారులకు అప్పగించే ప్రయత్నంలో ప్రభుత్వం ఉందని, త్వరలో మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ, జేఈ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్దత కల్పించిన కేంద్ర ప్రభుత్వం బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ




ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష అయిన రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే చారిత్రాత్మక బిల్లును లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, హోంమంత్రి అమిత్ షాకి, సహకరించిన ఆంధ్ర ప్రదేశ్ బీజేపీ చీఫ్ మాధవ్ కి రాష్ట్ర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ తెలుగు ప్రజల శ్రేయస్సు కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని , ఇప్పటికే తెలుగు ప్రజల అభిరుద్ది కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది అని చెప్పారు.

## దాతల సహకారం ఎనలేనిది

### - ఏఐఎఫ్ఇటిఓ జాతీయకార్యదర్శి పి.రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన ఎగువ రామాపురంలోని హైస్కూల్ అభివృద్ధికి డాక్టర్ గొంగల్ రెడ్డి కాశిరెడ్డి అందిస్తున్న సహకారం ఎనలేనిదని ఏఐఎఫ్ఇటిఓ(ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎగువ రామాపురం జడ్పీ హైస్కూల్ నందలి 250 మంది విద్యార్థినీ,విద్యార్థులకు సుమారు 25 వేల రూపాయలు వెచ్చించి,స్టీల్ ప్లేట్లు మరియు అవి భద్రపరచు నిమిత్తం ట్రేలు ఎగువ తంబళ్లపల్లె గ్రామవాసి అయిన డాక్టర్ గొంగల్ రెడ్డి కాశిరెడ్డి వారి మనుమరాలు మేఘన పేరు మీదుగా అందజేయడం అయినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ గతంలో సుమారు 17 లక్షలు వెచ్చించి, సౌకర్యవంతమైన భోజనశాల నిర్మించడంతోపాటు,ప్రస్తుతం విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేసిన దాత డాక్టర్ కాశిరెడ్డి అభినందనీయుడన్నారు.స్థానికంగా గ్రామంలో లేకపోయినప్పటికీ పుట్టి పెరిగిన ఊరికి తన వంతు సహాయం చేయాలన్న కాశిరెడ్డి ఆలోచన స్ఫూర్తిదాయకమన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మండలంలోని దాతలు వారి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులందరూ దాతల సౌజన్యంతో సమకూర్చబడిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి పాఠశాలకు,గ్రామాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఐ.బ్రహ్మారెడ్డి,దాత కాశిరెడ్డి బంధువులు మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ పల్లె ఉమామహేశ్వరరెడ్డి, తడుకుచెరువు నీటిసంఘం అధ్యక్షుడు గంగసాని వెంకటరెడ్డి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ నాగశేషు, ఉపాధ్యాయులు కమాల్, శ్రీనివాసులు,వెంకటసుబ్బయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీ కోదండరామస్వామి రథోత్సవం

### భక్తిపారవశ్యంలో మునిగితేలిన భక్తజనం



ప్రజాభూమి, ఒంటిమిట్ట:

శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలో శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారు సర్వాంగ సుందరంగా అలంకరించిన రథాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల మధ్య స్వామివారి రథం ముందుకు సాగింది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి 'గోవింద నామ' స్మరణలతో రథాన్ని లాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా రథోత్సవం వెనుక ఉన్న ఆధ్యాత్మిక అంతరార్థాన్ని అధికారులు వివరించారు. శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనస్సును పగ్గంగా భావించి, ఆత్మవివేకాన్ని పొందేందుకు ఈ ఉత్సవం ఒక మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీ వి వీరబ్రహ్మం, డా.ఎ.శరత్, డెప్యూటీ ఈవో శ్రీమతి ప్రశాంతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్ మరియు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది.

## ఒంటిమిట్టలో ముగిసిన ముఖ్యమంత్రి పర్యటన

### ఘనంగా వీడ్కోలు పలికిన సుగవాసి ప్రసాద్ బాబు, భూపేష్ రెడ్డి



ప్రజాభూమి, ఒంటిమిట్ట: కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారి కల్యాణోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తన పర్యటన ముగించుకుని గురువారం ఉదయం తిరుగుపయనమయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ సుగవాసి ప్రసాద్ బాబు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు దేవగుడి భూపేష్ రెడ్డి ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.బుధవారం రాత్రి కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి కల్యాణ వేడుకలో పాల్గొన్న సీఎం, అనంతరం ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. వీడ్కోలు పలికిన వారిలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## దీనబంధు మానసిక వికలాంగులకు అన్నదానం



ప్రజాభూమి, పులివెందుల

లింగాల గ్రామానికి చెందిన గగ్గుటూరు నూర్ భాష ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగాల,పులివెందుల ప్రాంతాల్లోని దీనబందు మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నాగవేణి, కుమారుడు శివ కుమార్, గంగులు పాల్గొని ఆశ్రమంలోని వారికి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూర్ భాషా స్మారకార్థంగా ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

## శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారం అనంతరం భూముల్లో లేఅవుట్ సిద్ధం చేసి ప్లాట్లకు 'వ-డిప్' ద్వారా నెంబర్లు కేటాయింపు.

**ఏప్రిల్ 10, 2026 నుంచి ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం ప్లాటుదారులు సమర్పించే డాకుమెంట్లను ఆధార్ వివరాలతో సరిపోల్చి ముందస్తుగా పరిశీలించాలి**

**:జాయింట్ కలెక్టర్ గోవిందరావు సూచన.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారమైన అనంతరం ఆ భూముల్లో లేఅవుట్ సిద్ధం చేసి, సంబంధిత ప్లాట్లకు 'వ–డిప్' విధానంలో ప్లాట్ నెంబర్లు కేటా యించామని జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు తెలిపారు. బుధవారం సాయంత్రం తుడా కార్యాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను 10 ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో భాగంగా ప్లాటుదారులు సమర్పించే డాకుమెంట్లు, ఆధార్ కార్డులోని వివరాలతో సరిపోల్చి ముందస్తుగా పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్లాటుదారునికి కేటాయించిన కేటగిరీ నెంబరు, 'వ–డిప్' ద్వారా కేటాయించిన ప్లాట్ నెంబరు, ప్లాట్ సరిహద్దులు తదితర వివరాలు సమగ్రంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. అన్ని వివరాలు సక్రమంగా ఉన్నట్లు ధృవీకరించిన తరువాత కేటాయించిన రిజిస్ట్రార్ కార్యాలయానికి డాకుమెంట్లు సమర్పించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుడా ఉపాధ్యక్షులు, భూసేకరణ అధికారి సుజనా, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, ప్రణాళిక అధికారి దేవి కుమార్, సుపీరిడెంట్ ఇంజనీర్రవీంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా తిరుపతిలో అవగాహన ర్యాలీ -- చిన్నారుల అభివృద్ధిపై నిపుణుల సూచనలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఈరోజు ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని బటర్ఫ్లై సంస్థ మరియు అమ్ ఏరా చిన్న పిల్లల ప్రత్యేక సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పవన్ మరియు డాక్టర్ అనూష నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ర్యాలీని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తిరుపతి మున్సిపల్ పార్కులో జరిగిన కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష మరియు తిరుపతి రూయా ఆసుపత్రి సూపరింటెండెంట్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ చిన్నపిల్లల అభివృద్ధి, వారి శ్రేయస్సు మరియు మేధస్సు పెంపొందించేందుకు పలు ముఖ్య సూచనలు చేశారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి నగర అభివృద్ధిపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ ప్రవీణ్ మరియు అనుష్కను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణ, గోపీనాథ్, రోటరీ క్లబ్ సభ్యులు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు. అనంతరం డాక్టర్ మనోహర్, డాక్టర్ పవన్ మరియు డాక్టర్ అనూషలను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటిజంపై సమాజంలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు.




## వృద్ధుల కోసం సేవా కార్యక్రమం -- (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో అన్నవితరణ, వస్త్రాల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.



బంగారుపాలెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో భాగంగా అక్కడికి వచ్చిన వృద్ధాప్యంలో ఉన్న పురుషులు, మహిళలు, అవ్వలు, తాతలకు అన్నవితరణ నిర్వహించడంతో పాటు చీరలు, టవల్స్ మరియు ఇతర వస్త్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర నాయకత్వం వహించగా, దాదాపు 60 మంది వృద్ధులకు సహాయం అందించబడింది. ఈ సేవా కార్యక్రమంలో మోనిషా, వెంకటరమణ, అశోక్, శంకర్ నాయుడు, మొగిలిష్, ధరణి, సుందరాజ, రెడ్డప్ప, జై చంద్ర, హేమచంద్ర, జిలాని, పి .వెంకటేష్, చిట్టిబాబు, వెంకటేష్ రెడ్డి మరియు (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వృద్ధులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. సమాజంలోని బలహీన వర్గాల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలను (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగించేందుకు కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.




## అమరావతికి చట్టబద్ధత హర్షణీయం తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి.



తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి పార్లమెంట్ నందు చట్టబద్ధత కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిందని, ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్ . పార్లమెంట్ నందు తెలియజేశారని, రాజధాని పట్ల కాంగ్రెస్ వైఖరి సుస్పష్టం అన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్ట హామీల్లోని ప్రత్యేక హోదా కల్పించాలని, అమరావతిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని, పారిశ్రామిక ప్రోత్సాహకాలు కల్పించి రాష్ట్ర పురోగాభివృద్ధికి తోడ్పాటును అందించాలని ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం ఏర్పడుతుందని అభివృద్ధికి దోహదమవుతుందని తెలిపారు.

## ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




ఈరోజుప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా తిరుపతి లోని లిఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ ఆసుపత్రిలి ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఎం, హెచ్ ఓ డా. వి. బాలకృష్ణ నాయక్లి పాల్గొన్నారు. అలాగే లిమెడికల్ సూపరింటెండెంట్ డా. బి. మనోహర్, లిలిపెడియాట్రిక్స్ విభాగాధిపతి డా. కిరీటి, లిలిఆర్ వి ఎస్ కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రెడ్డి ప్రసాద్లి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎం, హెచ్ ఓ



మాట్లాడుతూ, ప్రస్తుతం లిఆర్ బి ఎస్ కే–డి ఈ ఐ సిలి ద్వారా లి278 మంది ఆటిజం పిల్లలు నమోదులి అయ్యారని తెలిపారు. లికోవిడ్–19 తరువాత కాలంలో స్క్రీన్ టైమ్ పెరగడం, తల్లిదండ్రులు ఉద్యోగాల్లో ఉండటం వంటి కారణాల వల్ల ఆటిజం కేసులు పెరుగుతున్నాయి అని పేర్కొన్నారు. ఎస్ వి ఆర్ ఆర్ జి జి హెచ్ ఆసుపత్రిలోని లిపెడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఉన్న డి ఈ ఐ సి కేంద్రం ద్వారా పిల్లలకు ఉచితంగా పరీక్షలు, గుర్తింపు (ఎర్లీ ఐడెంటిఫికేషన్), ప్రారంభ దశలో చికిత్స ( ఎర్లీ ఇంటర్వెన్షన్) సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన సమయంలో గుర్తించి లిలినిరంతర థెరపీలి అందిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని, లిస్క్రీన్ టైమ్ తగ్గించి బయట ఆటలు ప్రోత్సహించాలనిలి సూచించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. మనోహర్ మాట్లాడుతూ లిఆటిజం ఒక వ్యాధి కాదు, ఇది ఒక అభివృద్ధి సంబంధిత పరిస్థితి అని తెలిపారు. పిల్లలను ప్రారంభ దశలో గుర్తించి సరైన శిక్షణ, థెరపీ అందిస్తే సాధారణ జీవితానికి దగ్గర చేయవచ్చునిలి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీ ద్వారా ఆటిజంపై సమాజంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు సూచనలు: పిల్లలతో రోజూ సమయం గడపాలి – మొబైల్, టీవీ వినియోగం తగ్గించాలి –బయట ఆటలు ప్రోత్సహించాలి – సమస్యలు కనిపిస్తే వెంటనే డి ఈ ఐ సి ను సంప్రదించాలి – నిరంతర థెరపీ ద్వారా మంచి అభివృద్ధి సాధ్యము.

## పెళ్లకూరులో 'ఉపాధి' రచ్చ .. ఫీల్డ్ అసిస్టెంట్ పక్షపాతంపై కూలీల ఆగ్రహం

### - ప్రశ్నించిన విలేకరిపై ఫీల్డ్ అసిస్టెంట్ సాలి అన్నపూర్ణ బెదిరింపులు.

ప్రజా భూమి ప్రతినిధి పెళ్లకూరు.

పేదలకు వంద రోజుల పని కల్పించి వారి కడుపు నింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెళ్లకూరు గ్రామంలో రాజకీయ రంగు పులుముకుంది. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ కూలీల మధ్య చిచ్చు పెడుతున్నారు. గ్రామంలో మొత్తం నాలుగు ఉపాధి హామీ గ్రూపులు ఉన్నాయి. సాధారణంగా కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో అన్ని గ్రూపులకు సమానంగా పనులు కేటాయించి, 'మెట్లు' పూజ నిర్వహించి పనులు ప్రారంభించాలి. కానీ, ఇక్కడి ఫీల్డ్ అసిస్టెంట్ తనను అంటిపెట్టుకుని ఉండే రెండు



గ్రూపులకు మాత్రమే పనులు చూపిస్తూ, మిగిలిన రెండు గ్రూపులను గాలికొది లేశారు. తమకు పనుల గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, వివక్ష చూపిస్తున్నారని బాధిత కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవాలను తెలుసుకునేందుకు ప్రయత్నించిన విలేకరిపై ఫీల్డ్ అసిస్టెంట్ సాలి అన్నపూర్ణ ఆగ్రహంతో ఊగిపోయారు. సమస్యను వివరించాల్సింది పోయి, రిపోర్టర్ను బెదిరించే ధోరణిలో మాట్లాడటం చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉన్న మీడియా ప్రతినిధులను ఇలా అధికార బలంతో బెదిరించడంపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఉపాధి హామీ పథకం పేదలకు జీవనాధారం. అలాంటి పవిత్రమైన పథకాన్ని పక్షపాతానికి వాడుకోవడం తగదని గ్రామస్తులు అంటున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ తీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, తక్షణమే అందరికీ సమానంగా పనులు కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## కోట్ల ఆదాయం... కానీ అభివృద్ధి ఎక్కడ?

### -- తిరుచానూరు పంచాయతీపై ప్రజల ఆవేదన.

ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.



రాష్ట్రంలో అత్యధిక ఆదాయం సమకూరే పంచాయతీలలో ఒకటైన తిరుచానూరు నేడు నిర్వాహక లోపాలతో వెనుకబడుతున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ ప్రభావం కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయినట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధా నంగా పార్కింగ్ టెండర్లు, చెరువుల వేలం, జీఎస్టీ బకాయిల వసూళ్లలో స్పష్టమైన అలసత్వం కనిపిస్తున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడాది పార్కింగ్ టెండర్ ద్వారా రూ. 3.5 కోట్లకు పైగా ఆదాయం వచ్చినప్పటికీ, ఈ ఏడాది కొత్త టెండర్ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అదేవిధంగా, జీఎస్టీ బకాయిల వసూళ్లలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఇక దామినేడు, నందిగుంట చెరువుల విషయంలో కూడా పారదర్శకత లోపించిందని విమర్శలు ఉన్నాయి. గతంలో వేలం ద్వారా ఆదాయం వచ్చే ఈ చెరువులు ప్రస్తుతం రాజకీయ నేతలకు అనుకూలంగా కేటాయించబడ్డాయనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీనివల్ల పంచాయతీకి రావాల్సిన లక్షల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్టు సమాచారం. పంచాయతీ అధికారుల ప్రకటనలు, వాస్తవ పరిస్థితులు మధ్య తేడా ఉండటం ప్రజల్లో అనుమానాలను పెంచుతోంది. ఒకవైపు బాధ్యతలు ఇతర శాఖలపై మోపడం, మరోవైపు చర్యలు తీసుకోకపోవడం పరిపాలనపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. తిరుచానూరు పంచాయతీలో పారదర్శకతను తీసుకురావాలని, పెండింగ్ ఆదాయ వనరులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అభివృద్ధి కోసం వచ్చిన ఆదాయం ఎవరి చేతుల్లో చిక్కుకుందో? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గం ,స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకట ప్రసాద్ (నాని) ఆదేశాల మేరకు పాకాల లో జాబ్ మేళా నిర్వహించబడును

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పులివర్తి వెంకటప్రసాద్ (నాని) శాసనసభ్యులు, చంద్రగిరి నియోజకవర్గంలి వారి ఆదేశాల మేరకు సహాయ సహకారాలతో 09-04-2026 తేదీన అనగా గురువారం నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాకాల, తిరుపతి జిల్లా నందు జరిగే జాబ్ మేళాకు సంబంధించి ఈరోజు పులివర్తి వెంకటప్రసాద్ (నాని) , స్థానిక శాసనసభ్యులు చేతుల మీదుగా లిజాబ్ మేళా పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగినది. ఇందులో భాగంగా జిల్లాలోని పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో, బీటెక్, లేదా పీజీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి నియోజకవర్గ స్థానిక శాసనసభ్యులు. తెలియజేశారు తెలియజేశారు. అదేవిధంగా చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం,శ్రీ సిటీ, మేనకూరు సెజ్ , ఈఎంసి క్లస్టర్, తిరుపతి, మరియు చెన్నైలోని 12 బహుళ జాతీయ కంపెనీలలో 860 పైగా ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడును. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. జాబ్ మేళా కు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. అని ఆర్ లోకనాథం గారు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి,తిరుపతి జిల్లా వారు తెలియజేశారు. మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 08-04-2026. ఇతర వివరములు కొరకు సంప్రదించండి: 917207389948,9988853335.

## శాశ్వత రాజధానిగా అమరావతి -- విద్యార్థుల ఆనందోత్సాహాలు

### తిరుపతి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఘనంగా సంబరాలు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతిని పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన శుభ సందర్భంగా, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ . జిల్లా కలెక్టర్, తిరుపతి ఆదేశాల మేరకు తిరువతి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా మంగళం ట్రెండ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ . ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమరావతి రాజధాని ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అమరావతి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచి గా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజం, రాష్ట్ర అభివృద్ధి పట్ల అవగాహన పెంపొందించుకొని, భవిష్యత్‌లో దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి , ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి - క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీ ధన శేఖర్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

మనబడి– మన బాధ్యత ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం ఎన్రోల్మెంట్ డ్రైవ్ 6వ రోజు కార్యక్రమంలో భాగంగా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ధనశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈరోజు 4మంది విద్యార్థిని,విద్యార్థులను ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు అడ్మిషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆదర్శ



ప్రాథమిక పాఠశాల, చియ్యవరం ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సుహాసిని గంగారావు రాజేంద్ర ప్రసాద్ సుబ్రహ్మణ్యం ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు సుజాత. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ వార్డు సభ్యునిగా సేవలందించిన ఎంజి,రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా సేవలందించిన ఎంజి,రెడ్డి పదవీ కాలం , విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తించి గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంజి,రెడ్డి 567 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం గ్రామ చరిత్రలో ఒక విశేషంగా నిలిచింది. తన పదవీకాలంలో గ్రామాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేయడం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ ప్రముఖులు, ఆయన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. వార్డ్ మెంబర్ఎంజి,రెడ్డిని సర్పంచ్ నగేషం మహేష్ బాబు, ఫరీద్ బాబా, రఫీ ఉల్లా, పునీత్ రెడ్డి, శ్రీకాంత్,బాలాజీ యాదవ్ ప్రభు, ఎం ,జి ,రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శుక్రవారం 03 ఏప్రిల్ 2025

# సర్పంచుల పదవీకాలం ముగింపు: ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీకాళహస్తి మండల సర్పంచుల పదవీకాలం నేటితో ముగియనున్న నేపథ్యంలో,వారిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో 'సర్పంచుల అభినందన సభ' ను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో తనపై నమ్మకంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పంపిణీలో వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.గతంలో మనం చేసిన మంచిని చెప్పుకోలేక ఓడిపోయామని కానీ నేడు ప్రజలు మనం చేసిన మంచిని కోల్పోయినందుకు చాలా బాధపడుతున్నారు అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని ఎవరెవరు నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతున్నారో వాళ్ళందరికీ పేర్లు నేనే ప్రత్యక్షంగా ప్రతిరోజు రాసుకుంటున్నానని 2029లో జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత వాళ్ళు చేసిన తప్పులకు ప్రాయశ్చితం తప్పకుండా పడతారని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కాకుండా శ్రీకాళహస్తిలో మనం కూడా నవరత్నాల ప్రవేశపెట్టామని అందులో భాగంగా చనిపోయిన నిరుపేదలకు దహన సంస్కారాల నిమిత్తం ?10000 రూపాయలు కానీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అందజేశానని తెలిపారు. అలాగే నిరుపేద ముస్లిం పెళ్లి కుమార్తెకు మేనమామ సాంఘ్యం కింద బీరువా మంచము ఫ్రిడ్జ్ టీవీ మొదలైనవి అందజేశామన్నారు. అలాగే కరోనా కష్టకాలంలో ఇప్పుడున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరు శ్రీకాళహస్తిలో లేరని తాను ప్రాణాలను పణంగా పెట్టి నియోజకవర్గంలోని ప్రజలందరికీ నిత్యవసర సరుకులు కూరగాయలు శానిటైజర్లు మాస్కులు అందజేశానని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం నిరుపేద పెళ్లి కుమార్తెలకు బంగారు తాళిబొట్లు అందజేస్తున్నానని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలకు సేవ చేయడమే ప్రాధాన్యంగా తనకొచ్చిన ఎమ్మెల్యే అవకాశాన్ని ప్రజాసేవకే అంకితం చేశాను అన్నారు. ప్రజలందరీ ఆశీర్వాదాలతో 2029లో జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని నాడు సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి పొందిన మహిళలందరూ కూడా జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. అంతకుముందు, తమపై పూర్తి విశ్వాసంతో తమకు సర్పంచ్ పదవులను కట్టబెట్టి, గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి ని గజమాలతో సత్కరించి, పుష్పాభిషేకం నిర్వహించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమకు సర్పంచులుగా పనిచేసే అవకాశం కల్పించి, నిరంతరం అండగా నిలిచిన మధుసూదన్ రెడ్డి కి ఎప్పటికీ రుణపడి ఉంటామని సర్పంచులు ఉద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బర్రి సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి,రఘు నాయుడు,చెంచయ్య నాయుడు,నరసింహారెడ్డి,ఎంపీపీ సంపూర్ణమ్మ సర్పంచులు అక్కుర్తి మల్లం కృష్ణయ్య,అమ్మపాలెం జి.నీలమ్మ,బి.వెంకటాపురం బి.మౌనిక,బొక్కసంపాలెం కప్ప రేఖ,చెర్లోపల్లి ఎం.పుష్పాంజలి, చుక్కలనిదిగల్లు చుక్కల కిరణ్, ఎంపేడు ఎం.సుమతి,ఎర్రగుడిపాడు ఎం.శేఖర్,గంగాలపూడి అక్కుపల్లి శిరీష యాదవ్,గుంతకిందపల్లి కె.పెంచులమ్మ,ఇనగలూరు సి.నాగరాజు,కమ్మకొత్తూరు తొండు రజని,కోదండరామాపురం కోడ్లాచెరువు రామిరెడ్డి,కుంటిపూడి సురాజితదేవి,మద్దిలేడు నైనారు లక్ష్మి,మంగళాపురి నలుగురి భాగ్యశ్రీ,మేలచూరు ఉబ్బర సుజాత,ముచ్చివోలు నరసింహారెడ్డి,ఒబులయ్యపల్లి కాపిరెడ్డి పోలిరెడ్డి,పాతగుంట కిలారి శ్రీదేవి,పుల్లారెడ్డి కండ్రిగ బండి సుబ్బరత్న,రామలింగాపురం పి.భక్తకంతేశ్వర రెడ్డి,రామానుజపల్లి ఎ.జయమ్మ,రామాపురం వి.బాలసుబ్రమణ్యం,రెడ్డిపల్లి వెంపల్ల సురేంద్ర,సుబ్బనాయుడు కండ్రిగ తొన్నటి సుబ్బమ్మ,తొండమానాడు విజయ భాస్కర్ రెడ్డి,ఉడమలపాడు దాసరి మనోహర్,వాగవేడు వనమ్మ, వెడం రమణయ్య,వేలవేడు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దలకు కొమ్ముకాస్తున్నారు - రెండో రోజుకు రిలే దీక్షలు

ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు



పెద్దలకు, పెత్తందార్లకు రెవెన్యూ యంత్రాంగం కొమ్ముకాస్తోందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ ఆరోపించారు. తమకు, తమ భూములకు పెత్తందార్ల నుంచి రక్షణ కల్పించాలంటూ తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామానికి చెందిన గిరిజనులు కేవీపీఎస్, గిరిజన, ఎరుకల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. వీరికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ సంఘీభావం తెలిపారు. ఈశ్వరమ్మ మాట్లాడుతూ పూడిలోని ఎరుకుల తెగకు చెందిన కంపా గోపాల్, మరికొన్ని కుటుంబాలకు న్యాయం చేయాలని స్వయంగా ఎస్టీ కమిషన్ చెప్పినా ఎందుకు ఆలస్యం జరుగుతోందని ప్రశ్నించారు. పెద్దలకో న్యాయం.. పేదలకో న్యాయమా..? అంటూ నిలదీశారు. అక్కడి పెత్తందారులైన నరసింహులు నాయుడు మాధవ నాయుడు, రత్నయ్య నాయుడు గిరిజనులను ఇబ్బంది పెడుతూ, భూమిలోకి అడుగుపెట్టనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నా అడిగే నాథుడు లేకుండాపోయారని వాపోయారు. గత రెండు రోజులుగా సాక్షాత్తు ఆర్డీవో కార్యాలయం ఎదుటే నిరసన తెలుపుతున్నా శ్రీకాళహస్తి ఆర్డీవో కనీసం బాధితులను పరామర్శించిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయకుంటే ఆమరణ నిరాహార దీక్షకు సైతం పూనుకుంటామని హెచ్చరించారు. గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, కేవీపీఎస్ నాయకులు గంధం మణి, గురవయ్య, వేణు, బాధితులు పాల్గొన్నారు.



# స్విమ్స్ యాజమాన్యానికి తుది గడువు -- ఏప్రిల్ 5 నుంచి కార్మికుల పోరాటం ఉధృతం

## "హామీలు కాదు -- తక్షణశీ సమస్య పరిష్కారం కావాలి" : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి

ప్రజా భూమి ప్రతినిధి :తిరుపతి



స్విమ్స్ కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్రమైన స్థాయికి చేరుకున్నాయి. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగి, కార్యాలయాల ముందు ప్రదక్షిణలు చేసి, కరపత్రాలు పంచి, నిరసనలు తెలియజేసినా---యాజమాన్యం స్పందించకపోవడం కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహాన్ని రగిలిస్తోంది. కార్మికుల కష్టాన్ని వినియోగించుకుంటూ, వారి హక్కులను మాత్రం నిర్లక్ష్యం చేయడం యాజమాన్యం ద్వంద్వ వైఖరికి నిదర్శనం. స్విమ్స్ కార్మికులు చేస్తున్న పోరాటం నేటికి 35వ రోజుకు చేరుకున్నది. అధికారులు ఇచ్చిన మార్చి 31 గడువు పూర్తయినా, యాజమాన్యం పదేపదే మాట తప్పుతూ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోంది. "గడువు మీద గడువు అడిగి చివరికి మాట తప్పడం" ద్వారా కార్మికులను మోసం చేయడమే జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 5వ తేదీ నుంచి పోరాటాన్ని మరింత ఉధృతంగా తీసుకెళ్తామని నేడు స్విమ్స్ డైరెక్టర్‌ను కలిసి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే. వేణుగోపాల్, స్విమ్స్ యూనియన్ నేతలు వినతిపత్రం సమర్పిస్తూ స్పష్టం చేశారు. గతంలో 2025 జూన్‌లో జరిగిన నిరాహార దీక్షల సమయంలో ఉన్నతాధికారులు మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదు. మూడు నెలలు తొమ్మిది నెలలు అయినా పరిష్కారం కాని పరిస్థితి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. డిసెంబర్‌లో సమ్మె నోటీసు ఇచ్చినా, జనవరి నుంచే సమ్మెలోకి వెళ్లే అవకాశాన్ని కార్మికులు వదులుకుని మరోసారి సహనం చూపించారు. కానీ ఆ సహనాన్ని యాజమాన్యం బలహీనతగా భావించడం పరిస్థితులను మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నాలుగు సంవత్సరాలుగా కార్మికులను తిప్పలు పెట్టిస్తూ, హామీలు ఇచ్చి మాట తప్పడం యాజమాన్యం అలవాటుగా మారింది. రెండు రోజుల్లో పరిష్కరించగలిగే సమస్యలను కావాలనే లాగడం వెనుక ఉద్దేశం ఏమిటి? కార్మికుల సహనాన్ని పరీక్షించే ప్రయత్నం ఇక మానుకోవాలి" అని ఘాటుగా ప్రశ్నించారు. "35 రోజులుగా కార్మికులు శాంతియుతంగా పోరాటం చేస్తున్నప్పటికీ, దాన్ని బలహీనతగా భావిస్తే అది యాజమాన్యానికి పెద్ద పొరపాటు అవుతుంది. ఇకపై సహనం ముగిసింది. ఏప్రిల్ 5వ తేదీ నుంచి కార్మికులందరూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమంలో పాల్గొంటారు. ఇది సాధారణ నిరసన కాదు -- యాజమాన్యాన్ని కుదిపే స్థాయిలో ఉండే ఉద్యమం" అని హెచ్చరించారు. "ఈ పోరాటం ఇక్కడితో ఆగదు. అవసరమైతే మరింత ఉధృత రూపం దాల్చి ఆసుపత్రి వ్యవస్థనే కుదిపే దిశగా సాగుతుంది. ఇప్పటికైనా సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే, ఏప్రిల్ 5 తర్వాత జరిగే ప్రతి పరిణామానికి, నష్టాలకు పూర్తి బాధ్యత యాజమాన్యమే వహించాల్సి ఉంటుంది" అని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యత, పోరాట సంకల్పం ముందు ఎలాంటి అడ్డంకులైనా నిలవలేవని, హక్కులు సాధించేంతవరకు ఈ ఉద్యమం మరింత తీవ్రతతో ముందుకు సాగుతుంది అని సిఐటియు నాయకులు గట్టిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ యూనియన్ కార్యదర్శి జి. రవి, అధ్యక్షులు వి. సూరి, కోశాధికారి మారి ముత్తు, గోపి, మునికృష్ణ, మునేంద్ర, పి. వెంకటేష్, జనార్ధన్, రాజా, బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏపీఎం మునెయ్య కు రాష్ట్ర స్థాయి గౌరవం -- స్త్రీనిధి రుణాల్లో బి.ఎన్ కండ్రిగకు ఉత్తమ ప్రతిభ అవార్డు

ప్రజా భూమి ప్రతి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం 2025--2026 ఆర్థిక సంవత్సరంలో స్త్రీనిధి రుణాల మంజూరు రికవరీలో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డును సొంతం చేసుకుందిఈ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ బ్యాంక్ లింకేజీ డైరెక్టర్, హరి ప్రసాద్ చేతుల మీదుగా మండల ఏపీఎం మునెయ్య అందుకోవడం విశేషం.మండలంలో మహిళా సంఘాలకు సకాలంలో రుణాలు మంజూరు చేయడం, వాటి సక్రమ వినియోగం, సమయానికి రికవరీ జరగడం వంటి అంశాల్లో బి.ఎన్ కండ్రిగ మండలం రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని అధికారులు తెలిపారు. గ్రామ స్థాయి సిబ్బంది, మహిళా సంఘాల సమన్వయం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధికి స్త్రీనిధి పథకం ఎంతో తోడ్పడుతోందని అన్నారు. మండలంలోని మహిళలు స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందుతున్న దృశ్యం సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పారు. ఈ విజయానికి కారణమైన సిబ్బంది, సంఘ సభ్యులందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు బి.ఎన్ కండ్రిగ మండలానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.




# అమరావతి ఏకైక రాజధానిగా బిల్లు ఆమోదం

## - బి.ఎన్ కండ్రిగలో తెలుగుదేశం శ్రేణుల సంబరాలు

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని బి.ఎన్ కండ్రిగ మండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మావిళ్లపల్లి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అమరావతి రాష్ట్ర ప్రజల కల సాకారం అవుతున్న చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.ఈ నిర్ణయం వెనుక కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అమరావతి నిర్మాణం కోసం దాదాపు 30 వేల మంది రైతులు స్వచ్ఛందంగా సుమారు 34 వేల ఎకరాల భూమిని ఇచ్చి చరిత్ర సృష్టించారని, వారి త్యాగం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. "భూమి ఇచ్చిన రైతు -- భవిష్యత్తు ఇచ్చిన మహానుభావుడు" అని అభివర్ణిస్తూ రైతుల సేవలను గుర్తు చేసుకున్నారు.అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దడం, రైతుల గౌరవాన్ని కాపాడడం, రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడం తమ లక్ష్యమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు వందనాలు తెలుపుతూ, ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.



# డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం భూమి కేటాయింపుకు జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి: దొరవారి సత్రం



గురువారం దొరవారిసత్రం మండలంలోని మేళ్లపాక గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి అనువైన ప్రభుత్వ భూమిని పరిశీలించి, స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు. భూమి విస్తీర్ణం, గ్రామానికి దూరం, రహదారి సౌకర్యం తదితర అంశాలను పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో సూళ్లూరుపేట ఆర్‌డీఓ, దొరవారిసత్రం ఎంఆర్‌వో మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిప్రోలు సర్పంచ్ పరసా వెంకటరమణయ్య కు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి నాయుడు రూరల్



నాయుడుపేట మండలం గొట్టిప్రోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ పరసా వెంకటరమణయ్యను మాజీ మంత్రి డాక్టర్ పరసా రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పదవి కాలం ముగియడంతో గురువారం గొట్టిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి పరసా వెంకటరమణయ్య ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పరసా వెంకటరత్నం,గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాలయ్య,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచిగా పదవీ విరమణ చేసిన పరసా వెంకట రమణయ్యకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ పరసా వెంకటరమణయ్య సర్పంచిగా తన పదవీకాలంలో గ్రామపంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు.

# పాత పారిశ్రామిక క్లస్టర్ల పునరుద్ధరణపై స్పష్టత కోరిన ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి



పాత పారిశ్రామిక క్లస్టర్ల పునరుద్ధరణ గురించి లోక్‌సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని పలు వివరాలు కోరారు. బడ్జెట్ 2026--27లో ప్రకటించిన 200 లెగసీ ఇండస్ట్రియల్ క్లస్టర్ల పునరుద్ధరణకు ఎంపిక ప్రమాణాలు, కాలపట్టిక, వాటి జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచనున్నారా అని ప్రశ్నించారు. అలాగే ఇప్పటికే ఉన్న పథకాలతో సమన్వయం చేసుకుని అమలు చేస్తారా, క్లస్టర్ స్థాయిలో ఉపాధి, ఉత్పాదకత, ఎగుమతుల లక్ష్యాలు నిర్ణయించారా, మూడవ పక్షం ద్వారా అంచనా వేసే విధానం ఉందా అనే అంశాలను కూడా లేవనెత్తారు. ఈ ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సమాధనం ఇచ్చారు. బడ్జెట్ 2026-27లో ప్రకటించిన 200 పాత పారిశ్రామిక క్లస్టర్ల పునరుద్ధరణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరిస్తూ పాత పారిశ్రామిక క్లస్టర్ల మౌలిక సదుపాయాలు, సాంకేతిక పెంపొందించడం ద్వారా వాటి వ్యయ భారం తగ్గించడం, పోటీతత్వాన్ని సామర్థ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఈ క్లస్టర్లను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఐసీడీసీ), పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ), వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖల సమన్వయంతో అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.

# రాములవారిగుడి స్థలాన్ని కాపాడండి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయితీ అన్నాసంపల్లిగుడి స్థలాన్ని కాపాడండి. రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయితీ అన్నాస్వామి పల్లె హరిజనవాడలో రాముల వారి గుడి నిర్మాణం ఎన్నో సంవత్సరాల క్రితం స్థలాన్ని కేటాయించారు. అప్పటినుంచి గ్రామస్తుల రక్షణలో భూమి ఉంది శ్రీ రామనవమి సందర్భంగా ఆ భూమిలో ఆలయ నిర్మాణం చేయాలని గ్రామస్తులు ప్రయత్నించగా గ్రామంలోని ఒక వ్యక్తి ఆ భూమి తన పేరుతో ఉందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. హవాక్ అయిన గ్రామస్తులు విచారించగా 2023లో అప్పటి అధికారులను తప్పు దోవ పట్టించి దొంగ పత్రాలను సృష్టించి గ్రామంలోని ఒకరి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో భాగంగా గురువారం హరిజనవాడ ప్రజలు రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డినీ కలసి రాములు వారి గుడి స్థలాన్ని కాపాడాలని పత్రం అందజేశారు. పరిశీలించి న్యాయం చేస్తానని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.స్వామి పల్లె హరిజనవాడలో రాముల వారి గుడి నిర్మాణం ఎన్నో సంవత్సరాల క్రితం స్థలాన్ని కేటాయించారు. అప్పటినుంచి గ్రామస్తుల రక్షణలో భూమి ఉంది శ్రీ రామనవమి సందర్భంగా ఆ భూమిలో ఆలయ నిర్మాణం చేయాలని గ్రామస్తులు ప్రయత్నించగా గ్రామంలోని ఒక వ్యక్తి ఆ భూమి తన పేరుతో ఉందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. హవాక్ అయిన గ్రామస్తులు విచారించగా 2023లో అప్పటి అధికారులను తప్పు దోవ పట్టించి దొంగ పత్రాలను సృష్టించి గ్రామంలోని ఒకరి పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అందులో భాగంగా గురువారం హరిజనవాడ ప్రజలు రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డినీ కలసి రాములు వారి గుడి స్థలాన్ని కాపాడాలని పత్రం అందజేశారు. పరిశీలించి న్యాయం చేస్తానని తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ముగ్గురు బాధితులకు గురువారం ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. నారాయణవనం మేజర్ పంచాయతీ ఎగువ పద్మశాలి వీధికి చెందిన బి ముని శ్రీనివాసులకు 18 వేల రూపాయలు, కీలగ రంకు చెందిన కె శరవణ కు 30 వేల రూపాయలు, అరణ్యం కండ్రిగ కు చెందిన ఎస్ లక్ష్మయ్యకు 40 వేల 350 రూపాయల విలువైన చెక్కులను ముగ్గురికి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

- ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలను చేరవేయడమే తమ లక్ష్యం
- చేనేత, మరమగ్గ కార్మికుల అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

చేనేత, మరమగ్గ కార్మికులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన నారాయణవనంలో చేనేత,మరమగ్గ కార్మికులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్రంలోకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడికి ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గ కార్మికులకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందజేస్తున్నట్లు తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో ఏడు మండలాలలో ఉన్న అర్హులైన కార్మికులకు ఈ పథకం ద్వారా సుమారు రూ. 1 కోటి 50 లక్షలు రూపాయల లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎవరైనా అర్హుల జాబితాలో తప్పి పోయి ఉంటే వారిని గుర్తించి న్యాయం చేయాలని చేనేత, జౌళిశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ నెడ్ క్యాబ్ చైర్మన్ ఆర్డిఏకాంబరం, సర్పంచ్ కేజీ శారదమ్మ గణేషన్ తనయుడు లక్ష్మణ్, ఎంపీడీవో అరుణ, విద్యుత్ శాఖ ఏఇ ప్రకాష్ బాబు, టిడిపి నాయకులు టి సుబ్రహ్మణ్యం, అచ్చుకట్ల హరి, బిఎం నరేష్, మునయ్య ముని బాబు శ్రీనివాసులు కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేత మరమగ్గ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు ఆర్ఓబీ పనులు తక్షణం పూర్తి చేయాలి : ఎంపీ గురుమూర్తి

## -కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నకి ఎంపీ వినతి, సానుకూల స్పందన



ప్రజా భూమి ప్రతినిధి: గూడూరు

గూడూరు పట్టణంలో దీర్ఘకాలంగా నిలిచిపోయిన రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం డిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్నకి విజ్ఞప్తి చేశారు. 2008లో 99-ఏ, 99-బీ లెవల్ క్రాసింగుల స్థానంలో ఈ ఆర్ఓబీకి అనుమతి ఇచ్చినప్పటికీ, ఇప్పటికీ పనులు పూర్తికాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రికి వివరించారు. అలాగే ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు ఇది ఓ మార్గంగా చూపినట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గూడూరు ముఖ్య రైల్వే జంక్షన్‌గా ఉండటంతో రైళ్ల రాకపోకలు ఎక్కువగా ఉంటాయని, ఆర్ఓబీ పూర్తికాకపోవడంతో తరచుగా లెవెల్ క్రాసింగు గేట్లు మూసివేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీని వలన భారీ ట్రాఫిక్ సమస్యలు, ఆలస్యాలు ఏర్పడటమే కాకుండా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాల వంటి అత్యవసర సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయనకి వివరించారు. అలాగే పారిశ్రామిక రవాణా, ఆర్థిక కార్యకలాపాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని చెప్పారు. ప్రధానమంత్రి గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ పరిధిలో సమగ్ర రవాణా సదుపాయాలు, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఉండగా, గూడూరు ఆర్ఓబీ పూర్తి కావడం ఎంతో కీలకమని గురుమూర్తి తెలిపారు. ప్రస్తుతం నిలిచిపోయిన ఈ ప్రాజెక్ట్ చివరలో కనెక్టివిటీ లోపంగా మారిందని, దీన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు భద్రత, ఆర్థిక అభివృద్ధికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గూడూరు రైల్వే స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ తెలిపారు. అలాగే వెంకటగిరి, నాయుడుపేట రైల్వే స్టేషన్లలో పలు ముఖ్య రైళ్లకు స్టాపింగ్‌లు కల్పించాలని గతంలో చేసిన వినతిని మరోసారి గుర్తు చేసినట్లు చెప్పారు. అందువల్ల గూడూరు ఆర్ఓబీ పనులను ప్రాధాన్యతగా తీసుకుని కేంద్ర రైల్వే శాఖ, సంబంధిత సంస్థల సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సోమన్నను ఎంపీ గురుమూర్తి కోరగా ఆయన సానుకూలంగా స్పందించి డి.ఆర్.ఎం తో చరవాణి ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నట్లు ఎంపీ తెలిపారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.

# మానసిక గందరగోళంలో జగన్ రెడ్డి

-తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి నియోజకవర్గం

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

తన పరిపాలనాకాలంలో ఆంధ్రుల కలల ప్రజా రాజధాని అమరావతిని అణచివేయడానికి జేసీబీలతో విధ్వంసం సృష్టించి, బలప్రయోగంతో రైతుల గొంతు నొక్కినప్పటికీ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని చూసి ఓర్చుకోలేని జగన్ రెడ్డి మానసిక గందరగోళంలో ఉన్నాడని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయించి దానికి చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభ మరియు రాజ్యసభలో ఆమోదం పొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని స్థానిక పూసల వీధి కూడలిలో భారత సంవిధాన చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డున, ఉత్తర దక్షిణ ప్రాంతాలకు సమాన దూరంలో 3 వేల ఏళ్ల నాగరికతకు నిదర్శనంగా నిలిచిన అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసుకున్నప్పుడు, అమరావతి రాజధాని నగర నిర్మాణానికి 29 గ్రామాల రైతులు 33 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకు రావడం చారిత్రాత్మక ఘట్టం అని, ఇందులో రైతులకు ఆ భరోసా ఇచ్చిన శక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు దని కొనియాడారు. పూటకో మాటతో, రోజుకో బాటతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి నరకం చూపిస్తున్న జగన్ రెడ్డి, 2014 లో అమరావతి కి జై కొట్టి, 2019 లో మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి తన తుగ్లక్ మనస్తత్వంతో అమరావతికి భూములు ఇచ్చిన రైతులకు వేదన మిగిల్చాడని ఆరోపించారు. ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు తాము మద్దతు ఇవ్వడం లేదంటూ నిన్నటి రోజు లోక్‌సభలో వైసీపీ ఎంపీలు వాకవుట్ చేయడం ద్వారాహోదేశ ప్రజలందరి ముందు జగన్ రెడ్డికి అమరావతి పై ఉన్న



ద్వేషాన్ని వెళ్ళగక్కాడని గుర్తు చేశారు. అసలు అమరావతి పై జగన్ కు ఎందుకింత కక్ష ? అని యావద్భారత దేశానికి ప్రశ్న ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా. జి. దశరథాచారి,గాలి చలపతి నాయుడు, మిన్నల్ రవి,రెడ్డివారి గురవారెడ్డి, డి.వి.నారాయణ, డా. యం. ఉమేష్ రావు,యం. సుబ్బయ్య, వజ్రం కిషోర్,బీమాల భాస్కర్,షేక్ మహబూబ్ బాషా,కోట చంద్రశేఖర్,మహేష్ రెడ్డి,మణి,గంగనపల్లి రమేష్,గాజుల భగత్, ఆనంద్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి,చంద్రబాబు,సులేమాన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిపై 'జగన్' నాటకాలకు తెర - పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రుల ఆత్మగౌరవ విజయం!

## కూటమి ప్రభుత్వ పట్టుదలతోనే అమరావతికి చట్టబద్ధత: ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఉభయ సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడం ఐదు కోట్ల ఆంధ్రుల చారిత్రక విజయం అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వేంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో మూడు రాజధానులంటూ రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన జగన్ రెడ్డి, ఇప్పుడు మాట మార్చి అమరావతిపై కొత్త నాటకాలు ఆడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాజధాని విషయంలో ఆయనకు ఎప్పుడూ ఒక స్పష్టత లేదని, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలు, పార్లమెంట్ మరియు రాజ్యసభ సభ్యులు అందరూ ఏకతాటిపైకి వచ్చి అమరావతికి మద్దతు తెలుపుతుంటే, జగన్ మరియు ఆయన పార్టీ సభ్యులు మాత్రం రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే అటాకింగ్ మోడ్‌లో విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, పట్టుదల వల్లే అతి తక్కువ కాలంలో అమరావతికి ఈ చారిత్రక గుర్తింపు లభించిందని కొనియాడారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల ఐదేళ్ల సుదీర్ఘ పోరాటానికి, త్యాగానికి నేడు పార్లమెంట్ సాక్షిగా పూర్తిస్థాయిలో న్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. "అమరావతి అంటే ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవం. ఈ చట్టబద్ధత ద్వారా ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి మార్గం సుగమమైంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చారిత్రక నిర్ణయం తీసుకున్న భారత ప్రభుత్వానికి, ప్రధాని మోదీ కి ధన్యవాదాలు" అని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తన ప్రకటనలో తెలిపారు

# ఆటిజం అవగాహన దినోత్సవం -- పల్లమాల పాఠశాలలో ఎంఈఓ మునిసుబ్రమణ్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని పల్లమాలలొ గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యం లో నిర్వహించిన ఆటిజం అవగాహన దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఏ. మునిసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం ఒక అభివృద్ధి సంబంధిత పరిస్థితి అని దీనిపై సమాజంలో సరైన అవగాహన అవసరమని తెలిపారు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రేమ, సహనం, ప్రోత్సాహం అందిస్తే వారు కూడా సమాజంలో మంచి స్థానం సంపాదించగలరని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు ఆటిజంపై అవగాహన కల్పించే పోస్టర్లు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు ఆటిజం లక్షణాలు, గుర్తింపు, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆటిజం పై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు.

# స్టాంప్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఎంత క్రమబద్ధంగా ఉందో... డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ కూడా అంతే క్రమబద్ధంగా ఉండాలి : హైకోర్టు న్యాయవాది జక్కుల శ్రీరామమూర్తి.

ప్రజా భూమి ప్రతినిధి: సత్యవేడు



దేశంలో ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు, ఒప్పందాల ప్రక్రియలో "స్టాంప్ రిజిస్ట్రేషన్" కీలక భాగం. స్టాంప్ వెండర్ దగ్గర కొనుగోలు చేసే ప్రతి స్టాంప్ పేపర్ ప్రభుత్వ నియంత్రణలో ఉండటం వల్ల పారదర్శకత, నమ్మకం ఏర్పడుతుంది. అయితే అదే స్థాయిలో డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థలో నియంత్రణ లేకపోవడం అనేక సమస్యలకు దారితీస్తోంది. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో డాక్యుమెంట్ రైటర్లు ఎలాంటి అధికారిక గుర్తింపు లేకుండా పనిచేస్తున్నారు. వీరిలో కొందరికి సరైన చట్టపరమైన అవగాహన లేకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ సమయంలో పొరపాట్లు జరుగుతున్నాయి. ఈ పొరపాట్లు తరువాత పెద్ద వివాదాలకు, కోర్టు కేసులకు కారణమవుతున్నాయి. చివరికి నష్టపోయేది సాధారణ ప్రజలే. అందుకే స్టాంప్ వెండర్ల మాదిరిగానే డాక్యుమెంట్ రైటర్లను కూడా తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలి. ప్రభుత్వం వారి అర్హతలను పరీక్షించి, శిక్షణ ఇచ్చి, అధికారిక గుర్తింపు ఇవ్వాలి. ఇలా చేస్తే: డాక్యుమెంట్‌లలో తప్పులు తగ్గుతాయి. మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది .రిజిస్ట్రేషన్ వ్యవస్థ మరింత పారదర్శకంగా మారుతుంది. ఇకపోతే, రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ రైటర్లకు ఒక ప్రత్యేక ఐడి, లైసెన్స్ ఇవ్వడం ద్వారా బాధ్యతను కూడా నిర్ధారించవచ్చు. ఏదైనా తప్పిదం జరిగితే వారిపై చర్యలు తీసుకోవడం సులభం అవుతుంది. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ కాలంలో డాక్యుమెంట్ వ్యవస్థను కూడా ఆధునీకరించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి పద్ధతులతో పాటు డాక్యుమెంట్ రైటర్లను నియంత్రణలోకి తేవడం అత్యవసరం. మొత్తానికి, స్టాంప్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఎంత క్రమబద్ధంగా ఉందో, డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థ కూడా అంతే క్రమబద్ధంగా ఉండాలి. అప్పుడే లోపాలకు తావు లేకుండా, ప్రజలకు న్యాయం జరిగే విధంగా వ్యవస్థ ముందుకు సాగుతుంది.

# రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



మండలంలోని 108 మంది రైతులకు గురువారం ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం రాజముద్ర పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. కే వి బి పురం, శ్రీనివాసపురం పంచాయతీలకు సంబంధించి రైతులకు ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద



ఏర్పాటుచేసిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం ప్రారంభించారు. ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండి పనులు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వెలుగు కార్యాలయం సిబ్బంది సరిగా పనిచేయడం లేదని తెలిపారు. శ్రీనిధి, ఉన్నతి పథకాలను నిర్వర్తించడంలో వెనకంజలో ఉన్నారని తెలిపారు. విజయ్ కుమార్ నాయుడు, చంగా రెడ్డి, సుబ్రహ్మణ్యం రమేష్ ప్రవీణ్ కుమార్ అయ్యప్ప సర్పంచులు నేతలు తో పాటు తహసిల్దార్ తనుజ, ఎంఈఓ రవికుమార్ లు పాల్గొన్నారు.

# కల్లిపేడు సర్పంచ్ కుంపటి రత్నమ్మ,ఉప సర్పంచ్ వరలక్ష్మి లకు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట రూరల్



నాయుడుపేట మండలం తల్లిపేడు గ్రామపంచాయతీ సర్పంచ్ కుంపటి రత్నమ్మ, ఉపసర్పంచ్ ఒప్పాల వరలక్ష్మి, లతోపాటు వార్డు మెంబర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గురువారం కల్లిపేడు పంచాయతీ కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన తల్లిపేడు సర్పంచ్ కుంపటి రత్తమ్మ, ఉప సర్పంచ్ ఒప్పాల వరలక్ష్మి ల తోపాటు వార్డు మెంబర్లకు వైసిపి మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ చేసిన సర్పంచి కుంపటి రత్నమ్మ పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు,విఆర్ఓ మురళి, వైసిపి నాయకులు హరినాథ్,తిరుపాల్,సుంకర పవన్,బి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి రుణం

## తీర్చుకుంటా : ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 సంవత్సరాలలో చంద్రగిరి మండలంలో ఎన్నడూ చూడని, ఎరుగని అభివృద్ధిని చేపడుతున్నామనీ ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. అందులో భాగంగానే చంద్రగిరి పట్టణం రాములవారిగుడి వీధిలోని విద్యుత్ శాఖ కార్యాలయం ప్రాంగణంలో విద్యుత్ శాఖ కార్యాలయం కు భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. విద్యుత్ శాఖ కార్యాలయానికి వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే కి పూర్ణకుంభ స్వాగతం పలికిన విద్యుత్ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు. సుమారు 1కోటి 15 లక్షల రూపాయలతో విద్యుత్ శాఖ కార్యాలయంకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి విద్యుత్, ఇతర శాఖల అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూజలు నిర్వహించిన బలిజ నేతలు....!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజ సంఘం నాయకులు,పసుపులేటిపల్లి గ్రామానికి చెందిన చంగల్రాయులు,కృష్ణమూర్తి రాయలు,నాగరాజు రాయలు సహకారంతో బలిజ సంఘం కుటుంబ సభ్యులు కలిసి శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికిపూలమాలవేసి,ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాకాల బలిజ సంఘం నాయకులు తలారి బాలశంకర్ మాట్లాడుతూ పాకాలలో ఉన్న శ్రీకృష్ణదేవరాయ విగ్రహానికి ప్రతి పౌర్ణమి రోజున పూజలు నిర్వహిస్తామని చెప్పారు. విజయనగర సామ్రాజ్య వైభవాన్ని చాటిచెప్పిన గొప్ప చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని చెప్పారు. కృష్ణదేవరాయల పాలనలో కళలు,సాహిత్యాలు మరియు సాంస్కృతిక రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఇరుగు నాగరాజ,అమాస ప్రభాకర్,టి.ఆర్.సి సురేంద్ర బాబు,రమణ,చంద్రశేఖర్,బలిజ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రరాష్ట్ర రాజధాని అమరావతిని చట్టబద్ధత, చేయడంతో తెలుగుదేశం నాయకుల కోలాహలం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమరావతిని రాష్ట్ర రాజధానిగా చట్టబద్ధత కల్పించడంతో రేణిగుంట పట్టణంలో గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు. రేణిగుంట బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం కార్యకర్తలు బాలాసంచ పేల్చి, రాష్ట్ర ముఖ్యమంత్రి ,ప్రధానమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అమరావతి రాజధాని చరిత్రలో నిలిచిపోతుందనీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని చరిత్రలో నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా సీట్లుపంపిణీచేశారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ముని చంద్రారెడ్డి , సుబ్రహ్మణ్యం రెడ్డి, చిన్నారెడ్డి, మునుస్వామి నాయుడు, మహబూబ్ బాషా, పుష్ప నాదం, నవాబ్ , ,దేవుళ్ళ రమణ , సుబ్రహ్మణ్యం, భాస్కర్ రెడ్డి , విద్యాసాగర్,నాదముని రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీలో ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు కచ్చితంగా ఉంటుంది

## సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం





సర్పంచుల పదవీకాలం నేటి (గురువారం) తో ముగిసినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో 29 మంది సర్పంచ్ లాగా కొనసాగిన నేతలందరికీ తగిన గుర్తింపు కచ్చితంగా ఉంటుందని సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నూక తోటి రాజేష్, మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్యలు తెలిపారు. సర్పంచుల పదవీకాలం 2026 ఏప్రిల్ రెండవ తేదీతో ముగియడంతో మండలంలోని 29 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సర్పంచులకు మండల కన్వీనర్ కృష్ణయ్య పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నూక తోటి రాజేష్ హాజరయ్యారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో సర్పంచులుగా పంచాయతీల్లో విధులు నిర్వహించిన మమ్ములను పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వాలని సమావేశంలో తెలపడంతో రాజేష్ కృష్ణయ్యలు స్పందించి ఎల్లవేళలా పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. త్వరలో స్థానిక సంస్థలు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికలపై దృష్టి పెట్టాలని నూక తోటి రాజేష్ తెలిపారు. ఉమ్మడి పార్టీ తో ప్రజలు విసిగిపోయి ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో వైయస్సార్సీపి ప్రభుత్వం కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్లను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మి, నందకుమార్ జడ్పిటిసి మూర్తి మునెమ్మ, చిత్తూరు జిల్లా పార్టీ కార్యదర్శి లాల్బాబ్ యాదవ్, జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు మాధవి రెడ్డి వైస్ ఎంపీపీ దేరాల శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు గిరిబాబు, పార్టీ నేత తాటిపర్తి దశరథరామిరెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు హరిబాబు, పర్వతాల బాలసుబ్రమణ్యం హరి నాథ్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి శాశ్వత రాజధానిగా చట్టబద్ధత -- ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారం.

## అమరావతి రాజధాని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరు.

### -ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హర్షం వ్యక్తం

ప్రజాభూమి, పుట్లూరు.

ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చారిత్రాత్మక నిర్ణయమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఘనంగా హర్షం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ప్రారంభమైన ఈ దివ్య ముహూర్తం ఐదు కోట్ల ఆంధ్రుల గుండెల్లో కొత్త ఆశ రేపిందని ఆమె అన్నారు. అమరావతి పై ఇప్పుడు చట్ట ముద్ర పడింది ఇక ఆ రాజధానిని నుంచి ఒక్క ఇటుక కూడా ఎవరూ కదిలించలేరు. ప్రజల త్యాగంతో నిర్మించిన ఈ రాజధానికి ఎవరైనా నష్టం చేయాలని చూస్తే ప్రజలే సమాధానం చెప్తారు" అని స్పష్టం చేశారు. ఇంతకాలం అమరావతి రైతులను మభ్యపెట్టి, రాజధానిపై అప్రజాస్వామిక ప్రయోగాలు చేసిన మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం కలలో కూడా జరగదు. ప్రజలు ఇచ్చిన తీర్పు స్పష్టం --- అభివృద్ధి రాజధాని అమరావతి తప్ప మరొకటి కాదు అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. అలాగే అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడానికి పోరాడిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పాలనాపరమైన అంకితభావాన్ని ఆమె ప్రశంసించారు. అమరావతి చట్టబద్ధత కోసం నిరంతరం శ్రమించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విభజన బాధల నుండి ముందుకు వచ్చిన నవ్యాంధ్రకి అమరావతి అజరామరమైన గుర్తు... ఇది కేవలం నగరం కాదు, ఆంధ్రుల ఆత్మగౌరవం" అని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం స్పష్టమైంది. అమరావతి నుంచి ప్రపంచం వైపు అడుగులు వేయడానికి సమయం వచ్చేసింది. ప్రజల స్ఫూర్తితో, రైతుల త్యాగంతో నిర్మితమవుతున్న ఈ రాజధాని శాశ్వతంగా నిలుస్తుంది" అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.



# సొంత నిధులతో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో టిడిపి జెండాలు

## టిడిపి జెండాలు చలివేంద్రాన్ని తొలగించండి

## ఎస్సై కి వినతి పత్రం ఇచ్చిన వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న బస్సు షెల్టర్ వద్దగత 18సంవత్సరాల నుండి ప్రయాణీకులకోసం చలువ పందిరి , చలివేంద్రం ఏర్పాటు చేయటం జరుగు తుంది మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షు డు పార్నపల్లి కిషోర్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కోళ్ల భాస్కర్, రాజశేఖర్ రెడ్డి లు గురువా రం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిమోతికి కంప్లైంట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూఈ సంవత్సరం కూడా యధావిధిగా ఏర్పాటు చేద్దామని నా సొంత ఖర్చుతో ఒక లక్ష రూపాయల తో బస్ షెల్టర్ ఏర్పాటు చేయటం జరిగింది దానికి వైయస్సార్సీపి రంగులు కూడా వేయటం జరిగింది అని తెలిపారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పట్టణంలోకి వచ్చిన వెంటనే చలివేంద్రం ప్రారంభించాలని అనుకున్నాము అన్నారు. కాని టీడీపీ నాయకులు హంగామా చేసి 4 క్యాన్లు పెట్టి టీడీపీ బ్యానర్లు కట్టి , నేను వేసిన పందిరి కింద చలివేంద్రం పెట్టటం జరిగింది ఆయనకు తెలిపారు.ప్రయాణికులు ఎండకు ఇబ్బంది పడకుండా , చల్లటి మంచి నీరు అందించాలనే ఉద్దేశం తో ప్రభుత్వం ఉన్నా లేకపోయినా, ఎన్నో సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేస్తున్నాను అని తెలిపారు. ఎక్కడ వైసీపీ కి మంచిపేరు వస్తుందో అని నిన్నటి రోజు టీడీపీ వారు చేసిన పని సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశమే ఉంటే సొంత నిధులతో ఎక్కడైనా చలివేంద్రాలు పెట్టచ్చు కదా అన్నారు. చిత్త శుద్ధి లేని పనులు చేసి ప్రజలలో టిడిపి నాయకులు నవ్వుల పాలు కావటం వారికి అలవాటే అన్నారు . మా తండ్రి కీర్తిశేషులు వల్లెపు నాగప్ప పేరిట ప్రజల సౌకర్యం కోసం బస్ షెల్టర్ నిర్మించాలని మునిసిపల్ కౌన్సిల్ లో కూడా తీర్మానం కూడా చేయటం జరిగింది అన్నారు.తీర్మానం నంబర్ 437 అని తెలిపా రు.చేతనైతే ప్రజలకు మంచి పనులు చేయండి సొంత నిధులతో చలివేంద్రాలు పెట్టండి అని తెలిపారు. పేదప్రజలకు కడుపు నింపే రేషన్ బియ్యం సక్రమంగా అందేలా చర్యలు తీసుకోండి అన్నారు. ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయండి అని హితవు పలికారు.

# గ్రామ సచివాలయ సేవలు పారదర్శకంగా, వేగంగా అందాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి



అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం నందిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు విధానం, ప్రజల వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామ సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. హాజరు వ్యవస్థ కచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత పెరుగుతాయన్నారు. సచివాలయ సేవలు ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులను, అలాగే జిల్లా కేంద్రం నుండి పంపబడే వినతులు, వివిధ శాఖల సూచనలను పెండింగ్లో ఉంచకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామస్థుల సమస్యలను ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను కూడా పరిశీలించిన కలెక్టర్, అన్ని రికార్డులను సక్రమంగా నవీకరించి నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా నమోదు చేయడం ద్వారా భూ వివాదాలు తగ్గి ప్రజలకు సులభంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు. సచివాలయంలో అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు ధనుంజయులు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా అమరావతి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



భారత ప్రధాని మోడీ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షను నెరవేర్చేందుకు దేశం మొత్తం అమరావతి వైపు నిలబడింది. ఒక్కడు తప్ప.ఆ ఒక్కరు మావిగన్ మావయ్య. రాష్ట్ర భవిష్యత్తు కోసం, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం.యావత్ భారతదేశం ఈ రోజు మన ప్రజా రాజధాని అమరావతికి బాసటగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ మద్దతుతో మన అమరావతి ఇప్పుడు జాతీయ స్థాయిలో సగర్వంగా తలెత్తుకుంది. ఇది నవ్యాంధ్ర సాధించిన చారిత్రాత్మక విజయం ఐదు కోట్ల ప్రజల కలల రాజధానిని గౌరవించి, మనకు వెన్నంటి నిలిచిన కూటమి ప్రభుత్వానికి,ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొవ్వొత్తులు వెలుగిస్తూ, స్వీట్లు, టపాసులు పేలుస్తూ హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బీజేపీ మండల అధ్యక్షులు బాబు, విజయ్ కుమార్,రాజారెడ్డి,మాధవరెడ్డి,జయ చంద్ర, కేవీబీపురం బాలు తిరుపాల్,సందీప్,చెంగయ్య,విజయ్ పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ కు ఏకైక శాశ్వత రాజధాని అమరావతే

## అమరావతికి చట్టబద్ధతపై రామచంద్రపురంలో భారీ క్యాండిల్ ర్యాలీ.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక శాశ్వత రాజధాని అమరావతేనని పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం హర్షనీయమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. గురువారం పార్లమెంటులోని ఉభయ సభలలో ఆంధ్రప్రదేశ్కు అమరావతిని ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించడం పట్ల ఆర్సీపురం ప్రధాన కూడలి వద్ద టిడిపి నాయకులు భారీ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా 2014 సంవత్సరంలో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అనంతరం వైసిపి ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిని చిన్న భిన్నం చేసి మూడు రాజధానులు పేరుతో మూడుముక్కలాటలు ఆడారని విమర్శించారు. అమరావతి రైతులు 1631 ఆందోళన చేసి, న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్రలు చేసి అమరావతి రాజధాని సాధన కోసం చేసిన పోరాటాలు అమోఘమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా చట్టపతులు చేసేంతవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేశారని తెలిపారు. మన రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్...... మన రాష్ట్ర శాశ్వత ఏకైక రాజధాని అమరావతి అని నినాదాలు చేశారు. కేంద్రంలోని ప్రభుత్వం పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా, వివిధ పార్టీల పార్లమెంటు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ చౌదరి, ఈ. ఉమాపతి నాయుడు, సి.వెంకట ప్రసాద్ కే నరసింహారెడ్డి, ఢిల్లీనాథరెడ్డి, లెక్కల మహేష్, సి రవికుమార్, సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, బాధూరు కోటేశ్వర్ రెడ్డి, గిరి నాయుడు, కే గిరిధర్ రెడ్డి, ముని రామిరెడ్డి, జవహర్ రాయల్, వెంకటేష్ నాయుడు, కే చంద్రశేఖర్ రెడ్డి, మాదాసు మాధవయ్య, హరి ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మదనపల్లి బీటీ కాలేజీ గ్రౌండ్లో... క్రీడా మైదానం ఏర్పాటుకు సాంకేతిక అనుమతుల నిమిత్తం త్వరితగతిన ప్రతిపాదనలు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి



మదనపల్లి జిల్లా కేంద్రం బిటి కాలేజ్ గ్రౌండ్ లో.. శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందేలా 4.91 ఎకరాలలో ఏర్పాటు చేయనున్నక్రీడా మైదానం ఏర్పాటుకు సాంకేతిక అనుమతుల నిమిత్తం వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం స్థానిక బీటి కాలేజీ గ్రౌండ్ నందు .. ప్రభుత్వం ద్వారా పరిపాలన అనుమతి లభించిన క్రీడలు మరియు ఫిట్నెస్ సౌకర్యాల కోసం క్రీడా మైదానం నిర్మాణ ప్రతిపాదనపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా క్రీడా మైదానం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదిత మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. కరాటే, మహిళలకు ఓపెన్ జిమ్ తదితరాలు ఏర్పాటు చేయడానికి అనువైన స్థలాలు గుర్తింపు, వీటితోపాటు మౌలిక వసతులైన త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, పురుషులకు స్త్రీలకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు తదితరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించి అవసరమైన సలహాలు సూచనలు జారీ చేశారు. మైదానంలో ఉన్న చెట్లను తొలగించకుండా అన్ని వసతులతో క్రీడాకారులకు సౌకర్యవంతంగా ఉండేలా పక్కాగా ప్రతిపాదనలు రూపొందించి సాంకేతిక అనుమతుల నిమిత్తం ప్రభుత్వానికి సమర్పించేలా వెంటనే నూతన ప్రతిపాదనలను సమర్పించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం




అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం నారాయణవనం పంచాయితీ కార్యాలయ ఆవరణలో చేనేత, మరమగ్గ కార్మికులు ఏర్పాటుచేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలు, కులాలకు చెందిన ప్రజలందరినీ గుర్తిస్తూ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయం అన్నారు.గ్రామాలలో గొడవలకు తావు లేకుండా కలిసికట్టుగా అభివృద్ధి పనుల్లో భాగస్వామి కావాలని కోరారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి నియోజవర్గ స్థాయిలో పాటు మండలంలోని అన్ని పంచాయతీలలో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సత్యవేడు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలలో నాన్న ఎమ్మెల్యే ఆదిమూలం తో పాటు నేను ముందుంటానని అన్నారు. ప్రజాసేవ చేయడమే తమ కుటుంబ లక్ష్యం అని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవడమే తమ కర్తవ్యం అని సభాముఖంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర యువకుడికి సీఎం అభినందనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంకు చెందిన యువకుడు బోయ మంజునాథ్ మహిళల భద్రతపై అవగాహన కల్పించాలనేల క్ష్యంతో చేపట్టిన సైకిల్ యాత్ర విజయవం తంగా ముగిసింది. హిందూపురం నుంచి ప్రారంభించిన ఆయన యాత్ర 14 రో జుల్లో 726 కిలోమీటర్లు పూర్తి చేసి అమరావతి చేరుకుంది. ఈ సందర్భంగా మంజునాథ్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ను కలిసి తన యాత్ర విశేషాలను వివరించారు. మహిళలపై జరుగుతున్న వేధింపులు, ముఖ్యంగా మైనర్ బాలికలపై లైంగిక దాడులను అరికట్టేందుకు అమల్లో ఉన్న ఫోక్సో చట్టంపై మరింత అవగాహన కల్పించాలని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. మహిళల భద్రత కోసం చైతన్య యాత్ర చేపట్టిన మంజునాథ్ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఆయన సంకల్పాన్ని కొనియాడుతూ మంజునాథ్ కోరిక మేరకు స్వయంగా సైకిల్ తొక్కి ప్రోత్సహించారు. ఈ సంఘటన అక్కడ ఉన్న వారిని అకట్టుకుంది. అదే విధంగా మంజునాథ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలవగా సైకిల్ యాత్ర నిర్వహించడం పట్ల అభినందించారు.

# శ్రీ చైతన్య హైస్కూల్ లో ఘనంగా నిర్వహించిన వార్షిక క్రీడా మహోత్సవం

## - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో వార్షిక క్రీడా మహోత్సవం సంద ర్భంగా వివిధ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి. చక్రపాణి రెడ్డి హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందడానికి క్రీడలు దోహదపడతాయని తెలిపారు. అనంతరం పాఠశాల డైరెక్టర్లు బి. చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి లు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలలో అథ్లెటిక్స్, కబడ్డీ, కోకో, వాలీబాల్, రన్నింగ్ రేసులు వంటి అనేక విభాగాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. 1వ, 2వ, 3వ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికేట్లు బహుమమతులుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రోడ్డు పనులకు శంకుస్థాపన

## - టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మండల పరిధిలోని వీరన్నగట్టుపల్లె - ఇడుపులపాయ ప్రధాన రహదారి నుండి పంట పొలాలకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులకు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. రైతులకు సాగు పనుల్లో రవాణా సౌకర్యం మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన ఈ రోడ్డు మార్గ పనులను ఆయన శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పొలాలకు వెళ్లే దారులను అభివృద్ధి చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, పోతిరెడ్డి చలపతి, పిపి చంద్రాయుడు, డక్కా రమేష్, ఫయాజ్, డక్కాశీను, రెడ్డెయ్య, శివ కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అంశంలో జగన్మోహనరెడ్డిది ఉలిపికట్ట వైఖరి



**ఆత్మ విమర్శ చేసుకోకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య లక్షణం కాదు**

**పవన్ కళ్యాణ్ దూరదృష్టితో రాష్ట్రంలో ఎన్.డీ.ఏ కూటమి ఏర్పాటుతోనే కేంద్రంలోని ఎన్.డీ.ఏ ప్రభుత్వం అమరావతికి ఆమోదం పలికింది**

**కోడూరులో రూ.2.3 కోట్లతో 13.2 కిలోమీటర్ల ఏర్పాటు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

ప్రజాభూమి ప్రతినిధి, కోడూరు:

ఊరంతా ఒక దారి ఉలిపికట్టది ఒకదారి అన్న చందాన వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ వైఖరి ఉందని అవని గడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం కోడూరులో ఆర్.డీ.ఎస్.ఎస్ పథకం నిధులు రూ.2.3 కోట్లతో వాడపాలెం నుంచి కోడూరు, విశ్వనాధపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లను కలిపేందుకు 13.2 కిలోమీటర్ల మేరకు 600 విద్యుత్ స్థంభాలతో నూతన 33కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతిని రాజధానిగా చట్టబద్ధం చేయడం తెలుగుజాతి చరిత్రలో మహోన్నత ఘట్టంగా నిలుస్తోందని, ఈ ఘట్టంలో పాలుపంచుకొని దుస్థితి వైసీపీ పార్టీది అన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు అమరావతికి అండగా నిలిస్తే, దానిని వ్యతిరేకించిన వైసీపీ నాయకులు చరిత్ర హీనులుగా నిలిచారన్నారు. ఎన్నికలలో ఏకైక రాజధానిగా అమరావతిని కూటమి పార్టీలు ప్రకటిస్తే, ప్రజలు అపూర్వ విజయం అందించి, వైసీపీ మూడు రాజధానుల విధానాన్ని ముక్తకంఠంతో తిరస్కరించినప్పటికీ జగన్మోహన్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య లక్షణం కాదన్నారు. కూటమిలోకి బిజెపిని తీసుకురావడానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి, ఆయన దూరదృష్టి నేడు కేంద్రం అమరావతికి చట్టబద్ధతకు కారణమైందని బుద్ధప్రసాద్ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ శాఖ కూడా నిర్లక్ష్యమునకు గురైందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ శాఖలో కీలక అభివృద్ధి చేస్తూ, వినియోగదారులకు ట్రూ-డౌన్ ద్వారా బిల్లు తగ్గించటమే కాకుండా, సోలార్ విద్యుత్ వినియోగం ప్రోత్సహించేందుకు కోట్లాది రూపాయల సబ్సిడీ ఇస్తోందన్నారు. కోడూరు మండలం నుంచి వాడపాలెం వరకు విద్యుత్ లైన్ నిర్మాణం ద్వారా పామర్రుకు ప్రత్యామ్నాయ సప్లై సౌకర్యం ఏర్పడుతుందన్నారు. తద్వారా దివిసీమలోని మూడు మండలాలకు, అటు చిన్నాపురం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నివారించటం సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈఈ నడకుదుటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇంచార్జి ఏఈఈ గోపీచంద్, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు ఆనందరావు, సొసైటీ చైర్మన్ పూతబోయిన కరుణకుమార్, జనసేన రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, మాజీ సర్పంచ్ అద్దంకి పాండురంగారావు, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, నాయకులు కాగిత రామారావు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, అప్పికట్ల వినోద్, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కోట్ల ఆంధ్రుల గుండె చప్పుడు అమరావతి

– రాజ్యసభలో సానా సతీష్ బాబు



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

రాజధాని అమరావతి అంశంపై రాజ్యసభలో జరిగిన చర్చలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కీలక ప్రసంగం చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాకుండా, ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.అమరావతి నిర్మాణా నికి రైతులు చేసిన త్యాగాన్ని ప్రస్తావిస్తూ, ప్రపంచ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సుమారు 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని సమర్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ అపూర్వ త్యాగాన్ని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

హైదరాబాద్ అభివృద్ధిలో ఉన్న అనుభవంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. అయితే రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన వైసీపీ పార్టీ అమరావతి అం శంపై వ్యతిరేక ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు.దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు అమరావతికి మద్దతు తెలుపుతున్న నేపథ్యంలో, కేవలం వైసీపీ మాత్రమే ఎందుకు వ్యతిరేకిస్తోంది అని ప్రశ్నించారు. జగన్ అనుసరిస్తున్న విధానం స్పష్టత లేని దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు.అమరావతి ఉద్యమంలో మహిళల పాత్రను గుర్తుచేస్తూ, స్వాతంత్ర్య సమర త్యా గాలతో పోల్చారు. నారా భువనేశ్వరి అందించిన సహాయం ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని తెలి పారు. హనుమాన్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ, అమరావతికి సీఎం చంద్రబాబు నాయు డు నాయకత్వం వహిస్తుండగా, ఆయనకు మద్దతుగా పవన్ కళ్యాణ్, నారా లోకేష్ నిలుస్తున్నారని పేర్కొన్నారు.చివరగా, అమరావతి చారిత్రక ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, శాతవాహనుల వైభవాన్ని ప్రతిబింబించే ఈ ప్రాంతం భవిష్యత్తులో విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



**మాజీ మంత్రి పేర్ని నాని, పేర్ని కిట్టుపై పోలీస్ అధికారుల సంఘం ఆగ్రహం**

**చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక**

మచిలీపట్నం, (ప్రజా భూమి ప్రతినిధి)

మాజీ మంత్రి పేర్ని నాని మరియు ఆయన కుమారుడు పేర్ని కిట్టు పోలీసులపై చేసిన వ్యాఖ్యలను జిల్లా పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జైపాల్ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడం తగదని వారు హెచ్చరించారు.సీఐ పట్ల దురుసు ప్రవర్తనపై ధ్వజంమచిలీపట్నంలో ఇటీవల జరిగిన ఓ అక్రమ కట్టడం కూల్చివేత ఉదంతాన్ని ప్రస్తావిస్తూ.. విధి నిర్వహణలో ఉన్న ఇనగుదురుపేట సీఐ పట్ల పేర్ని కిట్టు అత్యంత దురుసుగా, అమర్యాదగా ప్రవర్తించారని సంఘం నేతలు మండిపడ్డారు."ఒక ఎమ్మెల్యేగా, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తికి పోలీస్ శాఖ స్వతంత్రత గురించి తెలియదా? అక్రమ కట్టడాల తొలగింపు సమయంలో మున్సిపల్ కమిషనర్ రాతపూర్వక కోరిక మేరకే పోలీసులు అక్కడ బందోబస్తు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ మా బాధ్యత."— జైపాల్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుకార్యకర్తల మెప్పు కోసమే ఆరోపణలు: కేవలం తమ కార్యకర్తలను సంతోషపెట్టడానికే పోలీసులు లక్ష్యంగా పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని అసోసియేషన్ పేర్కొంది.

రెండేళ్లుగా టార్గెట్: గత రెండేళ్లుగా వరుసగా పోలీసులపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమర్థనీయమని వారు ప్రశ్నించారు.చట్టపరమైన చర్యల ఇకపైనా పోలీసులను భయపెట్టేలా లేదా వారి మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.పోలీస్ శాఖ ఏ రాజకీయ పార్టీ ఒత్తిళ్లకు లొంగదని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు ఈ సందర్భంగా హితవు పలికారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## అమరావతికి చట్టబద్ధత ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వల్లభనేని బాలశౌరి

**మంత్రి నారా లోకేష్, ఏపీ ఎంపీలతో కలిసి ప్రధానికి ధన్యవాదాలు**

**రాజధాని నిర్మాణానికి కేంద్రం వెన్నుదన్నుగా నిలవడం శుభపరిణామం బాలశౌరి**

మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ జీవనాడి, రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించి, అభివృద్ధికి బాటలు వేసినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి ధన్యవాదాలు తెలియజేశారు.గురువారం ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో కలిసి ఏపీకి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా అమరావతి ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సహకారంపై హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని, దీనికి కేంద్ర ప్రభుత్వ మద్దతు తోడవటం రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు."అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఐదు కోట్ల ఆంధ్రుల కల సాకారమైంది. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గపర్యవేక్షణలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది."— వల్లభనేని బాలశౌరి, ఎంపీకీలక నేతల భేటీఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్‌తో పాటు పలువురు ఎంపీలు ప్రధానితో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఇతర అంశాలపై కూడా చర్చించారు. మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా కేంద్రం నుండి పూర్తి సహకారం అందుతుందని బాలశౌరి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ తరపున రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

## వర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత అవగాహనా కార్యక్రమం



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్లాస్టిక్ వాడకం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య కె రాంజీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ క్యాంపస్ లోని 8 ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారంతో అతి త్వరలోనే ఈ ప్రాంగణాన్ని స్వచ్ఛ విశ్వవిద్యాలయంగా తయారు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన అప్నా భారత్ క్లీన్ వ్యవస్థాపకుడు గార్నెపూడి రాజేంద్ర మాట్లాడుతూ తాను అమెరికాలో ఉంటున్నా, తన పుట్టి పెరిగిన దేశానికి ఏదైనా చేయాలనే తపనతో ఈ సంస్థను స్థాపించి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కలియతిరుగుతూ ప్లాస్టిక్ రహిత భారతదేశానికై కలలు కంటున్నానని దీనిలో భాగంగా ముమ్మందు కృష్ణా యూనివర్సిటీ కి కూడా తరచుగా వచ్చి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్తూ విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పి. గోపి, ఆర్.దుర్గాప్రసాద్, ఎ.శేషా రెడ్డి డి.శాంతికృప పాల్గొన్నారు.




## మంత్రి కొల్లు రవీంద్రకు పేర్ని నాని 'మాస్' వార్నింగ్!

## వడ్డీతో సహా చెల్లిస్తాం.. ఆ గునపాల వేదన నీకు తెలిసేలా చేస్తాం

కృష్ణా జిల్లా మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)

కృష్ణా జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా నిప్పుకణికలయ్యాయి. కూటమి నేతల అరాచకాలపై వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నంలో పేదల ఇళ్లను అమానుషంగా కూల్చివేయడంపై మండిపడుతూ, మంత్రి కొల్లు రవీంద్రకు వెన్నులో వణుకు పుట్టించేలా బహిరంగ సవాల్ విసిరారు.నీ పాపాలు లెక్క పెట్టుకో రవీంద్ర!మంత్రి కొల్లు రవీంద్ర చేస్తున్న అరాచకాలకు కాలం దగ్గర పడిందని, చేసిన ప్రతి పాపానికి వడ్డీతో సహా అనుభవించక తప్పదని పేర్ని నాని హెచ్చరించారు. "నీ పాపాలు లెక్క పెట్టుకో రవీంద్ర.. నువ్వు ఇప్పుడు పెడుతున్న కన్నీళ్లకు, చేస్తున్న అన్యాయాలకు సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా సమాధానం చెబుతాం" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.పేదల గుండెల్లో గునపాలు.. నిన్ను వదలవు!నిరుపేదలు ఎంతో కష్టపడి, రెక్కలు ముక్కలు చేసుకుని నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పేదల ఇళ్లను కూల్చి వారి గుండెల్లో దింపిన గునపాల బాధ ఎంతటిదో, ఆ వేదన ఎంత భయంకరంగా ఉంటుందో మంత్రికి తెలిసేలా చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. బాధితులకు అండగా నిలబడి, చట్టపరంగా న్యాయపోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.అధికారుల దాష్టికంపై ఆత్మపరిశీలన చేసుకోవాలి!కూటమి నేతల అడుగులకు మడుగులొత్తుతున్న అధికార యంత్రాంగం తమ తీరుపై ఆత్మపరిశీలన చేసుకోవాలని నాని సూచించారు. "పదవులు, అధికారం ఎవరికీ ఎల్లకాలం శాశ్వతం కాదు. అధికారుల దాష్టికాన్ని మేం నిశితంగా గమనిస్తున్నాం. ఇళ్లను కూల్చమని ఆదేశించిన వ్యక్తులను, దానికి వంతపాడిన అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు.తిరిగి అధికారంలోకి రాగానే అదే అధికారులతో సమాధానం!పేర్ని నాని ఈ సందర్భంగా ఒక సంచలన సవాల్ విసిరారు:"ప్రస్తుతం కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు ఏ అధికారులైతే అతిగా ప్రవర్తించి పేదల ఇళ్లను కూల్చివేశారో.. రేపు మా ప్రభుత్వం రాగానే, అదే అధికారులను వెతికి పట్టుకుని మరీ మచిలీపట్నం వీధుల్లోకి తీసుకువస్తాం. అదే అధికారుల చేతులతో టీడీపీ నేతల అక్రమ కట్టడాలను కూల్చివేయించి, పేదల బాధ ఏంటో మీకు రుచి చూపిస్తాం. ఇది చేసి చూపించకపోతే నేను పేర్ని కృష్ణమూర్తి కొడుకునే కాదు!"అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదలపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్న కూటమి నేతలకు కాలమే సమాధానం చెబుతుందని, బాధితుల పక్షాన వైఎస్ఆర్సీపీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## లాభాల బాటలో కేడీసీసీ బ్యాంక్



**చాట్రాయి తోట్లవల్లూరు కాటూరు కేడీసీసీ బ్యాంకు బ్రాంచ్ లలో 100% వసూళ్లు.**

**రైతు సంక్షేమమే కేడీసీసీ బ్యాంకు లక్ష్యం:నెట్టెం శ్రీ రఘురాం కృష్ణా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణా డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ లాభాల బాటలో పయనిస్తూ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం అన్నారు. గురువారం కేడీసీసీ బ్యాంకు కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు, సన్న కారు రైతుల సంక్షేమమే తమ బ్యాంకు లక్ష్యం అన్నారు.2025- 26 సంవత్సరం బ్యాంకు అభివృద్ధిపై ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను బ్యాంకు చైర్మన్ గా కేడీసీసీ బ్యాంకుకు వచ్చి సంవత్సరం అవుతున్నట్లుగా తెలియజేశారు. బ్యాంకు సీఈఓ సిబ్బంది బ్యాంకు అభివృద్ధిలో తనకు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. బ్యాంకు షేర్ క్యాపిటల్ 453.94 కోట్లు, రిజర్వ్ ఫండ్ 443.95 కోట్లతో 2025-26 సంవత్సరం సొంత నిధులు మొత్తం 897.88 కోట్ల అభివృద్ధికి చేరాయని అన్నారు. అభివృద్ధి బాటలో కేడీసీసీ బ్యాంకు పని చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో తాము ప్రథమ స్థానంలో నిలిచామని సగర్వంగా తెలిపారు. సొంత నిధుల గ్రోత్ గతంలో కన్నా 12.2% కి వృద్ధి చెందిందన్నారు.మొత్తం బ్యాంకు డిపాజిట్స్ 3,850.76 కోట్లు, లోన్లు అడ్వాన్సులు 8618.63 కోట్లు తో మొత్తం బ్యాంకు వ్యాపారం 12,469.39 కోట్లకు చేరిందన్నారు. గతంలో కన్నా 7.17% వృద్ధి నమోదు తో బ్యాంకు ముందంజలో ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. బారోయింగ్స్ 6646.38 కోట్లతో గతంలో కన్నా 1.54 శాతం అభివృద్ధి వైపు పయనిస్తోంద న్నారు. ఇన్వెస్ట్మెంట్లు 200863.13 కోట్లకు చేరిందని, 13. 36% అభివృద్ధిలో సాగుతోందన్నారు. తీసుకున్న వడ్డీలు 948.17 కోట్లకు చేరి 4.76% వృద్ధిలో పయనిస్తోందన్నారు. మిస్లీనియస్ ఇన్కమ్ 19.48 కోట్లు గా ఉందన్నారు. బ్యాంక్ ఎస్టాబ్లిష్మెంట్ ఎక్స్పెండిచర్ 91.26 కోట్లు ఖర్చయింది అన్నారు. బ్యాంక్ ఆపరేటింగ్ ఎక్స్పెండిచర్ 52.78 కోట్లు, ప్రాఫిట్ బిఫోర్ టాక్స్ 105.99 కోట్లకు చేరి, 4.88% వృద్ధిరేటు నమోదు చేసుకుందన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో చాట్రాయి, తోట్లవల్లూరు, కాటూరు బ్యాంకు శాఖలలో 100% వసూళ్లు సాధించడం పట్ల సిబ్బందిని అభినందించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి వారం రోజుల్లో మళ్ళీ వెంటనే పొందవచ్చన్నారు. రైతులు పంట రుణమాఫీ కింద జూన్ 30 లోపు క్లైమ్ పెట్టుకోవాలని అన్నారు. రైతు సంక్షేమమే తమ బ్యాంకు లక్ష్యమని, సన్న చిన్న కారు రైతులకు చిరు వ్యాపారులకు తమ బ్యాంకు ఎల్లవేళలా అండదండల అందిస్తుందని చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం అన్నారు. చనిపోయిన రైతులకు డెత్ లైన్లు సకాలంలో అందిస్తామన్నారు. అయితే సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి జీవిత బీమా కూడా అమలు చేస్తాం అనే తెలిపారు. చిన్న సన్నకారు రైతులు ఎవరైనా అనారోగ్య కారణాల వల్ల గాని మరే ఇతర కారణాల వల్ల గాని, వృద్ధాప్యం వల్ల గాని మరణిస్తే వారి కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు దహన సంస్కారాల ఖర్చులను కూడా అందజేస్తామన్నారు.రైతులు తమ ఇన్సూరెన్స్ పాలసీని ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంకు సంక్షేమం, అభివృద్ధి కి చిత్తశుద్ధితో పాటుపడిన ఉద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తమ హయాంలో కేడీసీసీ బ్యాంకును లాభాల బాటలో పయనింప చేస్తామని, అన్నారు. డిపాజిట్ల సేకరణలో కూడా బ్యాంకు అగ్రభాగాన నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు సీఈవో శ్యామ్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.





## నూతన కోర్సులు సద్వినియోగం చేసుకోండి

కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూన రాంజి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కృష్ణా యూనివర్సిటీలో నూతన కోర్సులు ప్రవేశపెట్టడం జరుగుతోందని, విద్యార్థిని విద్యార్థులకు ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని కృష్ణా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూన రాంజీ అన్నారు.యూనివర్సిటీ పరిధిలోని విజయవాడలో డాక్టర్ ఎన్టీఆర్ పీజీ సెంటర్‌లో "డిప్లమా ఇన్ హాస్పిటాలిటీ & హాస్పిటల్ మేనేజ్మెంట్" కోర్సును గురువారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూన రాంజీ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఈ కోర్సు ద్వారా ఎంతో లబ్ధి పొందవచ్చన్నారు. యూనివర్సిటీలో అందించే వివిధ రకాల కోర్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి. బసవేశ్వర్ రావు, ప్రొఫెసర్ ఉజ్వల్ గటక్ (రాయలసీమ ఫిజియోథెరపీ సెంటర్), ప్రొఫెసర్ సుజిత్ కుమార్ (నేవీ కమాండో), అలాగే ఎన్టీఆర్ పీజీ సెంటర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దిలీప్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అధ్యక్షులు రాంజీ మాట్లాడుతూ, 2026–27 విద్యా సంవత్సరంనుంచి సమాజానికి అత్యవసరమైన పలు కొత్త కోర్సులను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## పార్లమెంట్‌లో ప్రజల గళం.. అభివృద్ధిలో జననేత 'బాలశౌరి'

**మాటకాదు.. ఫలితమే లక్ష్యం: మచిలీపట్నం ఎంపీ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు**

**అమరావతి నిర్మాణం నుండి బందరు పోర్టు వరకు.. వెనకడుగు వేయని పోరాటం**

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)



రాజకీయాల్లో కొందరు మాటలతో మాయ చేస్తారు.. మరికొందరు నిశ్శబ్దంగా పని చేస్తూ ఫలితాలను చూపిస్తారు. రెండో కోవకు చెందిన నాయకుడే మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి. పార్లమెంట్ వేదికగా ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం గొంతు ఎత్తడంలోనైనా, నియోజకవర్గ అభివృ ద్ధి కోసం కేంద్రం నుండి నిధులు రాబట్టడంలోనైనా ఆయన శైలే వేరు. జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్‌గా పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఆయన సాగిస్తున్న ప్రస్థానం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.పార్లమెంట్‌లో పోరాట యోధుడుబాలశౌరి పార్లమెంట్‌లో అడుగు పెడితే అది కేవలం హాజరు కోసం కాదు, అదొక ప్రాంతం గళం.అమరావతికి అండగా: 'ఒకే రాజధాని - అమ రావతి' అనే సిద్ధాంతానికి కట్టుబడి, దానికి చట్టబద్ధత కల్పించడంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చిన నాయకులలో ఆయన ముందున్నారు.బందరు పోర్టు & పోలవరం మచిలీపట్నం పోర్టు అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే అంశాలపై ఆయన నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఫాలోఅప్ చేస్తూనే ఉన్నారు.మత్స్యకారుల పక్షపాతి మత్స్యకారుల సంక్షేమం, బీమా మరియు ఉపాధి అవకాశాల కోసం ఆయన చేసిన ప్రసంగాలు ఎంతో మందికి మేలు చేకూర్చాయి.అభివృద్ధిలో 'బాలశౌరి' మార్క్ కేవలం సభలో మాట్లాడటమే కాదు, క్షేత్రస్థా యిలో మార్పు రావాలని కోరుకునే వ్యక్తి బాలశౌరి.గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులను రాబట్టి నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, మౌలిక వసతులు మెరుగుపరిచారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకూ చేరేలా పర్యవేక్షిస్తూ, సామాన్యుడికి అందుబాటులో ఉండే ఎంపీగా పేరు తెచ్చుకున్నారు."బాలశౌరి రాజకీయాలు వాగ్దానాల మీద కాదు, వాస్తవాల మీద ఆధారపడి ఉంటాయి. ఆయన పబ్లిసిటీ కోసం కాకుండా ఫలితాల కోసం తపించే నాయకుడు."

నియోజకవర్గ ప్రజల అభిప్రాయంరాజకీయ స్థిరత్వం – స్పష్టమైన విజన్‌కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ పాత్రను బలంగా చాటుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ప్రధాని మోదీల సమన్వయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన కృషి చేస్తున్నారు. స్వప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావించే ఆయన తీరు అందరికీ ఆదర్శం.పార్లమెంట్‌లో గళం వినిపించినా.. ప్రజల్లో పని చేసినా.. అభివృద్ధిలో ఫలితం చూపించినా అది వల్లభనేని బాలశౌరి గారికే సాధ్యమని మచిలీపట్నం ప్రజలు గర్వంగా చెప్పుకుంటున్నారు. ఆయన నాయకత్వంలో బందరు ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

## మేక మాంసం పేరుతో... బీఫ్ విక్రయం!... రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అసోసియేషన్ సభ్యులు



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ రూరల్**

సర్పవరంలో మేక మాంసం పేరిట బీఫ్ కలిపి విక్రయిస్తున్న దుకాణదారుడిని మేక మాంసం వర్తక సంఘం సభ్యులు పట్టుకున్నారు. పూల మార్కెట్ సమీపంలో ఉన్న దుకాణాన్ని తనిఖీ చేయగా ఈ విషయం బయటపడింది. వెంటనే దుకాణ నిర్వాహకుడిని పట్టుకుని గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా మేక మాంసం వర్తక సంఘం సభ్యులు మాట్లాడుతూ... ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ ధరలకు మేక మాంసం అందిస్తామనే పేరుతో కొందరు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. 500 నుంచి 600 రూపాయలకే మేక మాంసం అమ్ముతున్నారని నమ్మి కొనుగోలు చేస్తే, అందులో బీఫ్ కలపడం, చనిపోయిన లేదా అనారోగ్యంతో ఉన్న మేకలను కోసి విక్రయించడం జరుగుతోందని ఆరోపించారు. గత రెండు రోజులుగా సంఘం ఆధ్వర్యంలో అన్ని మేక మాంసం దుకాణాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, అసలు తక్కువ ధరలకు మాంసం ఎలా అమ్ముతున్నారో తెలుసుకునేం దుకే ఈ చర్యలు చేపట్టామని చెప్పారు. నిజా యితీగా వ్యాపారం చేస్తున్న వారికి ఇలాంటి అక్రమాలు ఇబ్బందులు కలిగిస్తున్నాయని, రోడ్డు పక్కన అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇకపై కూడా ఇలాంటి దుకాణాలను గుర్తించి ఫిర్యాదులు చేస్తామని స్పష్టం చేశారు.

# ఏపీ పర్యాటక రంగానికి కేంద్రం భారీ ఊతం

- మంత్రి కందుల దుర్గేష్ హస్తిన పర్యటన సక్సెస్
- ఏపీ నూతన పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ సానుకూల స్పందన
- రూ.915 కోట్ల విలువైన 9 కొత్త ప్రాజెక్టులకు మంత్రి దుర్గేష్ ప్రతిపాదనలు సమర్పణ.. పెండింగ్ లో ఉన్న 6 సాంస్కృతిక ప్రాజెక్టులపై కీలక చర్చలు.. ఆమోదానికి కేంద్ర మంత్రి హామీ
- తెలుగు సంస్కృతికి,నాటక రంగానికి జాతీయ గుర్తింపు!.. రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, అమరావతిలో పర్యాటక భవన్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత
- విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత , నృత్య కళాశాలలో 'కళాక్షేత్ర' ఆడిటోరియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వెల్లడి
- అంతర్జాతీయ డెస్టినేషన్లుగా తిరుపతి,విశాఖపట్నంకు నిధుల విడుదలపై హామీ. దేశంలోని 50 అత్యుత్తమ పర్యాటక కేంద్రాల జాబితాలో చేర్చేందుకు సముఖత
- ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద మన ఆలయాలు, బీచ్‌ల అభివృద్ధికి కేంద్రం నుండి భారీగా నిధులు రాబట్టేందుకు మంత్రి దుర్గేష్ కృషి

**ప్రజా భూమి ప్రతినిధి - న్యూఢిల్లీ/అమరావతి**

కొత్త ఆర్థిక సంవత్సరం ఆరంభంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిధుల సాధనే లక్ష్యంగా, అభివృద్ధి పనుల ఆమోదమే మార్గంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన ఢిల్లీ పర్యటన విజయవంతమైంది. గురువారం న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఆయన నివాసంలో మంత్రి దుర్గేష్ కలిశారు. ఈ కీలక భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులపై కూలంకషంగా చర్చించారు. రాష్ట్రంలో ఐకానిక్ పర్యాటక కేంద్రాలు, ఆధ్యాత్మిక సర్క్యూట్‌ల బలోపేతం కోసం మంత్రి కందుల దుర్గేష్ చేసిన విన్నపాన్ని కేంద్రం ఆమోదించింది. ఈ సమావేశంలో రాష్ట్ర పర్యాటక మౌలిక సదుపాయాల బలోపేతానికి రూ. 915 కోట్ల విలువైన 9 కొత్త ప్రాజెక్టులతో పాటు, తెలుగు భాష మరియు కళల పరిరక్షణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న 6 కీలక సాంస్కృతిక ప్రాజెక్టులపై చర్చించగా కేంద్రం సానుకూలంగా స్పందించింది. గతంలో మంత్రి కందుల దుర్గేష్ చేసిన కృషి ఫలితంగా శాస్కి, ప్రసాద్, స్వదేశీ దర్శన్, సిబిడిడి వంటి పథకాల కింద రాష్ట్రానికి ఇప్పటికే మంజూరైన 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ. 430 కోట్లు కేంద్రం మంజూరు చేయగా వాటి పురోగతిని వివరించి త్వరితగతిన నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించగా సానుకూలంగా స్పందించారు. మంత్రి దుర్గేష్ ప్రతిపాదనల పట్ల కేంద్ర మంత్రి





షెకావత్ సానుకూలంగా స్పందిస్తూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం పట్ల మంత్రి దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ మేరకు కూటమి ప్రభుత్వం పర్యాటక రంగాన్ని ఆర్థిక చోదక శక్తిగా మార్చేందుకు కట్టుబడి ఉందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

**కీలక ప్రతిపాదనలు మరియు నిధుల విజ్ఞప్తి:** ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో మంత్రి కందుల దుర్గేష్ నూతన ప్రాజెక్టుల సాధన దిశగా చేసిన ప్రయత్నాలు సఫలీకృతమయ్యాయి. అందులో ప్రధానంగా ప్రసాద్ మరియు స్వదేశ్ దర్శన్ పథకాల కింద రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలు, బీచ్‌ల అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు చేసిన ప్రయత్నంలో మంత్రి దుర్గేష్ విజయం సాధించారు.

**ఆధ్యాత్మిక పర్యాటకం:** ప్రసాద్ పథకం కింద మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం (రూ. 95.18 కోట్లు), అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయం (రూ. 213.72 కోట్లు), వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం (రూ. 120 కోట్లు), కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం (రూ. 36 కోట్లు), నెల్లూరు గృహ మల్లేశ్వర స్వామి ఆలయం (రూ. 48.95 కోట్లు) అభివృద్ధికి నిధులు కోరారు.

బీచ్ మరియు ప్రకృతి పర్యాటకం, చారిత్రక ప్రాధాన్యత: మచిలీపట్నంలో వైబ్రెంట్ బీచ్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ. స్వదేశ్ దర్శన్ 2.0 కింద 120.04 కోట్లు, లంబసింగిలో పర్యాటక అనుభూతిని మెరుగుపరిచే పనులకు రూ. 99.87 కోట్లు, బౌద్ధ క్షేత్రాల వద్ద టెంట్ సిటీల ఏర్పాటుకు రూ. 77.32 కోట్లు, లేపాక్షిలో పర్యాటక సౌకర్యాలు, సాంస్కృతిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ. 103.05 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యా సంస్థల ఏర్పాటు:** ఆంధ్రప్రదేశ్ పద్య నాటకం, సురభి థియేటర్, వీధి నాటకం వంటి గొప్ప రంగస్థల కళలకు నిలయమని, జాతీయ స్థాయిలో గుర్తిం,సరైన శిక్షణ సంస్థలు లేక ఈ కళలు సవాళ్లను ఎదుర్కుంటున్నాయని వివరించి రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటును త్వరితగతిన ఆమోదించాలని కోరారు. ఇప్పటికే కేంద్ర సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి, ఎన్ ఎస్ డీ అధికారులు రాజమండ్రిలో స్థల పరిశీలన పూర్తి చేసిన విషయాన్ని మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు.

**అకాడమీల ఏర్పాటు:** లలిత కళలను ప్రోత్సహించడంతో పాటు నూతన కళాకారులకు సరైన వేదికను అందించవచ్చనే ఉద్దేశంతో విశాఖపట్నంలో లలిత కళా అకాడమీ ప్రాంతీయ కేంద్రం, యోగి వేమన, 16 విశ్వవిద్యాలయాలు, 100 ఇంజనీరింగ్ కళాశాలలు, 12 వైద్య కళాశాలలతో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక మరియు విద్యా మార్పిడికి కేంద్రంగా ఉందని రాష్ట్ర వైభవాన్ని తెలిపారు.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సంగీత, నృత్య ఉత్సవాలు నిర్వహించడానికి తగిన స్థాయి ఆడిటోరియం అందుబాటులో లేదని,ఈ క్రమంలో విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత, నృత్య కళాశాలలో 'కళాక్షేత్ర' ఆడిటోరియం నిర్మిస్తే, అది కళాకారులకు, విద్యార్థులకు గొప్ప వేదికగా మారుతుందని కేంద్రానికి విన్నవించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి దుర్గేష్ తెలిపారు.

అంతర్జాతీయ డెస్టినేషన్లుగా తిరుపతి,విశాఖ: రాష్ట్రంలోని తిరుపతి,విశాఖపట్నంలను గ్లోబల్ టూరిజం డెస్టినేషన్లుగా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన నిధుల సాయం చేయాలని మంత్రి దుర్గేష్ కోరారు. ఏపీ పర్యాటక ప్రాజెక్టుల అమలుపై మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్.. కేంద్ర సెక్రటరీలతో కీలక భేటీలు.. ప్రతిపాదనలను త్వరితగతిన కార్యరూపంలోకి తీసుకురావాలని కోరిన మంత్రి దుర్గేష్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్న ప్రతిపాదనలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలో అమలును వేగవంతం చేయడంపై రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకునేది కేంద్ర మంత్రి అయినప్పటికీ, వాటిని అమలు చేయడంలో అధికారుల పాత్ర కీలకమని గుర్తించిన మంత్రి దుర్గేష్ ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసిన అనంతరం కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ సెక్రటరీ సుమన్ బిల్లాను, కేంద్ర సాంస్కృతిక శాఖ సెక్రటరీ వివేక్ అగర్వాల్ ను మంత్రి దుర్గేష్ కలిసి కీలక ప్రాజెక్టులపై చర్చించి వాటి పురోగతిని వివరిస్తూ త్వరితగ తిన వీటికి కార్యరూపం తీసుకురావాలని కోరారు. కేంద్రమంత్రికి ఇచ్చిన ప్రతిపాదనలు వేగవంతం చేయాలని తెలిపారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు




**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు స్థాయీ సంఘసమావేశములు గురువారం గౌరవ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. 1,2,4 మరియు 7 స్థాయి సంఘములు చైర్మన్ వి.వేణుగోపాలరావు అధ్యక్షతన, 3వ స్థాయీ సంఘం గౌరవ వైస్ ఛైర్ పర్సన్ బుర్రా అనుబాబు అధ్యక్షతన, 5వ స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్, గౌరవ జడ్.పి.టి.సి సభ్యురాలు రొంగల పద్మావతి అధ్యక్షతన, 6వ స్థాయీ సంఘం ఛైర్ పర్సన్స్ మరియు గౌరవ జిల్లా పరిషత్ వైస్ ఛైర్ పర్సన్ మేరుగు పద్మలత అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయా స్థాయీ సంఘములలో గౌరవ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు మరియు గౌరవ శాసన మండలి సభ్యులు, నాలుగు జిల్లాల ఆయా శాఖల జిల్లా అధికారులు, హాజరైన ఈ సమావేశంలో వివిధ అంశములు చర్చించి ఆమోదించారు. తొలుత జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల వివిధ అభివృద్ధి పథకాలపై సమీక్ష నిర్వహించి ఆర్థిక, ప్రణాళిక, గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య, వైద్యం, గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, జాతీయ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, విద్యుత్, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా అన్ని మండలాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, చలివేంద్రాలు ఏర్పాట్లు చేయాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామస్థాయిలో గుర్తించే ఉపాధి హామీ పనుల్లో ప్రజాప్రతినిధులైన జెడ్.పి.టి.సి. సభ్యులకు స్థానం కల్పించి, పనుల ఎంపికలో జెడ్.పి.టి.సి సభ్యులకు ప్రాధాన్యత కల్పించవలసిందిగా డ్వామా అధికారులను కోరియున్నారు. అదే విధంగా సదరు పథకమును విబి-జి-రాంజీ పథకంగా మార్చడం వల్ల గత యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్ పథకానికి నష్టంవాటిల్లకుండా, అదే పథకంలాగా 90 మరియు 10 శాతం నిధులు కేంద్రము మంజూరు చేయుటకు ప్రభుత్వం కృషి చేయాలని అందరు జెడ్.పి.టి.సి. సభ్యులు అధికారులను కోరియున్నారు. దోమల నివారణకు అన్ని గ్రామాల్లో చర్యలు తీసుకోవాలని మెడికల్, హెల్త్ డిపార్టుమెంటు వారికి సూచించియు న్నారు. అదే విధముగా పి.హెచ్.సిలలో పని చేయుచున్న డాక్టర్లు ముగ్గురు పిల్లలు ఉంటేనేగాని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయనని లబ్ధిదారులను తిరస్కరించడం దారుణమని.. ఈ చర్యను విచారించి ప్రజలకు అనుకూలమైన విధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేపట్టాలని మెడికల్, హెల్త్ డిపార్టుమెంటు సూచించియున్నారు. అదేవిధముగా పంటల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అగ్రికల్చర్, సెరికల్చర్ డిపార్ట్మెంట్ లకు సూచించియున్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరంలో "ఎల్ నినో" ఎఫెక్ట్ వల్ల జూలై నుండి వర్షాలు కురవని కారణంగా, ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం మే 15 కే వాటర్ రిలీజ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నందున, దానికి తగ్గట్టుగా రైతులు తక్షణ చర్యలు తీసుకుని ముందు జాగ్రత్త చర్యలుగా పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేసినారు. అదేవిధంగా ఏజెన్సీ గ్రామాల్లో పంటలు నాశనం చేయుచున్న కోతుల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని అనేకసార్లు ప్రభుత్వానికి తెలియపరచినను, నేటికీ అమలు కానందున వాటి విషయం తేల్చాలని ఏజెన్సీ జడ్.పి.టి.సి సభ్యులు పట్టుపట్టారు. స్థాయి సంఘాల చర్చ అనంతరం చైర్మన్ వేణుగోపాలరావు మీడియాతో మాట్లాడుతూ ఏడు స్థాయీ సంఘాల సమావేశాలు ఆయా సంఘాల ఛైర్‌పర్సన్ల అధ్యక్షతన జరిగాయని తెలిపారు. సంఘాల సభ్యులు.. అధికారులతో వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పటిష్టంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో వేసవి దృష్ట్యా ముఖ్యంగా మంచినీటి సౌకర్యములు, రోడ్డు సౌకర్యములు మరియు పంట తెగుళ్ల నివారణ చర్యలపై అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సమావేశంలో, జిల్లా పరిషత్ సీఈవో వి.వి.వి.లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో జి.యస్. రాంగోపాల్, ఆయా జిల్లాల వివిధ శాఖల అధికారులు, జిల్లా ప్రజా పరిషత్ పరిపాలన అధికారి మందపల్లి బుజ్జిబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య అన్నవరం దేవస్థానం చైర్మన్ జన్మదిన వేడుకలు



**ప్రజాభూమి - అన్నవరం**

అన్నవరం దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు (ఛైర్మన్) రాజా ఐ.వి. రోహిత్ పుట్టినరోజు వేడుకలు ఈరోజు అన్నవరంలో అత్యంత వైభవంగా, సేవా దృక్పథంతో నిర్వహించబడ్డాయి. ఛైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు, దేవస్థాన సిబ్బంది మరియు స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. గురువారం ఉదయం 10:00 గంటలకు అన్నవరంలోని శాంతి వర్ధన వికలాంగుల ఆశ్రమం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పిల్లల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, అనంతరం వారికి పండ్లు (ఫ్రూట్స్) పంపిణీ చేశారు. అభిమానులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, అన్నవరం దేవస్థానం ఛైర్మన్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు మరియు ప్రముఖులు మాట్లాడుతూ, రాజా ఐ.వి. రోహిత్ దైవ సేవలో నిరంతరం నిమగ్నమై ఉండటమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా అన్నవరం దేవస్థానంలో వారు చేపట్టిన అభివృద్ధి పనుల వల్ల భక్తులకు కలుగుతున్న సౌకర్యాలను వారు ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారి చొరవతో దేవస్థానం నూతన శోభను సంతరించుకుందని, భవిష్యత్తులో వారి నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి పనులు జరగాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలు మరియు ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకల్లో దేవస్థానం అధికారులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రత్నగిరిపై రామనామ స్మరణ

### -పంపాతీరాన సీతారాముల చక్రస్నానం వైభవం



**ప్రజాభూమి - అన్నవరం**

కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన క్షేత్రపాలకులైన శ్రీ సీతారామ చంద్రమూర్తి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు అత్యంత వేడుకగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం పంప సరోవరం తీరాన చక్రస్నాన మహోత్సవా న్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

**పుష్పాలంకరణతో మెరిసిన మండపం:** ఈ వేడుక కోసం పంప సరోవరం వద్ద ఉన్న మండపాన్ని వివిధ రకాల రంగురంగుల పుష్పాలు, హరిత పత్రాలతో సర్వసుందరంగా అలంకరించారు. అలంకృత మండపంలో క్షేత్రపాలకులైన శ్రీ సీతారాముల వారిని, అలాగే క్షేత్ర అధిదేవుడైన శ్రీ సత్యనారాయణ స్వామి మరియు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఆశీనులను గావించారు. ఒకే వేదికపై ఇరు దైవ స్వరూపాలు కొలువుదీరడం భక్తులకు కనువిందు చేసింది. ఉదయం 10:00 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా సుదర్శన చక్రానికి పంపానది పవిత్ర జలాల్లో చక్రస్నానం చేయించారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించిన భక్తులు 'జై శ్రీరామ్', 'సత్యదేవా దేవదేవా' అనే నామస్మరణతో పంప తీరాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. చక్రస్నానం అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాల వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, అర్చక బృందం మరియు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతిని శాంతియుతంగా జరుపు కోవాలి




**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**

ఈ నెల 5వ తేదీన జరిపే డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని తాళ్లపూడి మండలం లో శాంతియుతంగా, ఎటువంటి విద్వేషాలు జరుపకుండా, డిజేలు, తీన్మార్‌లు పెట్టి ఎవ్వరికి సౌండ్ పొల్యూషన్ ఇబ్బందులు ఎదురవ్వకుండా చూడాలని పోలీసు హెచ్చరికలు జారిచేసారు. దీనిలో భాగంగా కొవ్వూరు రూరల్ సి.ఐ విజయబాబు, ఎస్సై టి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి మండలంలో పర్యటించారు. ప్రతి గ్రామమం లోను జగ్జీవన్ రామ్ విగ్రహాలను సందర్శించి, అక్కడున్న కమిటీ లు తో కలిసి మాట్లాడారు. డా.బాబు జగజీవన్ రాం జయంతి ని పండుగ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కూడదని కోరారు. కొంతమంది ఆక్టివ్ మెంబెర్స్ ను ఎంపిక చేసి పీస్ కమిటీ గా గుర్తించినట్లు తెలిపారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమరావతికి వ్యతిరేకం కాదు- డాక్టర్ పినిపే శ్రీకాంత్



**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**

అమరావతి రాజధాని బిల్లుపై లోక్సభలో గురువారం చర్చపై అమలాపురం నియోజకవ ర్గం అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మీడియాతో సమావేశం అయ్యారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమరావతికి వ్యతి రేకం కాదు. కానీ ఈ తరహాలో బిల్లు పెట్టడానికి వ్యతిరేకం. అమరావతి రైతుల ప్రయోజనాలు పట్టించుకోవాలి. ఈ బిల్లు ద్వారా రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి ఉపయోగం లేదు. బిల్లులో అమరావతి ఎన్నిఎకరాల్లో నిర్మిస్తారు? ఎప్పటిలోగా రాజధాని నిర్మాణం పూర్తి చేస్తా రు? అన్న విషయాలపై స్పష్టత లేదు. ఇప్పటి వరకు అమరావతి రైతులకు ప్రభుత్వం ఫ్లాట్లు ఇవ్వలేదు. ఎప్పుడిస్తారో పెట్టకపోతే బిల్లుకు అర్థమే లేకుండా పోయిందంటూ మీడియాకి వివరించారు. ఆయనతోపాటు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబీ,రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఎస్ఇసి మెంబర్ కుడుపూడి బాబు,అమలాపురం పరిశీలకులు కటకంశెట్టి ఆదిత్య, జెడ్పీటీసీలు పందిరి శ్రీహరి, కొనుకు గౌతమి, జిల్లా బీసీ సెల్ అధ్య క్షులు మట్టపర్తి నాగేంద్ర,జిల్లా రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వర రావు ,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాదర్ ,ఎంపీ పీలు ఇళ్ల శేషారావు,కుడుపూడి భాగ్యలక్ష్మి, పట్టణ, మండల అధ్యక్షులు సంసాని నాని, బద్రి బాబ్జి, కొనుకు బాపూజీ, మజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనగేంద్ర మణి ,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు తిక్కప్రసాద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సమావేశంలో అధికారుల నిర్లక్ష్యం పై దుమ్మెత్తి పోసిన

## ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలేశ్వరం**

కాకినాడ జిల్లా పరిషత్ కార్యాలయం లో గురువారం ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి పలు అంశాలుపై సమావేశం లేవనెత్తారు. జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం లో జడ్పిటిసి నీరుకొండ రామకుమారి దుమ్మెత్తి పోసారు. ఈ సందర్భంగా ఎర్రవరం గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనులకు తీర్మానాలు అవసరం లేదా అని ప్రశ్నించారు. ఎం. పీ నిధులు, ఎమ్మెల్యే నిధులు, రాజ్యసభ నిధులు, విబి-జి-రాంజీ-జి నిధులు, ప్రత్యేక నిధుల నుండి చేపట్టిన పనులకు గ్రామ పంచాయతీ తీర్మానం అవసరం లేదాని ఆమె ప్రశ్నించారు. ఎర్రవరం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేని లే అవుట్ కు పంచాయతీ తీర్మానాలు లేకుండా చేపట్టిన పనులపై ఇప్పటికే పలుమార్లు ఆయా శాఖల ఉన్నతాధికారులకు తెలిపామని అన్నారు. వాటిపై అధికారులు స్పందించకపోవడం ఆమె ఒకంత అసహణానికి గురై ఇప్పుడు ఈ సమావేశంలో చర్చించ వలసి వస్తోందని ఈ సందర్భంగాఆమె ఆవేదన వ్యతం చేసారు. సంభందిత ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నిజ నిర్ధారణ చేపట్టాలని సభ లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఉన్నదాధికార్లకు విజ్ఞప్తి చేసారు.

# ప్రజాభూమి

## జనరల్


శుక్రవారం 3, ఏప్రిల్ 2026

### పోలవరం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికైన మండల కమిటీ.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



పోలవరం నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బుట్టాయిగూడెం మండల కమిటీ ఎన్నికై నట్లు అసోసియేషన్ సలహాదారుడు కె. దానియేలు తెలిపారు. మండలంలోని కమ్మర బొత్తప్ప గూడెంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో దానియేలు మాట్లాడుతూ పోలవ రం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బుట్టాయగూడెం మండల కమిటీ అధ్యక్షుడిగా దొరమామిడికి చెందిన కె. గాబ్రియేల్ ఎన్నికైనట్లు తెలిపారు. గాబ్రియేలు జీసస్ లవ్ ఇన్ కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.వారితో పాటు కార్యదర్శిగా కె.దైవ కృప, ఉపాధ్యక్షుడిగా ఎం..రమేష్,కోశాధికారిగా హెజెకెల్, గౌరవ అధ్యక్షులుగా ఎన్. బాలరాజు,కన్వీనర్ గా స్టీఫెన్, జాయింట్ సెక్రెటరీ గా కాలేబు ఎన్నికైనట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా యోనా,జోయల్, జాన్, ఏలియా, థామస్‌లను ఎన్నుకున్నట్లు దానియేలు తెలిపారు.

### పార్లమెంట్‌లో ఆమోదించడం చారిత్రాత్మకం..

-అమరావతి బిల్లు ఆమోదంపై బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పార్లమెంట్ ఉభయ సభల్లో అమరావతిని రాష్ట్ర రాజధానిగా నిర్ణయించే బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మకమని టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏలూరులో టిడిపి శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అమరావతి దేశంలో అద్భుత రాజధానిగా అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు.రాజధానికి చట్టబద్ధత కల్పించడంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని ఆయన అభినందించారు.రాజధాని అంశంలో వైసీపీ వైఖరిని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్వచ్ఛ రథంతో గ్రామాల్లో పరిశుభ్రతకు ఊతం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఆదేశాల మేరకు ఇన్చార్జి ఎంపీడీవో షేక్ అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో గురువారం ఆగిరిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చెత్త రహిత వాతావరణం కోసం స్వచ్ఛ రథం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి మండలానికి ఒక స్వచ్ఛ రథం వారానికి ఒకరోజు గ్రామాలను సందర్శించి ప్లాస్టిక్, కాగితం, ఇనుప వ్యర్థాలను సేకరిస్తుందని వివరించారు. మండల విద్యాశాఖ అధికారి కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే వ్యక్తిగత, పాఠశాల, గ్రామ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈదులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్ పరిశుభ్రతతోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సేకరించిన సుమారు 50 కిలోల వ్యర్థాలను స్వచ్ఛ రథం ద్వారా సేకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీఎంసీ చైర్మన్ పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

### అమరావతి రాజధానికి పార్లమెంట్ ముద్ర -- ఆగిరిపల్లిలో టిడిపి ర్యాలీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్ణయించే బిల్లు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందడం చారిత్రాత్మకమని ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కన బోయిన వేణు పేర్కొన్నారు. గురువారం ఆగిరిపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలుగుదేశం పార్టీ స్థూపం వద్ద నుంచి మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించి, పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన చేపట్టారు. అనంతరం డా. బి.ఆర్. అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ అమరావతిని దేశంలోనే అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి చేసే సామర్థ్యం కూటమి ప్రభుత్వానికి ఉందని, రాష్ట్రానికి మంచి రోజులు ముందున్నాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజధానికి చట్టబద్ధత కల్పించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చేసిన కృషిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి అధ్యక్షుడు పామర్తి నరసయ్య, మడుపల్లి గోపాల్, గునిశెట్టి సత్యనారాయణ, మాదల సత్యకుమార్ తదితర కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 25 యేళ్ల నమ్మకానికి ప్రతిఫలంగా ఆ కుటుంబానికి మార్కెట్ కమిటీ చైర్మన్

### చైర్మన్‌గా పల్లి మంగాదేవి, భీమారావు ప్రమాణ స్వీకారం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఒకటి కాదు... రెండు కాదు... ఏకంగా 25 సంవత్సరాలుగా ఒకే కుటుంబంపై గ్రామ ప్రజలు చూపుతున్న నమ్మకం, విశ్వాసం అరుదైన ఉదాహరణగా నిలుస్తోంది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని వానపల్లి గ్రామంలో పల్లి భీమారావు కుటుంబం గత పావు శతాబ్దంగా గ్రామ రాజకీయాల్లో ప్రభావాన్ని కొనసాగిస్తూ వస్తోంది. గ్రామ ప్రజలు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేస్తూ, ఆ కుటుంబం సూచించిన వారినే సర్పంచ్‌గా ఎన్నుకుంటూ వస్తున్నారు. రిజర్వేషన్లు మారినా కూడా వారి మాటకు గ్రామంలో ఉన్న ప్రాధాన్యం తగ్గలేదు. ఇది ఆ కుటుంబంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో పల్లి భీమారావు కుటుంబ సభ్యురాలు పల్లి మంగాదేవి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులవడం గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపింది. మంగళవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. వేలాది మంది పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధిలో ప్రజల విశ్వాసం ముఖ్యమని, సమర్థవంతమైన నాయకత్వాన్ని గుర్తించి ప్రోత్సహించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. వానపల్లి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఎమ్మెల్యే పాత్ర విశేషమని స్థానికులు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామానైనా "స్వర్ణ గ్రామం"గా ఎంపిక చేసే అధికారం ఉన్నప్పటికీ, దళిత సర్పంచ్ ఉన్న వానపల్లి గ్రామాన్నే ఎంపిక చేసి రాష్ట్ర



ముఖ్యమంత్రిని అక్కడికి తీసుకురావడం ద్వారా పల్లి భీమారావుకు గౌరవాన్ని కల్పించారు. అంతేకాకుండా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దళిత వర్గానికి కేటాయించడం, వరుసగా రెండుసార్లు ఎస్సీ సామాజిక వర్గానికి అవకాశమివ్వడం వంటి నిర్ణయాలు సామాజిక సమానత్వానికి నిదర్శనంగా నిలిచాయి. గ్రామ అభివృద్ధి, నాయకత్వం, ప్రజల విశ్వాసం అన్నీ కలిసివస్తే ఎలా విజయాన్ని సాధించవచ్చో వానపల్లి గ్రామం ఒక ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.



### శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో అమరావతి చట్ట బద్ధత సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణం లో అమరావతి చట్ట బద్ధత సంబరాలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థా నం, పాలకొల్లు. ఈరోజు అమరావతిని రాష్ట్ర క్యాపిటల్‌గా గుర్తించి ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదేశాలనుసారం శ్రీ స్వామివారి ఆలయంలో అఖండ జ్యోతి ని చైర్మన్ మీసాల రామచంద్ర రావు వెలిగించి నారు. ఈఓ ముచర్ల శ్రీనివాస్ రావు మరియు ధర్మకర్తలు, సిబ్బంది భక్తుల సమక్షంలో సంబరాలు చేసుకొనుట జరిగి యున్నది.

### అక్రమ గ్యాస్ నిల్వలపై సబ్ కలెక్టర్ మెరుపు దాడి

ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

అనుమతి లేని గ్యాస్ సిలిండర్ల నిల్వలు, విక్రయాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న హెచ్చరించారు. పట్టణంలోని 17వ వార్డు బస్ స్టాండ్ సమీపంలో ఉన్న ఓ దుకాణంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లు నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఫిర్యాదు అందడంతో, ఆమె హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. షాపు మూసివేసి ఉండటంతో స్వయంగా సీల్ వేయించి, షోకాజ్ నోటీసు అంటించారు.

### రావులపాలెంలో రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు అభినందన సన్మాన సభ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజాప్రతినిధులకు అభినందన సన్మాన కార్యక్రమం ఈ నెల 4వ తేదీన రావులపాలెం సి.ఆర్.సి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో కొత్తపేట నియోజకవర్గం పరిధిలో జడ్పిటిసి సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, సొసైటీ అధ్యక్షులు తదితర పదవులను అలంకరించి ప్రజల విశ్వాసంతో ఎన్నికైన ప్రజాప్రతినిధు



లందరికీ ఈ కార్యక్రమంలో సన్మానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సేవలో విశేష కృషి చేసిన నాయకులను గుర్తించి సత్కరించడం పార్టీ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల మన్ననలు పొందిన ప్రజాప్రతినిధుల సేవలను అభినందిస్తూ వారికి గౌరవం ఇవ్వడం ద్వారా పార్టీ కార్యకర్తలకు ప్రోత్సాహం కలుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 4న జరగనున్న ఈ కార్యక్రమానికి సంబంధిత ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకోగా, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## జగన్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు - మాజీ ఎమ్మెల్సీ అంగర

### పాలకొల్లులో కూటమి ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై విజయోత్సవ సంబరాలు..

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

అమరావతి రాజధాని కి పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొంది చట్టబద్ధత కల్పించడంతో పాలకొల్లులో కూటమి పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలతో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు, ముఖ్యంగా మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ నాయకుల విగ్రహాల వద్ద అమరావతి కి మద్దతుగా ప్లే కార్డులను ప్రదర్శించారు. కేక్ కోసి అందరికీ పంచారు. తీన్మార్ దప్పులతో రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ అమరావతి రాజధాని కి రాష్ట్రంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో సంఘీభావం తెలుపుతూ పార్లమెంటులో తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తుంటే వైసిపి నాయకుడు జగన్ మాత్రం వ్యతిరేకించడం చూస్తుంటే పిచ్చెక్కి పిచ్చాసుపత్రికి వెళ్లే పరిస్థితి కనిపిస్తుందన్నారు. అమరావతి రాజధాని విషయంలో జగన్ చరిత్ర హీనుడుగా మిగిలిపోతారన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు మాట్లాడుతూ అమరావతి రాజధాని విషయంలో జగన్



పూటకోరకంగా బుడబుక్కల వాడిగా మాట్లాడుతున్నాడని, అటువంటి వ్యక్తికి అధ్యక్షుడిగా పార్టీని నడిపే అర్హత లేదన్నారు. ప్రజా అభిప్రాయాన్ని వ్యతిరేకిస్తున్న జగన్ ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి రాజధాని ప్రజల ఆకాంక్షని, అందుకు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, కూటమి నాయకులు ఉన్నమట్ల కబర్ది,జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్,తుల రామలింగేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాముల రజిని కుమార్, మామిడి శెట్టి పెద్దిరాజు, కర్నేన గౌరు నాయుడు, రోజా రమణి, పెండ్యాల భవాని, పీతల శ్రీనివాస్, రుద్రరాజు సత్యనారాయణరాజు,పోతుల సూరిబాబు, బొప్పన హరికిషోర్, మండెల రాంప్రసాద్ మందాది అవినాష్ బిరుదుకోట శేఖర్, వట్టం గణేష్, అంజి బాబు, రావూరి వెంకట అప్పారావు, ఉందుర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా వసంతవాడ గ్రామంలో 636 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ.

ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా "మీ భూమి - మీ హక్కు కార్యక్రమం నిర్వహిస్తున్నాం - ఎలాంటి దెయ్యం బొమ్మలు లేకుండా ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను సగర్వంగా అందిస్తున్నాం": దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి , భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, రైతులకు పూర్తిస్థాయి భూ హక్కులను కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని దెందులూరు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం పెదపాడు మండలం వసంత వాడ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం సిద్ధం చేసిన 636 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమా



న్ని ఆయన ప్రారంభించి స్వయంగా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికార యంత్రాంగం పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ" ఆధునిక సాంకేతికతతో రీ-సర్వే నిర్వహించి, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ తగాదాలను పరిష్కరించడం, రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేసి, తప్పులు లేని పాస్ పుస్తకాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావడం, కొత్త పాస్ పుస్తకాల ద్వారా రైతులకు బ్యాంక్ రుణాలు పొందేందుకు మరియు భూ విక్రయ/కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని, రైతులకు తమ తాతలు , కుటుంబీకుల నుంచి వచ్చిన భూములపై గత వైసిపి ప్రభుత్వం లో దెయ్యం బొమ్మలు ముద్రించి ఇచ్చారని, ఇది రైతుల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని, అందువల్లనే రైతు పక్షపాతి అయిన కూటమి ప్రభుత్వం వారి ఆత్మ గౌరవాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో కాలయాపన చేసిందని, కానీ తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు భరోసా కల్పిస్తూ రికార్డు కాలంలో రీ-సర్వేను పూర్తి చేసి పాస్ పుస్తకాలు అందజేస్తోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ" నినాదంతో రైతుల భూములకు రక్షణ కల్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శక పద్ధతిలో ఈ పంపిణీ జరుగుతోందని స్పష్టం చేశారు..ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, గ్రామాల్లోనే శిబిరాలు ఏర్పాటు చేసి పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఏ కృష్ణ జ్యోతి, పెదపాడు మండల టిడిపి అధ్యక్షులు మరడాని రవి, క్లస్టర్ సభ్యులు గుప్తా అనిల్, గోగుంట సొసైటీ అధ్యక్షులు ఎంవీఎస్ కుటుంబ శాస్త్రి, కూటమి నాయకులు పోలుపర్తి కన్నారావు, గుండిమెడ మారుతి ప్రసాద్, పులవర్తి శ్రీనివాసరావు, సబ్బాని వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని దిగ్విజయంగా పూర్తిచేసుకుని నేడు గురువారం పదవీ విరమణ చేసిన సందర్భంగా వన్నెచింతలపూడి, సమనస గ్రామ సర్పంచ్‌లు నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, పరమట శ్యామ్ కుమార్ లను జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, వన్నెచింతలపూడి/సమనస పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఎస్ ఎం సి చైర్మన్ ఘనంగా సత్కరించారు.

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం కుట్రలు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10 నుంచి 12 వరకు అనంతపురం నుంచి నార్పల మండలం బండ్లపల్లి వరకు బికేఎంయు, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బి కే యం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ మరియు ముఖ్యుల సమావేశం గురువారంనాడు ఏలూరులో సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వంరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్లో నిధులు




తగ్గిస్తూ పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని వారన్నారు. యూపీఏ వన్ ప్రభుత్వంలో వామపక్ష పార్టీల ఎంపీల మద్దతుతో ఈ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. 2005లో అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయడం వల్ల వ్యవసాయ కూలీలు, కష్టజీవులకు అన్యాయం జరుగుతుందన్నారు. కేంద్రం తన వాటాను 60 శాతానికి తగ్గించి మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాల పై మోపడం అన్యాయమన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భారంతో సతమతమవుతున్నాయని ఇలాంటి తరుణంలో కేంద్రం ఈ నిర్ణయం వ్యవసాయ కూలీలకు అన్యాయం చేయడమే తప్ప మరొకటి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్న చంద్రబాబు నాయుడు ఈ పథకం నిర్వీర్యం అవుతున్నప్పటికీ వ్యవసాయ కూలీలకు, కష్టజీవులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పటికీ కనీసం మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. కేంద్రం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్10, 11,12 తేదీలలో అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఏలూరు జిల్లా నుంచి పాదయాత్రకు బి కేఎంయు నాయకులు పదిమంది హాజరుకావాలని జిల్లా సమావేశం నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 27వ తేదీన ఏలూరు జిల్లా వన సంరక్షణ సమితుల జిల్లా సదస్సు ఏలూరులో జరపాలని సమావేశం నిర్ణయించింది.ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు, జిల్లా ఉపాధ్యక్షులు కూరాకుల బాబురావు, జిల్లా నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ, తాడిగడప జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

గురువారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే ఆధ్వర్యంలో ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం క్రిస్టియానిటి తీసుకున్న యస్ సి లకు రిజర్వేషన్ వర్తించదని తీర్పును నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా నుద్దేశించి బి ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపదరావు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి అని అలానే ఇటీవల



పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు శ్రీరామ నవమి సందర్భంగా కొంత మంది రౌడీలను తీసుకుని వెళ్లి దళితులు ఎప్పటినుండో పూజించుకుంటున్న గొంతేలమ్మ గుడికి వెళ్లి అక్కడ రామ మందిరం కట్టాలని శంకుస్థాపన చేస్తుండగా అక్కడున్న స్థానికులు ఇది మా గొంతేలమ్మ గుడి గొంతేలమ్మ గుడిని తీసేసి రామాలయం ఎలా కడతారు అని అడిగిన దళితులను అతి దారుణంగా దూషిస్తూ కుల మత విద్వేషాలు రెచ్చగొడుతూ వారిపై అతి దారుణంగా దాడి చేయడం జరిగింది ఒక రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఈ విధంగా చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పై చర్య తీసుకుని డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలని దళితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.